RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




24 నవంబర్ 2024 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:149



ప్రజాబలం

24 నవంబర్ 2024 ఆదివారం

# మరో పోరాటానికి సమాయత్తం

కేంద్రంలో బిజెపికి పూర్తి మెజారిటీ రానందున సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. గతంలో అనుసరించిన కార్పోరేట్ అనుకూల విధానాలనే అమలు చేసేందుకు పూనుకుంటున్నది. 2021 డిసెంబర్ తొమ్మిదిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసే సందర్భంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలకు భిన్నంగా కార్పోరేట్ అనుకూల విధానాలనే మరొక రూపంలో అమలుకు పూనుకుంటున్నది. బడ్జెట్ సందర్భంగా డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (డి.ఎ.ఎమ్) పథకాన్ని ప్రకటించింది. ఆ పథకం ప్రకారం 2026 నాటికి 11 కోట్ల మంది రైతులను కార్పొరేట్ కంపెనీలకు అనుసంధానం చేస్తానని ప్రకటించింది. అందుకుగాను ఇప్పటికే భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐ.సి.ఎ.ఆర్) ద్వారా కంపెనీలకు అగ్రిమెంట్లు రాయిస్తున్నది. గత ఏడాది బడ్జెట్ సమావేశాలలోనే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ నిలిపివేసింది. ఈ ఏడాది ధాన్యం గోదాముల కొనుగోళ్ళు నిలిపివేసింది. గోడౌన్లు ఖాళీ లేవని చెప్తున్నది. వాస్తవానికి ఎఫ్.సి.ఐ, సెంట్రల్ వేర్ హౌసింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీల గోడౌన్లు కార్పోరేట్ కంపెనీలకు అద్దెకు ఇచ్చివేసింది. ఏటా పంటల ఉత్పత్తి ఖర్చులు 12 నుండి 15 శాతం పెరుగుతున్నాయని లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు 2 నుండి 7 శాతం మాత్రమే పెంచింది. ఈ స్థితిలో పంటల కొనుగోళ్ళ నుండి తప్పుకుని రైతాంగాన్ని మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదలివేస్తున్నది. ఎరువులపై నియంత్రణ తొలగించింది. ఎరువుల ధరలు రైతులకు అందుబాటులో లేకుండా పెరిగిపోతున్నాయి. వ్యవసాయ ఉపకరణాలపై జి.ఎస్.టి భారంగా మారింది. గత ఏడాది సహకార పరపతి సంఘాలను కేంద్రం అధీనంలోకి తీసుకుంటూ చట్టం చేసింది. పరపతి సంఘాలలో పెట్టుబడిదారులు సభ్యులుగా చేరటానికి వారు ఎన్ని షేర్లకు డిపాజిట్ వేస్తే అన్ని షేర్లకు ఓటింగ్ ఇచ్చే విధంగా చట్టం చేసింది. ఈ ఏడాది పరపతి సహకార సంఘాలకు తోడుగా పాల సహకార సంఘాలను, మత్స్య సహకార సంఘాలను దీనిలో చేర్చింది. పేద రైతులు, వృత్తిదారులు సభ్యులుగా ఉన్న సహకార సంఘాలన్నీ పెట్టుబడిదారుల, వడ్డీ వ్యాపారుల హస్తగతం అవుతాయి. వారి స్వలాభాలకే ఉపయోగపడతాయి. ఇప్పటికే పీకల లోతు అప్పులలో కూరుకుపోయి పేద రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారు. రైతుల రుణాలు మాఫీ చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అవుతుందని చెప్తున్న ప్రభుత్వం, ఈ కాలంలో కార్పోరేట్లకు రూ.16.50 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసింది. గత నెలలోనే అదానీ కంపెనీకి రూ.12 వేల కోట్ల రుణం మాఫీ చేసింది. అటవీ హక్కుల చట్టానికి సవరణ చేసింది. అటవీ భూములన్నీ కార్పోరేట్ శక్తులకు అప్పజెప్ప చూస్తున్నది. పేదల చేతులలో ఉన్న బంజరు భూములను సముద్ర తీరంలోని ఉప్పు కళ్ళాలను కంపెనీలకు అప్పజెప్ప చూస్తున్నది. 2013 భూసేకరణ చట్టం సక్రమంగా అమలుపరచడం లేదు. పేదరికంలో 127 దేశాలలో మన దేశం 112వ స్థానంలో ఉందని సర్వేలన్నీ చెప్తున్నాయి. ఈ స్థితిలో ఆహార భద్రత చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు పరచవలసి ఉండగా బడ్జెట్లో రూ.60,470 కోట్లు కోత విధించింది. ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్నది. ఆరు కోట్ల మంది ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డులు తొలగించింది. గ్రామీణ పేదలు ప్రయాణించే పాసింజర్ రైళ్లను రద్దు చేసింది. ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో జనరల్ బోగీలను తీసివేసింది. ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నది. జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటుపరం చేస్తున్నది. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే చర్యలు వేగవంతం చేస్తున్నది. పరిశ్రమలను గనులను, నౌకాశ్రయాలను, రవాణా రంగాలన్నింటిని కారు చౌకగా కార్పొరేట్లకు అప్పగిస్తున్నది. ప్రభుత్వ రంగాలన్నింటిలోనూ అదానీ, అంబానీల ఉద్యోగులను సలహాదారులుగా నియమించింది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడానికి నిర్ణయించింది. కార్మిక వర్గం 3 సంవత్సరాల నుండి ప్రతిఘటించడంతో ఫ్యాక్టరీని ఇబ్బందులపాలు చేస్తున్నది. ప్రజలు బ్యాంకుల్లో దాచుకుంటున్న డిపాజిట్లు అన్నింటిని కార్పోరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నది. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు పరచడం లేదు. సుప్రీంకోర్టు చెప్పినా స్కీమ్ వర్కర్లను, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్యకర్తలను కార్మికులుగా గుర్తించడం లేదు. ఎంతకాలం పని చేసినా కార్మికులను పర్మినెంట్ చేయడం లేదు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ట్రైనీ గౌరవ వేతనం పేర్లతో కార్మికులను అత్యంత దోపిడీకి గురి చేస్తున్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం.రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్లు ప్రవేశపెట్టింది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం పోయింది. 12 గంటల పని విధానం అమలులోకి వచ్చింది. పని భారం పెరగడంతో పాటు ప్రైవేట్ పరిశ్రమలలో పని భద్రత లేకుండా పోయింది. ప్రైయివేట్ పరిశ్రమలలో ప్రమాదాలు, కార్మికుల మరణాలు నిత్యకృత్యం అవుతున్నాయి. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం కేంద్ర విధానాలను తూచా తప్పకుండా అమలు పరుస్తున్నది. విద్యుత్ స్మార్ట్ మీటర్లు వ్యవసాయ మోటార్లతో పాటు, గృహ వినియోగదారులకు, చిన్న వ్యాపారులకు ఏర్పాటు చేస్తున్నది. ట్రూఅప్ చార్జీల ప్రీపెయిడ్ చార్జీల పేరుతో రూ.17 వేల కోట్లు భారాలు వేసి వసూలుకు పూనుకుంటున్నది.2023 ఆగస్టు 24న ఢిల్లీలో సమావేశమైన దేశవ్యాప్త కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, సంయుక్త కిసాన్ మోర్చా కమిటీలో వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలోనూ సాధించవలసిన డిమాండ్లను రూపొందించాయి. 2023 నవంబర్ 26 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా మహా ధర్నాలు నిర్వహించింది. 13 మాసాలు పోరాడి చట్టాలను రద్దు చేయించిన అనుభవంతో డిమాండ్ల సాధనకు పోరాటానికి సిద్ధమయ్యింది. రాబోయే మూడు మాసాలలో తమ న్యాయమైన డిమాండ్లను ఆమోదించకపోతే సుదీర్ఘమైన పోరాటానికి సిద్ధమవుతుంది. అందుకు సన్నాహంగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు పిలుపునిచ్చింది. నవంబర్ 26 కార్మికులు, కర్షకులే కాకుండా వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, వృత్తిదారులు, మహిళలు, విద్యార్థులు, యువకులు వినియోగదారులందర్నీ కదిలించటం ద్వారా కేంద్రానికి హెచ్చరిక పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### బిఆర్ఎస్ కార్యకర్తలకు అనుక్షణం అండగా ఉంటా..

## నువ్వు చక్రవర్తివి కావు రేవంత్ రెడ్డి

### కేటీఆర్



హైదరాబాద్. వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, మరియూ అధికారులపై దాడి కుట్ర కేసులో, అరెస్ట్ అయ్యి చర్లపల్లి జైలులో ఉన్న కొడంగల్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని ములాఖాత్ ద్వారా కలిసిన కలిసిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొడంగల్ నుండి కొండారెడ్డిపల్లి దాకా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలు చేస్తుందని అన్నారు. భూ కుంభకోణాలు ఫార్మా కంపెనీల పేరుతో చేస్తున్న దౌర్జన్యాలు పేద గిరిజన వారి కుటుంబాల మీద అర్ధరాత్రి బందిపోట్లను పట్టుకుని పోయినట్టు పోలీసులు పోయారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి కక్షపూరితంగా ఒక నియంతల వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నువ్వు చక్రవర్తివి కావు నీ పాపాలు త్వరలో పండుతాయి అని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పట్నం నరేందర్ రెడ్డి తో మాట్లాడుతే నా గురించి కాదు ఇందులో సంబంధంలేని 30 మందికి పైగా పేద రైతులను ఇబ్బంది పెడుతున్నారని వారికి అండగా ఉండాలని అన్నారు. రేవంత్ రెడ్డి నువ్వు ఆడింది ఆట పాడిందే పాట అంటే ఇక్కడ ఎవరు చూస్తూ ఊరుకోరని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు అనుక్షణం అండగా ఉంటానని ఈ సందర్భంగా అన్నారు. అక్రమంగా కేసులు పెట్టిన 30కి పైగా రైతులకు వారి కుటుంబాలకు కెసిఆర్ అండగా ఉంటాడని కేటీఆర్ అన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం గాజులపల్లి కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ ఆకుల రాజబాపు, గుమ్నూరు కేంద్రాన్ని డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డి, లక్కేపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లింపు చేయడం తమ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తూ వెనువెంటనే ట్యాబ్ లో రైతువారి ధాన్యం, ట్రాన్స్పోర్ట్ వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు రైతుల పక్షాన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి కొండ శంకర్, నాయకులు పర్శవేన మోహన్, వేల్పుల రాజు, తొగరి ఓదెలు, ఇసంపల్లి శ్రీనివాస్, దాది క్రాంతి, పొనగంటి రమేష్, ఎరుకల నరేష్ రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్ల బోనస్ సొమ్ము రైతుల ఖాతాలలో జమ

### - 8.46 కోట్లు జమ

### - ధాన్యం కొనుగోలు పై పత్రికా సమావేశంలో అదనపు కలెక్టర్ వేణు

పెద్దపల్లి ప్రతినిధి: జిల్లాలో సన్న రకం వడ్లకు బోనస్ కింద ఇప్పటి వరకు 8 కోట్ల 46 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై పత్రికా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో 329 ధాన్యం కొనుగోలు ప్రతిపాదించగా, 320 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఇప్పటివరకు 268 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని అన్నారు. రామగుండం, మంథని తదితర ప్రాంతాలలో కోతలు ఆలస్యంగా జరుగుతాయని, అక్కడ మినహా ప్రతి చోట దాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 12 వేల 829 మంది రైతుల నుంచి 189 కోట్ల 15 లక్షల రూపాయల విలువ గల 81 వేల 537.94 మెట్రిక్ టన్నులు ఇందులో దొడ్డు రకం 31 వేల 701, సన్న రకం 49 వేల 836 కోనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశామన్నారు. రైతులకు 80 శాతం మేర 151 కోట్ల 20 లక్షల రూపాయల ధాన్యం డబ్బులు వారి ఖాతాలలో జమ చేశామని తెలిపారు. సన్న రకం ధాన్యం క్వింటాలు ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, జిల్లాలో ఇప్పటి వరకు 4051 మంది రైతులకు 15 కోట్ల 34 లక్షల రూపాయలు బోనస్ ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసామని, ఇప్పటి వరకు 8 కోట్ల 46 లక్షల బోనస్ రైతులకు చెల్లించిందని అన్నారు. ప్రతి మండలానికి 2 ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 33 రకాల సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిఫై చేస్తున్నారని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడ్ క్లీనర్, తేమ యంత్రాలు, 334 హాజ్ క్లీనర్, అవసరమైన గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగు నీరు విద్యుత్ సౌకర్యం కల్పించామ ని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండల పరిధిలోని సుల్తాన్ పూర్ సర్వే నంబర్ 30లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై మీడియాలో వస్తున్న కథనాలపై తహశీల్దార్ రాధా స్పందించారు. వాస్తవాలను వక్రీకరించి కబ్జాలకు అధికారులు సహకరిస్తున్నారని ప్రచారాన్ని ఖండించారు. సర్వే నంబర్ 30లోని ఇనామ్ భూములను వ్యవహారం కోర్టులో ఉందని, కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమినుపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వంటగదిలో మధ్యాహ్న భోజనం కోసం వండిన వంటకాలను పరిశీలించారు.

స్టోర్ రూమ్, డార్మెటరీ హాల్ లను తనిఖీ చేసి

అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలు గురించి అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుతం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్నదని భవనం అసంపూర్తి నిర్మాణంలో ఉన్నదని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి స తీసుకు రాగా జిల్లా విద్యాశాఖ అధికారి తో ఫోన్లో మాట్లాడి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను మరొక భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, శీతాకాలం దృష్యా స్నానాలకు వేడి నీటిని అందించేందుకు వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ మాత్రమే అందించారని మరొక జత యూనిఫామ్ అందించాలని డిఈఓను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాలలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏదేని ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరద నివారణ పనులను పరిశీలించిన దాన కిషోర్

హైదరాబాద్ నవంబర్23:- వర్షాకాలంలో వరద నివారణ కు లేక్ వ్యూ గెస్ట్ హౌస్ వద్ద చేపట్టిన వాటర్ హోల్డింగ్బ్ స్ట్రక్చర్ పనులను రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ శనివారం పరిశీలించారు. నగరంలో 100 కోట్ల వ్యయంతో రానున్న రెండు సంవత్సర కాలంలో వరద నివారణ గ్రేటర్ వ్యాప్తంగా చేపట్టనున్నట్లు ముఖ్య కార్యదర్శి వెల్లడించారు. 2 లక్ష లనుండి 10 లక్షల సామర్థ్యం గల వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలను చేపట్టారు. 15 కోట్ల వ్యయంతో 14 పనులు చేపట్టగా 11 పనులు పూర్తయ్యాయని వివరించారు.

## కాలభైరవ స్వరూపం

ఒకప్పుడు ఋషులకు త్రిమూర్తులలో బ్రహ్మమెవరని సందేహం వచ్చింది. ఆ సందేహమును తీర్చమని వారు త్రిమూర్తులనే అడిగారు. శంకరుడికి సద్యోదాత, అఘోర, తత్పురుష, ఈశాన, వామదేవ అను అయిదు ముఖములు ఉంటాయి. ఈ అయిదు ముఖములతో ఋషుల వంక చూస్తూ 'అదేమిటి? బ్రహ్మమెవరని అడుగుతారేమిటి? నేనే బ్రహ్మమును' అన్నాడు. బ్రహ్మగారు 'నేనే ఈ లోకములన్నిటిని సృష్టించాను నేనే నిక్కపు కర్తను. నేనే ఈ సమస్త లోకములను ప్రవర్తింపచేశాను. నేనే వీటిని సంహారం చేస్తాను. నేనెప్పుడూ బతికే ఉంటాను. నాకన్నా బ్రహ్మమెవరు? నేనే బ్రహ్మమును' అన్నాడు. పక్కనున్న విష్ణువు 'బ్రహ్మ! నా అంతవాడిని నేను అంటున్నావు. నీవు పుట్టింది నా నాభి కమలంలోంచి కదా! బ్రహ్మమును నేను' అన్నారు. ఇద్దరికీ ఈ విషయంలో జగడం వచ్చింది. మనకి శృతి ప్రమాణం కదా అందుకని వేదములని పిలుద్దాం అని వేదములను పిలిచారు. ఋగ్వేదం ఈ సమస్తమునకు సృష్టికర్త ఏ మహానుభావుడు సంకల్పం చేస్తే మొట్టమొదట నారాయణుడు జన్మించాడో ఎవరు చిట్టచివర ఈ లోకములని తనలోకి తీసుకుంటున్నాడో అటువంటి ఆ పరమశివుడు పరబ్రహ్మము అంది. యజుర్వేదమును పిలిచారు. ఆసురీశక్తులు పోయి ఈశ్వరీ శక్తులు రావడానికి జ్ఞానమును మహేశ్వరుడు ఇస్తాడు. జ్ఞాన యజ్ఞమునందు ఆరాధింపబడుతున్నవాడు కనుక పరమశివుడే పరబ్రహ్మము అని చెప్పింది తరువాత సామవేదమును పిలిచి అడిగారు మూడు కన్నులున్న వాడెవడు ఉన్నాడో ఎవరు ఈ లోకమునంతటినీ తిప్పుతున్నాడో ఆ తిప్పుతున్న వాడిని ఏ యోగులు ఉపాసన చేస్తున్నారో ఏ యోగులకి ఉపాసన చేత జ్ఞానమునందు తెలియబడుతు తనలో తాను రమిస్తూ ఉన్న శివుడు పరబ్రహ్మము' అని చెప్పింది. అధర్వణ వేదము ఏ మహానుభావుడిని భక్తులందరూ సంసార సముద్రమును దాటి దుఃఖమును పోగొట్టుకుని ఆనందమును తెలుసుకోవడానికి ఉపాసన చేస్తున్నారో అటువంటి పరమశివుడు పరబ్రహ్మము' అని చెప్పింది. అంటే సృష్టి చేసింది మనం కాదు, నిలబెట్టింది మనం కాదు, వేరొకడున్నాడు. తెలుసుకో అని శాస్త్ర ప్రమాణం. నాలుగు వేదములు అదే చెప్తున్నాయి. ప్రణవాన్ని పిలిచారు. ప్రణవం ఎవడు నిరంతరమూ శక్తి స్వరూపముతో క్రీడిస్తూ ఉంటాడో, శక్తి ఆయనను విడిచిపెట్టి ఉండదో, శక్తీశ్వరులై వారున్నారో, అటువంటి శక్తీశ్వరుడై, శక్తి ఆయనతో ఆయన శక్తితో విడివడకుండా కలిసి ఉంటారో అటువంటి పార్వతీ పరమేశ్వరులు, పార్వతి వామార్ధ భాగమునందు ఉన్న శంకరుడే పరబ్రహ్మము' అని చెప్పింది. ప్రణవం చెప్పిన మాటను వాళ్ళు అంగీకరించలేదు. ఈమాటలు రుచించక పోతే ఇప్పుడు ఈశ్వరుడు దండించవలసి ఉంటుంది. ఈశ్వరుడు అంతటా నిండిన పరబ్రహ్మము జ్యోతిగా మారింది. జ్యోతి సాకారం అయింది. సాకారమును చూసినప్పుడు విష్ణువు ఊరుకున్నాడు. బ్రహ్మ నీవు ఎవరు? నువ్వు నా రెండు కనుబొమల మధ్యలోంచి పుట్టిన రుద్రుడవు. నన్ను స్తోత్రం చెయ్యి' అన్నాడు.

బ్రహ్మలో మార్పు రాలేదు. ఆయన దండింపబడాలి. ఇపుడు ఆ జ్యోతి ఘోర రూపమును పొందింది. 'ఏమి నీ ఆజ్ఞ అని మొదటి రూపమును అడిగాడు. అహంకారంతో మాట్లాడుతున్నాడు. అయిదవ తలను గిల్లెయ్యి' అంది. ఈ స్వరూపం ప్రచండ రూపమును పొందింది. దిగంబరమై అయిదవతలను గోటితో గిల్లేసింది. ఆ రూపమే కాలభైరవ స్వరూపం. ఇలా జరిగేసరికి బ్రహ్మ నాలుగు తలకాయలు పట్టుకు వెళ్లి అమ్మవారి చేతుల క్రింద పెట్టేసి ఈశ్వరా! నేను చేసిన పొరపాటు మన్నించి ఉదారుడవై నన్ను కాపాడు అన్నాడు. శంకరుడు కాల భైరవునితో నీవు కాలము వలె ప్రకాశించుచున్నావు. కాలము ఎలా వెళ్ళిపోతూ ఉంటుందో అలా ఉంది నీ నడక. నీ నడకలో బ్రహ్మ తల తెగిపోయింది. నిన్ను ఇవాళ్టి నుంచి కాలభైరవ అని పిలుస్తారు. నీవు ఎంత గొప్ప వాడవయినా బ్రహ్మ తల తెంపేశావు కాబట్టి నీకు బ్రహ్మహత్యాపాతకం అంటుకుంది. ఈ అయిదవ తలకాయ పుర్రెను చేతిలో పట్టుకుని పన్నెండు సంవత్సరములు భిక్షాటన చేసి ఆ కపాలంలో తిను. నీ బ్రహ్మ హత్యా పాతకం పోతుంది. పుట్టేప్పటికే నీ స్వరూపమును చూసేటప్పటికీ లోకం అంతా గజగజలాడిపోయింది. నిన్ను భైరవ శబ్దంతో పిలుస్తారు. ఎవడు ఈశ్వరుని ధిక్కరించి బ్రతుకుతాడో వాడి ప్రాణోత్క్రమణము అవగానే నువ్వే కనపడతావు. దీనిని 'భైరవ యాతన' అంటారు. జీవుడు నిన్ను చూసి హడలిపోతాడు. కానీ ఎవరు నీ గురించి వింటారో, శివాలయమునకు వచ్చినపుడు ఎవరు కాలభైరవుడి యందు శిరస్సు వంచి నమస్కరిస్తారో వాళ్ళ పాపమును నీవు తీసెయ్యి. అలా తీసేసే శక్తిని నేను నీకు ఇచ్చాను నిన్ను 'అమర్దకుడు' అని పిలుస్తారు.

ఇకనుంచి నీవు నా దేవాలయములలో క్షేత్ర పాలకుడవయి ఉంటావు. భక్తుల పాపములను నీవు తీసిన వాటిని నువ్వు తినేసెయ్యి. నువ్వు పాపములను తినేసి వాళ్ళను రక్షిస్తావు కాబట్టి నీకు 'పాప భక్షకుడు' అనే పేరును ఇస్తున్నాను. నిన్ను కాశీ క్షేత్రమునకు అధిపతిగా ఉంచుతున్నాను. నీ అనుగ్రహం ఉన్నవాళ్ళే కాశీక్షేత్ర ప్రవేశం చేస్తారు' అని చెప్పాడు.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in






# మహారాష్ట్రలో ఎన్డీయే ప్రభంజనం

# జార్ఖండ్ లో ఇండియా కూటమి గెలుపు





ముంబై, నవంబర్ 23, (న్యూస్ పల్స్)మహారాష్ట్రలో మహాయుతి కూటమి మహా ప్రభంజనం సృష్టించింది. డబుల్ సెంచరీ సీట్లు దాటి.. రికార్డు క్రియేట్ చేసింది. ఇప్పటికే 227 సీట్లలో మహాయుతి లీడ్‌లో ఉంది.. అటు మహావికాస్ అఘాడీ మాత్రం 530 సీట్లకే పరిమితమైంది. గ్జిట్ పోల్స్ అంచనాలను మించి ఏకంగా 227స్థానాల్లో కూటమి అభ్యర్థులు లీడ్ లో కొనసాగుతున్నారు. బీజేపీ సింగిల్ గానే వంద స్థానాలకు పైగా గెలుచుకునే ట్రెండ్ కనిపిస్తోంది. దీంతో మహారాష్ట్రలో మరోసారి మహాయుతి ప్రభుత్వమే ఏర్పడనుందని తేలిపోయింది. అయితే, కూటమిలో ముఖ్యమంత్రి సీటు కోసం నేతల మధ్య పోటీ నెలకొంది. బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్, శివసేన (షిండే వర్గం) చీఫ్, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ (అజిత్ వర్గం) చీఫ్ అజిత్ పవార్ లతో పాటు పలువురు ఇతర కీలక నేతలు కుర్చీ కోసం అంతర్గతంగా డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఆయా పార్టీల్లో కిందిస్థాయి నేతలు తమ నేతే కాబోయే సీఎం అంటూ జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. అజిత్ పవార్ పార్టీ నేతలైతే ఓ అడుగు ముందుకు వేసి మహారాష్ట్ర సీఎం అజిత్ పవార్ అంటూ పోస్టర్లు కూడా పలు సిటీల్లో అతికించారు. దీనిపై బీజేపీ నేత, మాజీ ముఖ్యమంత్రి ఫడ్నవీస్ శుక్రవారం స్పందిస్తూ.. ఫలితాలు వెలువడ్డాక కూటమి నేతలంతా కూర్చుని ముఖ్యమంత్రిని ఎన్నుకుంటామని వివరణ ఇచ్చారు. కాగా, శనివారం వెలువడుతున్న ఎన్నికల ఫలితాల్లో ఏక్ నాథ్ షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ సహా ఎన్డీయే కూటమికి చెందిన కీలక నేతలంతా లీడ్ లో కొనసాగుతున్నారు. బారామతిలో పవార్ కుటుంబ పోటీలో అజిత్ ముందున్నారు. మహారాష్ట్రలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని మహాయుతి, తిరిగి ప్రభుత్వంలోకి రావాలని ప్రయత్నిస్తున్న మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) మధ్య జరుగుతున్న తీవ్ర పోటీపైనే అందరి దృష్టి ఉంది. ఈసారి మహారాష్ట్రలో మొత్తం 66.05 శాతం ఓటింగ్ నమోదైంది, ఈ ఎన్నికల్లో ఎన్‌డీఏ నుంచి 149 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను నిలబెట్టింది. ఔెుం మిత్రపక్షం శివసేన 81 స్థానాల్లో, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 9 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి.ప్రతిపక్ష ఓంం కూటమిలో, కాంగ్రెస్ గరిష్టంగా 101 స్థానాల్లో తన అభ్యర్థులను పోటిలో దింపింది. కాగా, శివసేన (ఉభత) 95 మంది అభ్యర్థులను, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్) 86 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) 237 స్థానాల్లో తన అభ్యర్థులను నిలబెట్టింది. ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్ కి చెందిన 17 మంది అభ్యర్థులు ఎన్నికల రంగంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. మహారాష్ట్రలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో 20 రౌండ్ల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఓట్ల లెక్కింపునకు మొత్తం 288 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం నవంబర్ 26తో ముగియనుంది.జార్ఖండ్‌లో కాంగ్రెస్-జేఎంఎం 47 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. బీజేపీ 33 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. జార్ఖండ్‌లో మ్యాజిక్ ఫిగర్ సంఖ్య 41.. బర్హైత్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి హేమంత్ సోరెన్ ఆధిక్యంలో ఉన్నారు. హజారీబాగ్ సదర్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి ప్రదీప్ ప్రసాద్ ఆధిక్యంలో ఉన్నారు. చంపై సోరెన్ సెరైకెలా నుంచి ముందంజలో ఉన్నారు. వర్లీ నియోజకవర్గం మొదటి రౌండ్ కౌంటింగ్లో ఆదిత్య ఠాక్రే 495 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.మహారాష్ట్ర ఎన్నికల్లో మహిళా ఓటర్లు, మరాఠాలు, ఓబీసీలు కులాల ప్రభావం ఎక్కువగా ఉందని తెలుస్తోంది. మహాయుతి హామీ ఇచ్చిన ఉచిత పథకాలు కూడా ఈ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపినట్లు అర్థం అవుతోంది. దీంతో.. 50శాతానికి పైగా ఓట్లను సాధించింది మహాయుతి కూటమి.ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో బ్రహ్మాస్త్రాలు ప్రయోగించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఇప్పటికే అమలులో ఉన్న లడ్‌కీ బెహన్ పథకం 15వందల నుంచి 2వేల 100కి పెంచుతామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. లడ్‌కీ బెహన్ కింద మహిళలకు మూడు నెలల అడ్వాన్స్ కూడా ఇచ్చారు. ఇక వృద్ధాప్య పెన్షన్ రూ.15 వందల నుంచి రూ. 2వేల 100కి పెంచుతామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా.. మహారాష్ట్రలో వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది బీజేపీ కూటమి. అలాగే రైతులకు షెట్కారీ సమ్మాన్ యోజన కింద ఏటా రూ.15వేలు ఇస్తామని చెప్పింది. ఊఖపై 20 శాతం సబ్సిడీతో పాటు.. విద్యార్థులకు 25 లక్షల ఉద్యోగాలు, 10 లక్షల మంది విద్యార్థులకు నెలకు రూ.10వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చింది. మహిళలకు నెలకు రూ.3వేలు, ఉచిత్ బస్ సదుపాయం. 3లక్షల రుణమాఫీ, 4వేల నిరుద్యోగ భృతి, కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్య బీమా లాంటి కీలక హామీలను మహావికాస్ అఘాడీ సైతం ఇచ్చినా ఇవేమీ మరాఠా ప్రజలు విశ్వసించలేదని తెలుస్తోంది.

### ముస్లిం అడ్డాలో హిందూ గెలుపు

ఉత్తరప్రదేశ్ లోని మొరాదాబాద్ జిల్లా కుందర్కి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ముస్లింల ప్రాబల్యం ఉన్న కుందర్కిలో ఏకైక హిందూ అభ్యర్థి భారీ ఆధిక్యం సాధించారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి రాంవీర్ ఠాకూర్ 50 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. అదే సమయంలో సమాజ్ వాదీ పార్టీ బలపర్చిన బలమైన నాయకుడు హాజీ మహ్మద్ రిజ్వాన్ 12 గంటల వరకు కేవలం 7 వేల ఓట్లు మాత్రమే సాధించగలిగారు. ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండ్స్ ప్రకారం కుందర్కి నుంచి బీజేపీ అభ్యర్థి రాంవీర్ ఠాకూర్ విజయం దాదాపు ఖాయమని భావిస్తున్నారు.కుందర్కి ఉప ఎన్నికలో 11 మంది ముస్లిం అభ్యర్థులలో బీజేపీ తరుఫున ఒక్కడే హిందూ అభ్యర్థిని నిలబెట్టింది. అదే సమయంలో, ఎస్పీ తన అభ్యర్థిగా సుమారు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన హాజీ మహ్మద్ రిజ్వాన్‌కు బరిలోకి దింపింది. 2002లో కుందర్కి స్థానం నుంచి తొలిసారి ఎన్నికల్లో గెలుపొందారు. అయితే 2007లో బీఎస్పీకి చెందిన హాజీ అక్బర్ చేతిలో ఓడిపోయారు. కానీ 2012, 2017లో పునరాగమనం చేసి కుందర్కి సీటును వరుసగా రెండుసార్లు గెలుచుకున్నారు. ఈ సీటు ౯ాఖకి కంచుకోటగా పరిగణిస్తారు. అయితే ఈసారి సమాజ్ వాదీ పార్టీ బలమైన కోటను ఃఏఖ బద్దలు కొట్టింది. ఇది అఖిలేష్ యాదవ్‌కు పీడకల లాంటిదే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.ఇప్పటి వరకు అందుతున్న ఫలితాలు చూస్తుంటే, కుందర్కిలో ముస్లిం ఓట్లను చీల్చడం వల్ల బీజేపీకి లాభం వచ్చిందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దూకుడు ప్రచారం కూడా పార్టీకి లాభించింది. రామ్‌వీర్ ఠాకూర్ స్వయంగా ముస్లిం ఓటర్లలో చేరిపోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ ముస్లిం విభాగం, ముస్లిం నేతలు కుందర్కిలో క్యాంపులు వేసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అదే సమయంలో, సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిపై అధికార వ్యతిరేకత కూడా కనిపించింది. స్థానిక నేతల్లో కూడా వర్గపోరు చర్చ జరుగుతోంది.కుందర్కి ఉప ఎన్నికలో బీజేపీ నుంచి రాంవీర్ ఠాకూర్, బీఎస్పీ నుంచి రఫ్తుల్లా జాన్, ఏఐఎంఐఎం నుంచి హఫీజ్ వారిస్, ఆజాద్ సమాజ్ పార్టీ నుంచి చాంద్ బాబు బరిలో నిలిచారు. కాగా, ఎస్పీకి చెందిన హాజీ మహ్మద్ రిజ్వాన్ బలమైన అభ్యర్థిగా అందరు భావించారు. అయితే ఇది ఫలితాల్లో కనిపించలేదు. ఈసారి ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో కుందర్కి నియోజకవర్గంలో అత్యధిక ఓటింగ్ నమోదు కావడం విశేషం. ఉప ఎన్నికల్లో ఇక్కడ 57.7% ఓటింగ్ నమోదైంది. ఈ స్థానంలో 60% పైగా ముస్లిం ఓటర్లు ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అత్యధికంగా ముస్లిం ఓటర్లు ఉన్న సీటు, అత్యధికంగా ఓటింగ్ జరిగిన సీటు, ముస్లిం నేతకు ఎస్పీ టికెట్ ఇచ్చిన సీటు. 1993 నుంచి ఎన్నికల్లో బీజేపీ గెలవలేని సీటు. ఆ సీటుపై ఇంత పెద్ద దుమారం రేగడం విపక్షాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.కుందర్కి ఫలితాలపై ఎస్పీ అభ్యర్థి హాజీ రిజ్వాన్ స్పందించారు. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్నారు. ఓటింగ్‌కు కూడా అనుమతించని ప్రభుత్వం ఇప్పుడు ఓట్ల లెక్కింపునకు సిద్ధంగా ఉండాలా? ఈ ప్రభుత్వంలో మైనారిటీలకు భద్రత లేదు. కుందర్కిలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. యూపీ పోలీసులపై నమ్మకం లేదని ధ్వజమెత్తారు.

## రైతు సదస్సుగా నిర్వహించాలి: రేవంత్‌రెడ్డి



ప్రజా ప్రభుత్వ ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30 మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతుల కార్యక్రమాన్ని బహిరంగ సభలా కాకుండా వారికి అవగాహన కల్పించే రైతు సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆధునిక సాగు పద్ధతులు, మెళకువలపై రైతులకు అవగాహన కల్పించే లక్ష్యంగా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు.

వ్యవసాయ శాఖ, ఈ నెల 30 వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు సదస్సు వంటి అంశాలపై ముఖ్యమంత్రి గారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎంగారు మాట్లాడుతూ..

విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడే విధంగా ఇటీవలి కాలంలో వివిధ కంపెనీల వినూత్న ఉత్పాదనలన్నీ స్టాళ్లలో ఉంచేలా ఏర్పాట్లు చేయాలి.

ఆధునిక పరికరాల వినియోగం, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్ల వాడకం వంటి సాంకేతిక పరికరాలన్నింటినీ సదస్సు నిర్వహించే చోట ప్రయోగాత్మకంగా ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలి.

ఈ సదస్సులో రాష్ట్రంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలి.

రైతుల్లో అవగాహన పెంచడానికి వీలుగా సదస్సును ఒకరోజు కాకుండా 28 వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించేలా స్టాళ్లను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలి.

తద్వారా రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు ఉపయోగపడాలి.

రుణమాఫీ అంశం చర్చకు వచ్చినప్పుడు, రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్టు అధికారులు సీఎంగారికి వివరించారు.

కొన్నిచోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో నమోదైన పేర్లలో తప్పులు, కుటుంబాల నిర్ధారణ వంటి కారణాలతో కొందరికి రుణమాఫీ జరగలేదని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా సీఎంగారికి నివేదికను అందించారు.

సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఒకేసారి పార్లమెంట్‌కు ముగ్గురు గాంధీలు

## వయనాడ్ ఉపఎన్నికల్లో ప్రియాంక గాంధీ గెలుపు



న్యూఢిల్లీ, నవంబర్ 23(భారత్ సమాచార్)తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లోకి దిగిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో తన ప్రత్యర్థులపై 4 లక్షల 4 వేల 619 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎల్?డీఎఫ్? అభ్యర్థి సత్యన్ రెండో స్థానంలో, బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ మూడో స్థానంలో నిలిచారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ రాజీనామా చేసిన వయనాడ్‌లో పోటీ చేశారు.

ప్రియాంక గాంధీ 1972 జనవరి 12న జన్మించారు. సైకాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రియాంక గాంధీ 1997లో రాబర్ట్ వాద్రాను పెళ్లి చేసుకున్నారు. వాళ్లకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2019 జనవరి 23న ప్రియాంక గాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. అప్పటి వరకు ఆమె పరోక్షంగా కుటుంబ సభ్యులకు ప్రచారం చేస్తూ వస్తున్నప్పటికీ, అధికారికంగా పార్టీ బాధ్యతలు చేపట్టడం అదే మొదటి సారి. తొలుత తూర్పు ఉత్తర్ ప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. ఆ తర్వాత ఉత్తర్ ప్రదేశ్‌కు పూర్తి ఇన్‌ఛార్జ్?గా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో ఆమె విస్తృతంగా పర్యటించి, ప్రచారం చేసినా కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ ఓట్లు రాలేదు. అయినప్పటికీ ధైర్యం కోల్పోకుండా నిరంతరం ఉత్తర్?ప్రదేశ్?లో ప్రజా సమస్యలపై ఆందోళనలు, ఉద్యమాలు చేస్తూ వచ్చారు.

### ముగ్గురు గాంధీలు ఒకేసారి పార్లమెంట్?కు

ఇప్పుడు వయనాడ్ నుంచి విజయం సాధించిన ప్రియాంక గాంధీ తొలిసారిగా పార్లమెంటులోకి అడుగు పెట్టనున్నారు. అలాగే దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించిన గాంధీ కుటుంబంలోని మూడో వ్యక్తిగా గుర్తింపు పొందుతారు. ఇదివరకు ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించారు. అంతేకాదు ఒకేసారి ముగ్గురు గాంధీ కుటుంబ సభ్యులు చట్టసభల్లో ఉంటారు. ఇప్పటికే సోనియా గాంధీ రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నారు. రాహుల్ లోక్‌సభ సభ్యుడు. ఇప్పుడు ప్రియాంక గెలవడం వల్ల ఆ కుటుంబం నుంచి మూడో వ్యక్తిగా కానున్నారు.అన్న రికార్డ్ బ్రేక్

2024 లోక్?సభ ఎన్నికల్లో వయనాడ్?, ఉత్తర్?ప్రదేశ్?లోని రాయ్?బరేలీ నుంచి రాహుల్ గాంధీ పోటీ చేశారు. రెండు స్థానాల్లో ఆయన విజయం సాధించారు. వయనాడ్‌లో ఎన్నికల్లో సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడం వల్ల ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. రాహుల్? గాంధీ మెజార్టీకన్నా ఎక్కువగా, 4.46 లక్షల ఓట్లతో గెలిచారు. మళ్లీ ఇందిరాగాంధీ రూపంలో పార్లమెంటుకు ప్రియాంక గాంధీ వస్తుందని దేశ ప్రజలు అంటున్నారు ఇందిరా గాంధీ తరహాలో పార్లమెంట్లో అడుగుపెట్టడం సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు

ఝార?ండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది.

# నిస్వార్థ ప్రజాసేవకుడు పట్టాభి

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ కి సన్నిహితునిగా పట్టాభి సీతారామయ్య నిర్వహిం చిన పాత్ర మరవ లేనిది. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షు నిగా, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాప కునిగా, తెలుగు భాషాభిమానిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకునిగా, ఖద్దరు దారిగా, స్వాతంత్ర్య సమరశీలిగా, మహాత్మా గాంధీకి ఆప్తునిగా, రాజకీయ చతురునిగా, గవర్నర్ గా, నిరంతర ప్రజా సేవకునిగా, ముక్కుసూటి మనిషిగా ఆయన బహుముఖ శక్తిగా, వ్యక్తిగా సుపరిచితులు.పశ్చిమ గోదావరి జిల్లా గుండుకొలను గ్రామంలో 1880, నవంబర్ 24 న ఆరువేల నియోగి బ్రాహ్మణుల ఇంటిలో పట్టాభి జన్మించారు. ప్రాథమిక విద్య స్థానికంగా బందరులోనే చదివి ఉన్నత విద్యకై మద్రాసు (నేటి చెన్నై) వెళ్ళి మద్రాసు క్రైస్తవ కళాశాల నుండి బి.ఏ. డిగ్రీ పొందిన పట్టాభి ఎం.బి.సి.ఎం. డిగ్రీ సాధించి డాక్టరు కావాలనే తన ఆశయాన్ని నెరవేర్చు కున్నారు. 1906లో మచిలీపట్నంలో వైద్యవృత్తిని చేపట్టారు. స్వాతంత్ర్య సమర యోధునిగా, కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూనే చదువు పూర్తి చేసిన తర్వాత మచిలీ పట్నంలో డాక్టరుగా ప్రాక్టీసు పెట్టారు, కాని తన వృత్తి, ప్రవృత్తి అది కాదని ఎంచి, లాభదాయక మైన సంపాదనను వదులుకొని గాంధీజీచే ప్రభావితులై, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్నారు. అయితే గాంధీజీ పిలుపు మేరకు 1916 లో ఆ వృత్తిని వదిలి పెట్టడమే కాకుండా, భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించే వరకు ఎటువంటి వృత్తిని చేపట్ట కూడదనే ధ్యేయంతో ముందుకు సాగారు. సామాన్య ప్రజలకు బ్యాంకులు అందుబాటులో లేని రోజుల్లో, అప్పులకోసం అన్నదాతలు ఎదురు తెన్నులు చూస్తున్న రోజుల్లో వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నేడు దేశంలో ప్రముఖ బ్యాంకుగా చలామణి అవుతున్న ఆంధ్రా బ్యాంక్‌ను 1923లో స్థాపిం చారు. అంతేకాకుండా ఆయన స్థాపించిన ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెని (1925), హిందుస్తాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెని (1935) లు తరువాతి కాలంలో ఇన్సూరెన్స్ కార్పొ రేషన్‌లో విలీనమయ్యాయి. కాంగ్రెస్ పార్టీలో పట్టాభి గాంధీజీకి అతి సన్నిహితంగా ఉండేవారు. 1939లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి అతివాద కాంగ్రెస్ అభ్యర్థి అయిన సుభాష్ చంద్రబోస్ కు వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా, పట్టాభి పోటీలో పాల్గొని ఓటమి పాలైనారు. తమిళ ఆధిపత్యమున్న కొన్ని జిల్లాలను భావి తెలుగు రాష్ట్రములో కలపటానికి మద్దతు నిస్తున్నాడన్న భావన ఆయన ఓటమికి ప్రధాన కారణమయ్యింది. పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డారు.1942లో క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభములో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ వర్గంలో పనిచేస్తూ ఉండగా మొత్తం కార్యాచరణ వర్గ సహితంగా పట్టాభిని అరెస్టు చేసి జైలు పాలు చేయగా, మూడేళ్ల పాటు పట్టాభి తన దినచర్యను విస్తారమైన డైరీలో రాసుకున్నారు. దీనిని తదనంతరం ఫెదర్స్ అండ్ స్టోన్స్ (ఈకలు మరియు రాళ్ళు)గా ప్రచురించారు. 1948లో జైపూర్ కాంగ్రెస్ సమా వేశం నాటికి కాంగ్రెస్ అధ్యక్షుని స్థాయికి ఎదిగారు.1948లో జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో పురుషోత్తమ్ దాస్ టాండన్ పై గెలిచి స్వతంత్ర భారత తొలి కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. 1952–57 మధ్యకాలంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా వ్యవరించారు. రాష్ట్రం బయట పనిచేసినసూ తెలుగు భాషపై మమకారం కోల్పోలేదు. తను స్థాపించిన ఆర్థిక సంస్థలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని సూచించారు. తెలుగు భాషకు, తెలుగు జాతికి ఎన్నో చిరస్మరణీయ సేవలను ఆయన చిత్తశుద్ధితో అందించారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన ఆయనకు రాష్ట్ర మంత్రి వర్గంలో అవకాశం తలుపు తట్టినా, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి పదవి గుమ్మం వరకు వచ్చినా సున్నితంగా తిరస్కరించి ప్రజా సేవలో, రాజకీయాల్లో మునిగిపోయిన మహనీయుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్య. ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఉద్యమానికి ఆయన చేసిన కృషి మరిచి పోలేనిది. తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దాని కొరకు పట్టాభి ఎంతగానో కృషి చేశారు. పట్టాభి చొరవతోనే ఆంధ్ర రాష్ట్రోద్యమానికి అంకురార్పణ 1908లో బందరులో జరిగింది. బందరు సమావేశంలో తెలుగు జిల్లాల ప్రముఖులందరూ సమావేశమై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గురించి చర్చించారు. ఆ తరువాతనే 1913లో బాపట్లలో తొలి ఆంధ్ర మహాసభ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవశ్యకత గురించి పట్టాభి ఆంగ్లంలో ఒక గ్రంథమే రచించారు. పట్టాభి కృషి వల్లనే 1920లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు సూచన ప్రాయంగా ఆమోదించింది. పట్టాభి సీతారామయ్య ఎన్నో ఆర్థిక సంస్థలను స్థాపించారు. ఆంధ్రా బ్యాంకు (1923లో స్థాపన), ఆంధ్రా ఇన్స్యూరెన్స్ కంపెనీ, భారత లక్ష్మీ బ్యాంకు, కృష్ణా కో–ఆపరేటివ్ బ్యాంకు మొదలగు వాటి స్థాపనలో విశేష కృషి సల్పారు. ఆంధ్రా బ్యాంకు ద్వారా వ్యవసాయ దారులకు రుణాలిచ్చి వ్యవసాయా భివృద్ధికి ఎనలేని కృషి చేశారు. చిన్న మొత్తంలో డిపాజిట్లు సేకరించి పొదుపును అధికంగా ప్రోత్సహించారు. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసమే కాకుండా తెలుగు జిల్లాలలో తెలుగు వాడకాన్ని పట్టాభి ఎంతగానో ప్రోత్సహించారు. తాను స్థాపించిన సంస్థలన్నింటి లోనూ తప్పనిసరిగా ఉత్తర ప్రత్యుత్తరాలు, లావాదేవీలు తెలుగులోనే జరగాలని నియమ నిబంధనలు పెట్టి ఆచరింప చేశారు. ఆయన వేష, భాషల్లో ఎప్పుడూ తెలుగు తనం ఉట్టిపడుతూ ఉండేది. అఖిల భారత కాంగ్రెస్ అయిననూ, గవర్నర్‌గా మధ్య ప్రదేశ్ వెళ్ళిననూ వేష, భాషల్లో మార్పు రాలేదు. పట్టాభి రచించిన గ్రంథాలలో కాంగ్రెస్ చరిత్ర అన్నింటికంటే ప్రధానమైనది. సుమారు 1600 పుటల కాంగ్రెస్ చరిత్రను కేవలం 2 మాసాలలో పూర్తిచేశారు.స్వాతంత్ర్యం తరువాత 1948లో తొలి జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టి, తరువాత 1952లో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంటులో ప్రవేశించారు. 1952 నుండి 1957 వరకు మధ్య ప్రదేశ్ గవర్నరుగా పని చేశారు. తెలుగు ప్రజలకు ఎంతగానో తోడ్పాటు అందించిన పట్టాభి 1957, డిసెంబర్ 17న మరణించారు.

## ఎఐతో మత్స్యరంగానికి లాభమా?

భారత దేశంలో తరతరాలుగా కోట్లాది మందికి ఉపాధిని అందించడంతో పాటుగా ఆరోగ్యకరమైన పౌష్టిక మాంసాహారాన్ని అందిస్తున్న మత్స్యరంగం మీద కృత్రిమ మేధస్సు సునామీలా విరుచుకుపడబోతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నవంబర్ 8వ తేదీన కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ నగరంలో కేంద్ర సముద్ర జలవనరుల మత్స్యపరిశోధనా కేంద్రం (సిఎంఎఫ్ఆర్ఐ)లో నిర్వహించిన మత్స్యకారుల చైతన్య సదస్సు సందర్భంగా కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ కృత్రిమ మేధస్సు ఆధారిత ఉపరితల డైన్ యంత్ర పరికరాన్ని ప్రదర్శించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వాస్తవానికి 2024 సంవత్సర ఆరంభంలోనే జనవరి 5వ తేదీన ఇదే ప్రాంగణంలో 'నీతిఆయోగ్' జాతీయ ఉపాధ్యక్షులు సుమన్ భేరీ సమక్షంలో జరిగిన సమాలోచన సందర్భంలోనే మత్స్యరంగం అభివృద్ధికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం (కృత్రిమ మేధస్సు) సహాయంతో ఉపరితల డ్రోన్లు, రోబోటిక్ యంత్ర పరికరాలు, జలాంతర్గాముల్లాంటి' అండర్ వాటర్ డ్రోన్ల'ను ఉపయోగించుకుని దేశంలోని ఆక్వాకల్చర్, మత్స్యరంగాలలో సాధించగలిగే పురోభివృద్ధిపై మేధోమథనం జరిగింది. తొలిదశలో ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని (ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధస్సు ఎఐ) సముద్ర తీరప్రాంతాలను కలిగి ఉన్న రాష్ట్రాలలో మాత్రమే వినియోగించాలని నిర్దేశించుకున్నట్లు బహిరంగ పరుస్తున్నప్పటికీ, తదనంతర విస్తరణలో భాగంగా చేపల ఉత్పత్తితో ముడిపడి ఉన్న అన్ని ప్రక్రియలలోనూ, దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ ఉపయోగించవలసిన తప్పనిసరి పరిస్థితులు నెలకొంటాయని ఈ రంగం మీద పరిశోధనలు నిర్వహిస్తున్న మత్స్యరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొచ్చిన్‌లో కృత్రిమ మేధస్సు (ఎఐ) ఆధారిత క్రేన్ల పని తీరును ప్రదర్శించిన సందర్భంగా కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి ప్రస్తావించిన అంశాల సారాంశం ప్రకారం, సముద్రంలో మత్స్యకారులు పట్టిన చేపలను సునాయాసంగా ఒడ్డుకు చేర్చడానికి, చేపలవేటకు వెళ్లిన జాలర్లకు సంబంధించిన మర పడవలకు రక్షక కవచంగా వినియోగించడానికి, నడిసముద్రం లో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు ప్రమాదంలో చిక్కుకున్న సందర్భాలలో వారిని సురక్షితంగా ఒడ్డుకు చేరవేసేందుకు, సముద్రంలో చట్ట వ్యతిరేకంగా నిర్వహించే చేపల వేటను నిలువరించేందుకు, సముద్రంలోని చేపల ఆరోగ్యాలను సంరక్షించేందుకు అనుగుణంగా ఈ డ్రోన్లను వినియోగిస్తారు. ఫలితంగా సముద్రంలో చేపలుపట్టే మత్స్యకారులకు ఈ డ్రోన్లు అన్ని రకాలుగా సహాయకారిగానూ, రక్షక కవచంగానూ, శ్రమను తగ్గించే విధంగానూ, సముద్రంలో పట్టిన చేపల నాణ్యతను కాపాడే విధంగానూ, సకాలంలో సముద్రం నుండి చేపలను మార్కెట్‌కు చేర వేసేందుకుగానూ ఉపయోగపడతాయి. అంతేకాకుండా, సముద్ర గర్భంలో వినియోగించే అండర్ వాటర్ డ్రోన్ల సహకారంతో చేప పిల్లల ఆరోగ్య, ఆహార సమస్యలపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేయడంతోపాటుగా అందుకు సంబంధించిన తరుణోపాయాలను కూడా అమలుపరుస్తారు. ఈ పనుల పర్యవసానంగా నానాటికీ తగ్గుముఖం పడుతున్న సముద్రచేపల ఉత్పత్తులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడంవల్ల మత్స్యకారుల ఆదాయ వనరుల్లో గణనీయమైన వృద్ధిరేటును సాధించేందుకు అవకాశాలు మెరుగుపడతాయి.

ఇక కృత్రిమ మేధస్సు అనుసంధానంతో నిర్వహించే రోబోటిక్ యంత్రాలు సముద్రంలో కేజ్ కల్చర్ లాంటి ఆధునిక చేపల పెంపకానికి సంబంధించిన అనేక క్లిష్టమైన విధులను ఎంతో సమర్థవంతంగానూ, సులభంగానూ నిర్వహిస్తాయి. సముద్రంలో ఆధునిక పరిజ్ఞానంతో నిర్వహించే కేజ్ కల్చర్‌ను మానవ రహిత డ్రోన్ పరికరాలు, రోబోటిక్ యంత్రాలు, అండర్ వాటర్ డ్రోన్ల సహకారంతో రిమోట్ కంట్రోల్ ఆపరేషన్ల పద్ధతిలో సముద్రతీరం నుండి నిర్వహిస్తారు. మొత్తంగా మత్స్యకారుల ప్రమేయం లేకుండానే సముద్రంలో కృత్రిమ పద్ధతులలో, కృత్రిమ మేధస్సు వినియోగంతో చేపల పెంపకానికి సంబంధించిన ప్రక్రియలన్నింటినీ నిర్వహించగలుగుతారు. మత్స్యకారులకు సహాయకారిగా ప్రారంభమయ్యే కృత్రిమ మేధస్సు అంతిమంగా మత్స్యరంగాన్ని తన గుప్పిట్లోకి బిగించుకుంటుంది. కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా సముద్ర జలవనరుల చేపల పెంపకానికి సంబంధించిన కార్యకలాపాలకు మాత్రమే పరిమితం చేయనున్నట్లుగా ఉన్నతాధికార వర్గాలు నమ్మబలుకుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మత్స్యశాఖ రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించడానికి ఉపరితల జలవనరులకు సంబంధించిన మత్స్య రంగాలకు కూడా ఈ అత్యాధునిక ఆవిష్కరణలు పరోక్ష పద్ధతుల్లో చొరబడటం ఖాయంగా కనిపిస్తున్నది. దేశవ్యాప్తంగా విస్తరించుకుని, సాంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధికి జీవనాడిగా ఉపయోగపడుతున్న చెరువులు, కుంటలు, వాగులు, వంకలు లాంటి చిన్న నీటి వనరులలో ఎఐ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు అవకాశాలు పెద్దగా లేకపోయినప్పటికీ పెద్దపెద్ద చెరువులు, భారీజలాశయాలు, ప్రాజెక్టులకు సంబందించిన బ్యాక్ వాటర్స్‌లలోను, నీటిపారుదల ప్రాజెక్టులులాంటి నీటి వనరులలో చేపట్టి చేపల పెంపకానికి సంబంధించిన కార్యకలాపాలలో అనివార్యంగా కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక ఉపకరణాలు, అత్యాధునిక యంత్రాలు వినియోగంలోకి తీసుకురావడం అనివార్యంగా కనిపిస్తున్నది. ముఖ్యంగా మన దేశం నుండి ఇతర దేశాలకు చేపలను, చేపల ఆహారాన్ని ఎగుమతులను భారీ ఎత్తున పెంపొందించడం ద్వారా సమీప భవిష్యత్తులో లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రప్రభుత్వం సముద్ర జలాల నుండి ఉత్పత్తి చేసి ఆక్వా ఉత్పత్తులతో పాటుగా, ఉపరితల జలవనరుల నుండి చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవాలని ఆలోచిస్తున్నది. ప్రధాన మంత్రి పెంట చేపట్టి అమలుపరుస్తున్న పిఎంఎంఎస్‌వై, పిఎంఎంకెఎస్ఎస్‌పై ద్వారా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన అంతర్గత లక్ష్యాలు కూడా ఇందుకు అనుకూలంగానే ఉన్నాయి.

ఉపరితల జలవనరుల నీటి విస్తీర్ణంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తున్న తెలంగాణ లాంటి కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలోని రిజర్వాయర్లు, నీటిపారుదల ప్రాజెక్టులలో అత్యాధునిక పద్ధతులను అమలు పరచడం ద్వారా చేపల ఉత్పత్తిని భారీ యెత్తున పెంచేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. ప్రతి హెక్టారుకు కనీసం మూడు నుండి ఐదు టన్నుల చేపలను పెంచేందుకు అవకాశాలున్నప్పటికీ, తెలంగాణలో మాత్రం హెక్టారుకు టన్ను చేపలను కూడా ఉత్పత్తి చేయలేకపోతున్నారని, ఇందుకు ఇక్కడి సాంప్రదాయ మత్స్యకారుల్లో వృత్తి నైపుణ్యం లేకపోవడమే ప్రధాన కారణంగా ఈ –రంగానికి సంబంధించిన నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సిరిసిల్ల జిల్లా కేంద్రానికి అనుకుని నిర్మించిన మిడ్ మానేర్ డ్యాం (యంయండి) పరీవాహక ప్రాంతంలో ప్రయోగాత్మకంగా ఒక పిషరీస్ హట్ ను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం విఫలయత్నం చేసింది. అయితే స్థానికంగా పరిస్థితులు అనుకూలించకపోవడం, తదితర కారణాలవ ల్ల మిడ్ మానేరులో భారీ పెట్టుబడులతో పెద్ద ఎత్తున నిర్వహించతల పెట్టిన కేజ్ కల్చర్ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అప్పటి ప్రభుత్వం ఆచరణలోకి తీసుకురాలేకపోయింది. తెలంగాణలో కేజ్ కల్చర్ పద్ధతులను పెద్ద ఎత్తున అమలులోకి తీసుకురావడానికి ఇక్కడి మత్స్యశాఖ చేసిన ప్రయత్నాలన్నీ కూడా ఏ మాత్రం ఆశించిన ఫలితాలను సాధించలేకపోయాయి. పైగా స్థానిక మత్స్యకారుల్లో కేజ్ కల్చర్ అనే అధునాతన పద్ధతి ఇక్కడి పరిస్థితులకు అనుకూలం కాదనే దురభిప్రాయం స్థిరపడిపోయింది. రీ–సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టం (ఆర్ఎఎస్), బయో ఫ్లాక్ ఫిష్ ఫార్మింగ్ టెక్నాలజీ పెన్ కల్చర్, రేస్ వేస్ లాంటి ఇతర రకాలైన ఆధునిక చేపల పెంపకానికి సంబంధించిన ప్రయోగాల విషయంలోనూ కేజ్ కల్చర్ లాంటి అనుభవాలే ఎదురయ్యాయి. ఆ శాఖకు సంబంధించిన అధికారుల్లో సరైన అవగాహన, దీక్షాదక్షతలు లేని కారణంగానే. తెలంగాణ మత్స్యరంగంలో ఆధునిక విధానాల పట్ల ఇక్కడి సాంప్రదాయ మత్స్యకారుల్లో నిర్లిప్త ధోరణులు ప్రబలిపోవడానికి మరో ప్రధాన కారణంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## బీజేపీకి కొత్త ఛీఫ్

విజయవాడ, నవంబర్ 23, భారతీయ జనతా పార్టీ త్వరలో దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో అధ్యక్షులను మార్చనుంది. తెలుగు రాష్ట్రాలకూ కొత్త అధ్యక్షులు రానున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం గట్టి పోటీ నడుస్తోంది. ఏపీలోనూ అధ్యక్ష పదవి మార్చాలని హైకమాండ్ నిర్ణయించింది. ఇప్పటికే పార్టీలోని అత్యున్నత నిర్ణాయక కమిటీ ఈ మేరకు అభిప్రాయ సేకరణ జరిపి నలుగురు పేర్లను షార్ట్ లిస్టు చేసినట్లుగా తెలుస్తోంది. ఇందులో ఇద్దరు ఇతర పార్టీల నుంచి వచ్చిన సీనియర్లుకాగా.. మరో ఇద్దరు ఆరెస్సెస్ నుంచి పార్టీ కోసం పని చేస్తున్న యువనేతలు ఉన్నట్లుగా బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఏపీ బీజేపీ ప్రస్తుత అధ్యక్షురాలు పురందేశ్వరికి జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది. నిజానికి ఆమె మొదటి నుంచి జాతీయ రాజకీయాల్లో ఉన్నారు. ఎన్నికలకు ముందు వ్యూహాత్మకంగా పురందేశ్వరికి పగ్గాలు ఇచ్చారు. ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో చురుగ్గా పని చేసే యువనేతకు చాన్స్ ఇస్తే.. పార్టీ కార్యకలాపాలు వేగం పుంజుకుంటాయని భావిస్తున్నారు. అధ్యక్ష పదవిని మార్చాలని డిసైడైన తర్వాత పార్టీ నేతల నుంచి అభిప్రాయాలు సేకరించి.. సామాజికవర్గ సమీకరణాలను వడపోసిన తర్వాత నలుగురు పేర్లను ఫైనల్ చేసినట్లుగా తెలుస్తోంది. ఆ నలుగురులో ఇద్దరు సీనియర్లు సుజనా చౌదరి, ఆదినారాయణరెడ్డి ఇద్దరు ఉపాధ్యక్షులైన యువనేతలు విష్ణువర్ధన్ రెడ్డి, మాధవ్ ఉన్నట్లుగా తెలుస్తోంది. సామాజిక సమీకరణాలు, అనుభవం, పార్టీపై విధేయత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అధ్యక్షుడిని ఖరారు చేయనున్నారు. సుజనా చౌదరి, ఆదినారాయణ రెడ్డి సుదీర్ఘ కాలం ఇతర పార్టీల్లో పని చేసి వచ్చారు. వారికి బీజేపీ భావజాలంపై ఎంత పట్టు ఉందన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. అదే సమయంలో వారికి చాన్సిస్తే బీజేపీని సిద్ధాంతపరంగా అంటి పెట్టుకుని ఉండే క్యాడర్ ఎంత వరకు పని చేస్తారో చెప్పలేమన్న అభిప్రాయాలు ఎక్కువగా హైకమాండ్‌కు చేరుతున్నట్లుగా తెలుస్తోంది. పైగా వారు ఎమ్మెల్యేలుగా బాధ్యతల్లో ఉన్నారని..వారికి ఉన్న ఇతర వ్యాపకాలతో పార్టీకి పూర్తి సమయం కేటాయించడం కష్టమన్న వాదన కూడా ఉంది. ఇక రేసులో ఉన్న ఇద్దరు యువనేతలు, ప్రస్తుతం ఉపాధ్యక్షులుగా ఉన్న విష్ణువర్ధన్ రెడ్డి, మాధవ్ విషయంలో మాత్రం పెద్దగా అభ్యంతరాలు హైకమాండ్‌కు ఎవరూ చెప్పడం లేదంటున్నారు. వారిద్దరూ మొదటి నుంచి ఆరెస్సెస్, బీజేపీతో పెరిగారు. ఆరెస్సెస్ భావజాలంతో రాజకీయాలు చేస్తున్నారు. ఆరెస్సెస్ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. యువనేతలు .. ఇద్దరరికీ వేరే వ్యాపకాలు లేవు కాబట్టి పూర్తి స్థాయి సమయం పార్టీకి కేటాయిస్తారు. అదే సమయంలో ఏబీవీపీలోనూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో చురుకైన పాత్ర కూడా పోషించారు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని అధ్యక్షుడి ఎంపిక చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం బీజేపీ అధికార కూటమిలో ఉంది. ఈ సమయంలో కింది స్థాయి నుంచి విస్తృతంగా పర్యటిస్తూ.. పార్టీని బలోపేతం చేసేది యువనేతలేనని ఎక్కువ మంది హైకమాండ్‌కు చెబుతున్నారు. చాలా కాలంగా ఏపీలోరెడ్డి సామాజికవర్గానికి అవకాశం కల్పించలేదు. అదే సమయంలో ఆ వర్గం నుంచే బీజేపీకి ఎక్కువ సపోర్టుగా ఉన్నారు. రాయలసీమలో రెడ్డి వర్గం మద్దతుతో గతంలో మంచి ఫలితాలు సాధించేది. అలాగే రాయలసీమ ప్రాంతానికి కూడా ఏపీ బీజేపీ చీఫ్ పదవి కేటాయించలేదు. ఇవన్నీ చూస్తే రాయలసీమ ప్రాంతానికి చెంది.. సామాజికవర్గ సమీకరణాలు కలసి వచ్చే విష్ణువర్ధన్ రెడ్డికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

బెల్లంపల్లి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నారితో పాటు ఆమె అమ్మమ్మ దుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తికి చెందిన టింకరి కల్యాణి, అలేఖ్యతో పాటు భర్త రాజేష్, కూతురు ప్రియమేఘన ఓ ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు భూపాలపల్లికి వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో బెల్లంపల్లిలోని సబ్ స్టేషన్ జాతీయ రహదారి వద్ద కారు అదుపుతప్పింది. చిన్నారి అక్కడికక్కడే మృతిచెందింది. మిలిగిన వారికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి అమ్మమ్మ కల్యాణి చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సిట్ వర్క్ షురూ..

తిరుమల, నవంబర్ 23,దేశవ్యాప్త సంచలనంగా మారిన తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కేసు విచారణ వైపు అడుగులు వేస్తోంది. ఔఆఆః కాఫ్ నివేదిక ఆధారంగా నెయ్యిలో కల్తీ నిజమేనన్న టీటీడీ వాదన, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్న కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఎట్టకేలకు సుప్రీం కోర్టు దాకా వెళ్ళిన వ్యవహారంలో కేంద్ర బృందం కల్తీ నెయ్యి కేసును విచారించబోతోంది.శ్రీహరి భక్తులకు అత్యంత ప్రీతి పాత్రమైన లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న అభియోగాలు, ఆరోపణల్లో నిజాలు నిగ్గు తేల్చేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)లో ఉండే అధికారులపై ఇప్పటికే స్పష్టత కూడా వచ్చింది. ఐదు మంది సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏపీ ప్రభుత్వం నుంచి గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, విశాఖ రేంజి డీఐజీ గోపీనాథ్ జెట్టీల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇక సీబీఐ తరపున పాల్గొనే విచారణ అధికారుల పేర్లను ఆ దర్యాప్తు సంస్థ కూడా ఇప్పటికే ప్రకటించింది. సీబీఐ హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్ ప్రభు, విశాఖ ఎస్పీ మురళి రాంబాతో పాటు ఎఫ్ఎస్ఎస్ఏఐ (నాణ్యత హామీ) సలహాదారు డాక్టర్ సత్యేన్ కుమార్ పాండాలను నియమించింది.సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఈ సిట్ పని చేయనుండగా, ఇప్పటికే ఏపీ సర్కార్ సిట్ ను ఏర్పాటు చేసి కొంతమేర విచారించింది. కేంద్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేయడానికి ముందే రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని అధికారుల బృందంతో కొంత దర్యాప్తు కూడా పూర్తి చేయించింది. విచారణ అధికారుల బృందం 3 రోజుల పాటు తిరుపతి, తిరుమలలో కూడా పర్యటించింది. కల్తీ నెయ్యి సరఫరాపై కేసు పెట్టిన ప్రొక్యూర్మెంట్ జీఎం మురళీకృష్ణ నుంచి వాంగ్మూలం తీసుకోవడంతో పాటు పిండిమర, ల్యాబ్ లను పరిశీలించి ప్రాథమిక నివేదిక రూపొందించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిట్ ను రాష్ట్ర ప్రభుత్వం పక్కన పెట్టింది. ప్రాథమిక సమాచార సేకరణలో భాగంగా సీబీఐ సిట్ బృందం టిటిడిలో సరకుల కొనుగోలు విధానం, టెండర్ల ప్రక్రియ, ల్యాబ్ లలో పరీక్షల తీరుపై వివరాలు సేకరించింది. నెయ్యి సరఫరా కాంట్రాక్టును దక్కించుకున్న సంస్థ మరో సంస్థ నుంచి సరకు సేకరించడం, ఆ సంస్థ మరో కంపెనీ నుంచి కొనుగోలు చేసిందన్న కొంత సమాచారాన్ని రాబట్టింది. ఈ నేపథ్యంలో దర్యాప్తు బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర పరిశీలన చేసి, నివేదిక ఇవ్వబోతుండగా, సిట్ ఎంక్వయిరీ కి అవసరమైన ప్రత్యేక కార్యాలయం, కావాల్సిన వసతులపై సీబీఐ టీటీడీకి లేఖ కూడా రాసింది. క్షేత్రస్థాయిలో దర్యాప్తునకు సిద్ధమైన సిట్ టీం సహాయ సహకారాలు అందించేందుకుగాను 30 మంది అధికారులను తీసుకోనుంది. డీఎస్పీ స్థాయి నుంచి మినిస్టీరియల్ సిబ్బంది వరకు అవసరం ఉంటుందని భావించింది.ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించిన దర్యాప్తు బృందం అధికారులను కూడా ఎంపిక చేసుకోనుంది. కల్తీ నెయ్యి కేసు దర్యాప్తును తిరుపతి నుంచి చేపట్టేందుకు అనుగుణంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోనుంది. ఈ మేరకు అవసరమైన అతిథిగృహాన్ని కేటాయించాల్సిందిగా టీటీడీని కోరిన సీబీఐ అలిపిరి వద్ద ఉన్న భూదేవి కాంప్లెక్స్ లో కార్యకలాపాలు సాగించేందుకు అనువైన ప్రాంతంగా భావిస్తోంది. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వాడినట్లు ఎన్డీడీబీ కాఫ్ నివేదిక లో పొందుపర్చిన అంశాలు, కల్తీ నెయ్యిలో పంది, గొడ్డు కొవ్వుతోపాటు చేప నూనె ఉన్నట్లుగా పరీక్ష నివేదికలో పొందుపరచిన ఆధారాలను పరిగణలోకి తీసుకోనుంది. ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు వచ్చిన నేపథ్యంలో కల్తీ నెయ్యి వినియోగాన్ని నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సీరియస్ గా పరిగణిస్తోంది.ఇక అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఏర్పాటైన సిట్ అక్రమాలను నిగ్గుతేల్చేందుకు సిట్ సభ్యులతోపాటు మొత్తం నలుగురు డీఎస్పీలు, ఎనిమిది మంది సీఐలు, ఇద్దరు ఎస్సైల సేవలను వీరు వినియోగించు కోవాలని భావిస్తోంది. మరికొందరు మినిస్టీరియల్ సిబ్బంది అవసరం ఉందని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరింది. ఇందుకు అనుగుణంగా సిబ్బందిని కేటాయించనుండగా, సిట్ టీం వసతి కోసం ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా సీబీఐ కూడా అధికారులు కోరింది.కంప్యూటర్లతోపాటు ప్రింటర్లు, రికార్డులు భద్రపర్చుకునేందుకు అవసరమైన ప్రత్యేక గది, వీడియో కాన్ఫరెన్సులు నిర్వహించుకునేందుకు అనువైన రీతిలో బిల్డింగ్ కేటాయించాలని కేటాయించాలని కోరింది. దర్యాప్తు పూర్తయ్యే వరకు కార్యాలయాన్ని ఇక్కడ నుంచే కార్యకలాపాలు నిర్వహించనున్న ఎంక్వయిరీ టీం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి గుట్టు తేల్చేలా దర్యాప్తు ను వేగవంతం చేయబోతోంది. అయితే ఇప్పటికీ కోట్లాదిమంది హిందువుల మనోభావాలను కల్తీ నెయ్యి వ్యవహారం దెబ్బతీసిందని ఇక ఎలాంటి విచారణ అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.

# ఉద్యోగులను ప్రసన్నం చేసుకోనే పనిలో జగన్

గుంటూరు, నవంబర్ 23, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సడన్‌గా ఉద్యోగులపై సానుభూతి చూపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్‌లకు మధ్యంతర భృతి, పెండింగ్ డిఏలు ఇవ్వడం లేదంటూ ఉద్యోగులకు మద్దతుగా మాట్లాడారు. తమ హయాంలో అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే 27% ఐఆర్ ఇచ్చామని టిడిపి మాత్రం పవర్‌లోకి వచ్చి 6 నెలలు అవుతున్నా ఇంతవరకూ ఉద్యోగులను పట్టించుకున్న పరిస్థితి లేదని విమర్శించారు. వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐఆర్, రెండు పెండింగ్ డిఏలను వెంటనే ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. ఇంత అకస్మాత్తుగా జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులకు బాసటగా నిలవడం ఉద్యోగ సంఘాల్లోనే సంఘాల్లోనే చర్చను లేపింది నిజానికి అధికారంలో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ సంఘాల ఆగ్రహానికి తీవ్రంగా గురైంది. ఏ స్థాయిలో అంటే జగన్ ఓటమికి తమ ఉద్యోగులే కారణమంటూ ఆయా సంఘాల నేతలు బహిరంగంగా ప్రకటించేంత. దానికి కారణం అప్పట్లో జగన్ ప్రభుత్వంలోని కీలక నేతలు వ్యవహరించిన తీరే. 2019ఎన్నికలకు ముందు చంద్రబాబు 20% మధ్యంతర భృతిని ఉద్యోగుల కోసం ప్రకటించారు. దానిని తాము అధికారంలోకి వస్తే 27శాతం చేస్తానన్న జగన్ ఆ మాట నెరవేర్చుకున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఆ తర్వాతనే ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య గ్యాప్ మొదలైంది. పిఆర్సి కంటే ముందుగా ఇచ్చే కొంత వెసులుబాటును ఐఆర్ అంటారు. తరువాత దానికి కొంత కలిపి ఫిట్‌మెంట్ ఇస్తారు. అయితే జగన్ ప్రభుత్వం మాత్రం ఆర్థికంగా వర్కౌట్ కాదంటూ ఐఆర్ కంటే ఫిట్‌మెంట్ తక్కువగా ఇచ్చింది. దీనిని రివర్స్ పిఆర్సిగా పేర్కొంటూ ఉద్యోగ సంఘాలు రోడ్డు ఎక్కాయి. అంతకుముందు పెండింగ్‌లో ఉన్న డీఏలను పిఆర్సిలో కలిపేస్తూ సర్దుబాటు చేసింది ఏపీ ప్రభుత్వం. ఇది ఉద్యోగ సంఘాలను షాక్‌కి గురి చేసింది. ఉద్యోగులు ఆగ్రహంగా ఉన్న టైంలో ఏ ప్రభుత్వమైనా సంఘాలతో మెతకగా వ్యవహరిస్తూ నచ్చజెప్పే ప్రయత్నం చేస్తుంది. కానీ అందుకు భిన్నంగా జగన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కొందరు నేతలు ఉద్యోగుల మనోభావాలు దెబ్బ తినేలాగా వ్యాఖ్యలు చేశారని సంఘాల నాయకులు విమర్శించారు. తర్వాత చర్చల సమయంలో ప్రభుత్వం ప్రతిపాదనకు ఓకే చెప్పినా ఎన్నికల సమయానికి మాత్రం వారు పూర్తిగా రివర్స్ అయ్యారు. 2004లో చంద్రబాబు సంస్కరణల పేరు చెప్పి ఉద్యోగులకు ఎంత దూరమయ్యారో అంతకంటే ఎక్కువగా జగన్మోహన్ రెడ్డి ఉద్యోగుల వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వచ్చింది. అధికారంలోకి రాగానే సిపిఎస్‌ను రద్దు చేస్తామంటూ చేసిన హామీని కూడా తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన వైనం కూడా ఉద్యోగుల వ్యతిరేకతకు ఒక కారణమైంది. దానితో 2024 ఎన్నికల్లో ఉద్యోగుల సైడ్ నుంచి జగన్ ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బే తగిలింది.జరిగిన నష్టాన్ని గుర్తించిన జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం ఉద్యోగులకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. 2024 ఎన్నికల సమయంలో తామ అధికారంలోకి వచ్చాక ఐఆర్ ఇస్తామంటూ టిడిపి హామీ ఇచ్చింది. అలాగే ప్రస్తుతానికి రెండు పెండింగ్‌లో ఉన్నాయి. వెంటనే వాటిని క్లియర్ చేయాలంటూ జగన్మోహన్ రెడ్డి అనడం ఉద్యోగులు కూడా ఊహించని పరిణామం. ఉద్యోగుల తరఫున అధికార పార్టీపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు జగన్. ఇది ఉద్యోగులకు లాభం చేకూర్చే పనే అయినా తమ హయాంలో ఉద్యోగులను దూరం పెట్టిన జగన్ ఇప్పుడు యూ టర్న్ తీసుకోవడం ఉద్యోగ సంఘాలను సైతం అయోమయంలో పడేసింది. మరి జగన్ చేసిన డిమాండ్‌పై ఉద్యోగసంఘాల నాయకులు, ఏపీ ప్రభుత్వం ఎలా స్పందిస్తాయో చూడాలి.

# ముద్రగడ కు కలిసి రాని కాలం



కాకినాడ, నవంబర్ 25,ముద్రగడ పద్మనాభం ఏపీ రాజకీయాల్లో పరిచయం అక్కరలేని పేరు. ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను చవి చూశారు. ఎత్తుపల్లాలను అధిగమించారు. కాపు రిజర్వేషన్ల ఉద్యమ నేతగా ఆయన రాష్ట్రంలోని కాపు సామాజికవర్గం ప్రజల మన్ననలను పొందగలిగారు. అయితే గత ఎన్నికల సమయం నుంచి ఆయన ఇమేజ్ డౌన్ అవుతూ వచ్చింది. ఆయనను సొంత సామాజికవర్గం నమ్మలేదు. ఆయన మాటలను విశ్వసించలేదు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో వైరమే ఆయనను కాపులకు దూరం చేసిందని చెప్పాలి.పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ కు వ్యతిరేకంగా ఆయన పనిచేయడమే కాకుండా కాపు రిజర్వేషన్లు తాను అమలు చేయనని చెప్పిన జగన్ పార్టీ పంచన చేరడం కూడా ముద్రగడకు మైనస్ గా మారింది. పిఠాపురంలో పవన్ కల్యాణ్ మంచి మెజారిటీతో గెలుపొందారు. చివరకు ముద్రగడ కుటుంబంలోని సభ్యులు కూడా ఆయనను వ్యతిరేకించారు. ఆయన కుమార్తె జనసేనలో చేరిపోయారు. ఇది ముద్రగడ రాజకీయ జీవితంలో కోలుకోలేని దెబ్బేనని చెప్పాలి. ముద్రగడ పద్మనాభంపై ఒక బలమైన ముద్రపడిపోయింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆయన కాపు రిజర్వేషన్లంటూ ఉద్యమిస్తారని, తర్వాత కాడి పడేస్తారన్న విమర్శలను ఆయన ఎదుర్కొన్నారు. దీనికి తోడు పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో గెలిస్తే తన పేరును మార్చుకుంటానని చెప్పిన పద్మనాభం అఫిషియల్ గా పద్మనాభరెడ్డిగా పేరు మార్చుకున్నారు. ఇది కాపు సామాజికవర్గంలో మరింత వ్యతిరేకత పెరగడానికి కారణమయిందని చెప్పాలి. ఆయన తొలుత జనసేనలో చేరాలని భావించినా పవన్ అందుకు అంగీకరించకపోవడంతో వైసీపీలో చివరి క్షణంలో చేరిపోయి మరింత చెడ్డపేరును మూటగట్టుకున్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత మరోసారి లేఖలు రాయడం మొదలు పెట్టారు. ఇప్పటి వరకూ కాపు సామాజికవర్గం బలంతో రాజకీయంగా ఎదిగిన ముద్రగడ పద్మనాభం ఆ సామాజికవర్గం మద్దతు కోల్పోయారు. గత ఎన్నికల్లో తూర్పు గోదావరి జిల్లాలో ఆయన మద్దతిచ్చిన వైసీపీకి ఒక్క స్థానం కూడా దక్కలేదు. ఇది ఆయన గ్రాఫ్ పడిపోవడానికి ఉదాహరణగా చెప్పాలి. ఈ సమయంలో ముద్రగడ ఎన్ని లేఖలు రాసినా, ఎన్ని స్టేట్ మెంట్లు ఇచ్చినా అది వృధాగానే మారతాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ఆయన రాజకీయంగా ఇక విశ్రాంతి తీసుకుంటేనే మేలు అన్న కామెంట్స్ ఆయన సన్నిహితుల నుంచే వినిపస్తున్నాయి. మొత్తం మీద ఏపీ రాజకీయాల్లో ముద్రగడ తన ఇమేజ్ ను తానే పోగొట్టుకున్నట్లయిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## గ్రామీణ ఒగ్గు కథకు అంతర్జాతీయు కీర్తిని ఆర్జించి పెట్టిన జానపద వైతాళికుడు మిద్దె రాములు

## -నేడు ఒగ్గు కథ పితామహుడు మిద్దె రాములు వర్ధంతి



ఒగ్గు కథ అంటే మిద్దె రాములు.. మిద్దె రాములు అంటేనే ఒగ్గు కథ. ఆయున గజ్జె కట్టి ఆడితే యావత్ తెలంగాణ ఉర్రూతలూగింది. ఆ పల్లెపదాల పాటగాడి గొంతు గట్లమీదుగా సాగి పంట పొలాలను స్పృశించేది. తంగేడు పూలు తలలూపుతూ స్వాగతం పలికితే... పల్లెలు, తండాలు పరవశించిపోయేవి. ఒగ్గుకథ మూలవాసంగా నిలిచిన 'మిద్దె' నేటితరం కళాకారులకు చరిత్రగా మిగిలారు. అక్షరజ్ఞానం లేకున్నా.. ఆశుకవిగా ఆయన తరతరాలకు చెరగని సాంస్కృతిక సంపదగా నిలిచిపోయారు. గ్రామీణ ఒగ్గు కథకు అంతర్జాతీయు కీర్తిని ఆర్జిం చి పెట్టిన జానపద వైతాళికుడు ఆయున. బాల్యం నుంచే పాట...రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజీపేటకు చెందిన మిద్దె రాములు గొల్ల-కుర్మ కులస్తుడు కాకపోయినా ఒగ్గుకథకు అంకితమయ్యారు. ఒగ్గుకథకు పితామహుడిగా మన్ననలు పొందారు. నేటితరం కళాకారులకు స్ఫూర్తిగా నిలిచారు. 1942లో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజిపేట గ్రామంలో జన్మించిన మిద్దె రాములు ఐదుగురు సోదరుల్లో చిన్నవాడు. చిన్ననాటి నుంచే ఒగ్గుకథపై మమకారం పెంచుకున్న మిద్దెరాములు స్వయంకృషితో ఒగ్గుకథను ఆకళింపు చేసుకున్నారు. ప్రదర్శనలు ఇవ్వటం మొదలుపెట్టారు. గీతకార్మిక కుటుంబంలో పుట్టిన రాములు ప్రపంచవ్యాప్తంగా ఒగ్గుకథ ప్రదర్శనలిచ్చి తన ప్రతిభను చాటుకున్నారు.50 ఏండ్లుగా ఒగ్గుకథ ప్రయాణంతెలంగాణ వాడుకభాషలో 50 ఏండ్లుగా ఒకే బృందంతో డోలు, తాళం, జగ్గు, కంజర వాయిద్యాలు మోగింపజేస్తూ ఎల్లమ్మకథ, బాలనాగమ్మకథ, దేశింగురాజు కథ, సారంగధరకథ, గంగగౌరీ, ఐదు మల్లెపూల కథలను ఒగ్గుకథలుగా చెప్పారు మిద్దె రాములు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఇక్కడి ప్రజల భాషతో సాగే ఈ కథల మధ్యలో జానపద గేయాల్ని ఆలపిస్తూ, హాస్య వ్యంగ్యోక్తులు వేస్తూ కథను రసవత్తంగా రక్తికట్టించడం రాములు అలవర్చుకున్న కళ. నిరక్షరాస్యుడైన రాములుకు తెలంగాణ భాష, పౌరాణిక గాథలపై మంచి పట్టుండేది. ప్రాచీన పురాణాలు, చారిత్రక గాథలే కాకుండా తన కథ ద్వారా సామాజిక చైతన్యాన్ని రేకెత్తించే విధంగా కథలు చెప్పడం మిద్దెరాములు ప్రత్యేకత. తెలంగాణ ఉద్యమం లో బోనం నృత్యంతో ఉర్రుతలూగించారు. అపురూపం బోనం నాట్యంతెలంగాణ సంస్కృతీ సంప్రదాయలకు నిలువెత్తు నిదర్శనం గ్రామదేవతలకు సమర్పించే బోనం. నెత్తిన బోనమెత్తుకుని వడివడిగా నడువగలడం నేర్పుతో కూడిన ఘట్టం. ఈ పక్రియను తన జానపద కళారూపంగా మలుచుకున్నారు మిద్దె రాములు. ఒగ్గుకథ శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేస్తూ ఆయన అలవోకగా బోనం ప్రదర్శన ఇచ్చేవారు. నెత్తిన ఎత్తిన బోనంపై నిలిపిన జ్యోతి ఆరకుండా బోనంతో సహా నేలపై పడుకుని రూపాయి నాణాన్ని నోటితో తీసే ఘట్టం ప్రేక్షకులను తన్మయత్వానికి గురిచేసేది. అలాగే బోనం తలపైన పెట్టుకోని నృత్యం చేయడం, ఎగురుతూ పొర్లుదండాలు చేసే ఘటన చూస్తే ఒళ్లు జలదరిస్తుంది. హైదరాబాద్ భాగమతి మైదానంలో జరిగిన తెలంగాణ ఉద్యమ సభలో మిద్దెరాములు ఎత్తిన బోనం ధూంధాం వేదికను ఉర్రూతలూగించింది. ఉద్యమ కెరటమై నిలిచింది. 1990లో మారిషస్‌లో జరిగిన తెలుగు మహాసభల్లో ఆయన ఒగ్గుకథ వినిపించారు. 2010 నవంబర్ 25న ఆయన కన్నుమూశారు. ఒగ్గుకథ ఉన్నంతకాలం ఆయన పేరు ఉంటుందనడంలో సందేహం లేదు.

# కనిపిస్తున్న సినిమా... సారి చెబుతున్న యాక్టర్స్

విజయవాడ, నవంబర్ 23, ఏపీలో సీన్ మారిపోయింది. అన్న కోసం ఏందాకైనా రెడీ అన్నోళ్లంత సైలెంట్ అయిపోతున్నారు. వరుసపెట్టి ఫ్యాన్ పార్టీకి హ్యాండ్ ఇస్తున్నారు. అలీ నుంచి ఇప్పుడు పోసాని వరకు ఎవరి దారి వాళ్లు చూసుకుంటున్నారు.మరోవైపు వైసీపీకి అనుకూలంగా సినిమాలు తీసిన డైరెక్టర్ ఆర్జీవీ ఇప్పుడు కేసులు ఫేస్ చేస్తున్నారు. బెయిల్ కోసం కోర్టు మెట్లెక్కారు.

ఇలా కూటమి నేతల మీద గత ఐదేళ్లలో అడ్డగోలుగా మాట్లాడినోళ్లంతా ఇప్పుడు భయంతో వణికిపోతున్నారు. ఎప్పుడు ఏ కేసులో మూసేస్తారోనని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారట.ఎన్నికల తర్వాత వైసీపీతో పాటు రాజకీయాలకు గుడ్ బై చెప్పేస్తున్నట్లు ప్రకటించారు నటుడు అలీ. అంతకముందు వైసీపీలో చేరిన ఆయన ఎన్నికల్లో ప్రచారం కూడా చేశారు. ఫ్యాన్ పార్టీ ఘోర ఓటమితో ఈ వివాదాలేవీ తెరమీదకు రాకముందే పార్టీ, పాలిటిక్స్‌కు దూరం అవుతున్నట్లు స్టేట్‌మెంట్ ఇచ్చేశారు.ఇక లేటెస్ట్‌గా సోషల్ మీడియా పోస్టుల వ్యవహారం తెరమీదకు రావడంతో మిగతావారంతా సైలెంట్ అయిపోతున్నారు. ఈ మధ్యే నటి శ్రీరెడ్డి రాజకీయ కామెంట్స్ చేయనంటూ ఓ వీడియో రిలీజ్ చేసి..తనను వదిలేయాంటూ వేడుకుంది. అప్పటికే ఆమె మీద అక్కడక్కడ కేసులు నమోదు అవుతూ వచ్చాయి.ఇప్పుడు పోసాని కృష్ణమురళి వంతు వచ్చింది. చంద్రబాబు, పవన్, లోకేశ్ మీద అడ్డగోలుగా మాట్లాడారంటూ ఆయన మీద ఏపీలో అక్కడక్కడ పది కేసుల వరకు నమోదు అయ్యాయట. ఈ నేపథ్యంలో పోసాని అరెస్ట్ ఖాయమన్న ప్రచారం జరిగింది. వెంటనే మీడియా ముందుకు వచ్చిన పోసాని రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా ఇకపై పాలిటిక్స్ మాట్లాడనంటూ ప్రకటించేశారు. ఇప్పటివరకు తనకు ఏ పార్టీలో సభ్యత్వం లేదని..వైసీపీలో కూడా తనకు మెంబర్ షిప్ లేదని..ఫ్యామిలీకే టైమ్ కేటాయిస్తానంటూ చెప్పుకొచ్చారు.మరోవైపు డైరెక్టర్ ఆర్జీవీని అరెస్ట్ భయం వెంటాడుతోంది. వ్యూహం సినిమా రిలీజ్ టైమ్‌లో బాబు, లోకేశ్‌పై మార్ఫింగ్ ఫోటోలు పెట్టారంటూ ఆయన మీద ఒంగోలులో కేసు నమోదు అయింది.

పోలీసులు నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడంతో ముందస్తు బెయిల్ కోసం కోర్టుకెళ్లారు ఆర్జీవీ. సినిమా షూటింగ్‌లలో బిజీగా ఉన్నానని..వారం రోజుల టైమ్ కావాలంటూ పోలీసులను కోరిన వర్మ..తర్వాత బెయిల్ కోసం హైకోర్టుకు వెళ్లారు.అరెస్ట్ చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉందని.. తనపై నమోదైన కేసును కొట్టేయాలంటూ పిటిషన్ వేశారు. ఇలా వైసీపీ హయాంలో కూటమి నేతల మీద అడ్డగోలు కామెంట్స్ చేసిన వారంతా ఇప్పుడు వణికిపోతున్నారు. కేసులకు భయపడిపోతున్న నటులు రాజకీయాలకు దూరంగా ఉంటామంటూ ప్రకటిస్తున్నారు. అయితే వైసీపీకి రిజైన్ చేసినంత మాత్రాన పోలీసులు, కూటమి ప్రభుత్వం వీళ్లను వదిలేస్తుందా..లేక కేసులు అరెస్టులు ఉంటాయా అన్నది చర్చనీయాంశంగా మారింది.

అదే బాటలో నేతలు

వైసీపీని నేతల రాజీనామాలు కలవర పెడుతున్నాయి. వరుసగా పార్టీని వీడుతున్నారు పలువురు నేతలు. ఇద్దరు సినీ నటులు కూడా ఉన్నారు. నిన్న నటుడు పోసాని కృష్ణ మురళి ఏకంగా రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఇక జీవితంలో రాజకీయాల జోలికి వెళ్లనన్నారు. తన కుటుంబం కోసమే పాలిటిక్స్ కు దూరంగా ఉంటున్నట్లు ఆయన తెలిపారు. తనను తిడుతున్నారనో, లేదా అరెస్ట్ చేస్తారనో అని భయపడి రాజకీయాలకు దూరంగా ఉండటం లేదన్నారు. తప్పు చేసిన వారిపైనే తాను విమర్శలు చేస్తానని, అందరిపై కాదని పోసాని గుర్తు చేశారు.ఫస్ట్ నుంచి వైసీపీకి సపోర్ట్ గా ఉన్న సినీ నటుడు అలీ ఈ ఏడాది జూన్ లో వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. 2019 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరిన అలీ.. రాష్ట్రవ్యాప్తంగా జగన్ పార్టీ తరుపున ప్రచారం కూడా నిర్వహించారు. ఆ తర్వాత అధికారంలోకి వైసీపీ రావడంతో అలీకి రాజ్యసభ సీటు, ఎమ్మెల్సీ పదవి, వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవి.. ఇలాంటి పదవులు వస్తాయని తెగ ప్రచారం జరిగింది. అయితే, అవన్నీ ప్రచారానికే పరిమితం అయ్యాయి. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచారం చేస్తారనే ప్రచారం కూడా జరిగింది. కానీ, ఎన్నికల సమయంలో అలీ ఎక్కడా కనిపించలేదు.ఇక, ఈ ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అలీ వైసీపీని వీడారు. ఇక, తాను ఏ పార్టీలో లేనని, తాను ఏ పార్టీకి కూడా సపోర్ట్ కాదని తేల్చి చెప్పారు అలీ. ఇక మీద తాను పూర్తిగా సినిమాలపైనే ఫోకస్ పెడతానని చెప్పారు. ఐదేళ్లకు ఒకసారి కామన్ మ్యాన్ లా వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుంటానని అలీ తెలిపారు.ఇక వైసీపీకి సపోర్ట్ గా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న సినీ నటి శ్రీరెడ్డి. ఆమె పార్టీకి సపోర్ట్ గా ఉంటూ పోస్టులు పెట్టే వారు. ఎన్నికల సమయంలో టీడీపీ నేతలే టార్గెట్ గా శ్రీరెడ్డి ఎన్నో పోస్టులు పెట్టారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పై తప్పుడు పోస్టులు పెట్టారంటూ టీడీపీ నేతలు ఇస్తున్న ఫిర్యాదులతో శ్రీరెడ్డి స్పందించారు. ఇకపై వైసీపీకి, రాజకీయాలకు సంబంధించి ఎలాంటి కామెంట్స్ చేయనన్నారు శ్రీరెడ్డి.ఇప్పటికే బాలినేని శ్రీనివాసులు రెడ్డి, సామినేని ఉదయభాను, వాసిరెడ్డి పద్మ లాంటి నేతలు వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఇప్పుడు సినిమా రంగానికి చెందిన నేతలు కూడా గుడ్ బై చెబుతున్నారు. మరికొందరు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీని వీడతారనే ప్రచారం జోరందుకుంది. రాజ్యసభ ఎంపీలుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్ క్రిష్ణయ్య వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడారు. ఇక ఎమ్మెల్సీలు పోతుల సునీత, చక్రవర్తి కూడా గుడ్ బై చెప్పేశారు. వారి బాటలోనే మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్ఠానం తీరుపై నేతల్లో అసంతృప్తే ఈ రాజీనామాలకు కారణం అంటున్నారు. వైసీపీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా.. పార్టీలో పరిస్థితులు ఏ మాత్రం మారలేదన్నది కొందరి సీనియర్ల వాదన.

# నష్ట నివారణ చర్యల్లో జగన్




కడప, నవంబర్ 24, మాజీ ముఖ్యమంత్రి జగన్ నా చెల్లెలు షర్మిల అని కలవరించడం మొదలుపెట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక తల్లి, చెల్లెల్ని పూర్తిగా పక్కన పెట్టిన జగన్.. గద్దె దిగాక వారిపై అస్తులకు సంబంధించి కేసులు కూడా పెట్టి .. విమర్శల పాలవుతున్నారు. ఎన్నికల ప్రచారంలో షర్మిలను టార్గెట్ చేసి ఆమె కట్టుకున్న చీర గురించి అనైతికంగా మాట్లాడిన ఆయన ఇప్పుడు చంద్రబాబును టార్గెట్ చేస్తూ చెల్లెలి భజన మొదలుపెట్టడం చర్చనీయాంశంగా మారింది.తల్లీ.. చెల్లీ అంటూ ఎక్కడపడితే అక్కడ నా కుటుంబం గురించి మాట్లాడుతున్నావ్ కదా నారా చంద్రబాబు నాయుడు. మీకూ కుటుంబాలు ఉన్నాయి కదా? అని బేలగా వాపోతున్నారు. తమ కుటుంబంలో విభేదాలు ఉన్నాయని అంగీకరిస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్.. నీ బావమరిది బాలకృష్ణ సొంత బిల్డింగ్ నుంచి నా చెల్లి షర్మిలమ్మపై దుష్ప్రచారం చేయించలేదా అని ప్రశ్నిస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో పీసీసీ ప్రెసిడెంట్ షర్మిలను తనతో పాటు వైసీపీ నేతలతో కూడా టార్గెట్ చేయించిన జగన్.. అసలు అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఆమెను దూరంగా పెట్టేశారు. వైసీపీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన చెల్లెలుకి జగన్ ఎలాంటి న్యాయం చేయలేదు. పైపెచ్చు ఇప్పుడు గద్దె దిగాక తల్లి, చెల్లిపై కేసులు పెడుతూ ఆస్తుల వివాదంలో పరుపుపోగొట్టుకుంటున్నారుజగన్ ఇప్పుడు కుటుంబం గురించి, విలువల గురించి మాట్లాడుతుండటం వెనుక అంతర్యం ఏంటి..? జరుగుతున్న డ్యామేజీను కంట్రోల్ చేయడానికా? నిజంగా పశ్చాతాపంతో మాట్లాడుతున్నారా? లేకపోతే సింపతీ క్రియేట్ చేసుకోవడానికి మరో డ్రామాకి తెరలేపారా అన్న చ్చ మొదలైంది. సోషల్ మీడియా పోస్టులపై ఓ వైపు షర్మిల స్వయంగా జగన్‌పై ధ్వజమెత్తుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్.. నా చెల్లి, తల్లి అంటూ కామెంట్స్ చేయడంపై జోరుగా చర్చ సాగుతుంది.సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఇంతకాలం డిఫెన్స్ మోడ్ లోనే ఉండిపోయిన జగన్ తాజాగా తన కుటుంబం మీద చంద్రబాబు నిరాధార ఆరోపణలు చేయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. తాజా ప్రెస్ మీట్ 2019లో వైఎస్ షర్మిల మాట్లాడిన వీడియోను ప్లే చేయించిన జగన్ తన తల్లి మీద చెల్లెలు మీద టీడీపీ వారే దారుణంగా ఆరోపణలు చేశారని ఎదురు దాడికి దిగారు. మరి అధికారంలో ఉన్నప్పుడు అలాంటి వారిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదో? ఆయనకే తెలియాలి.జగన్ అయిదేళ్ల పాలనలో షర్మిలతో పాటు విపక్ష నేతలపై సోషల్ మీడియాలో ఎంత దుష్ప్రచారం చేసారో తెలిసిందే .. వర్రా రవీంద్రరెడ్డి, బోరగడ్డ అనిల్, శ్రీ రెడ్డి లాంటి వాళ్లు సోషల్ మీడియాల్లో వ్యక్తిగతంగా షర్మిల, విజయమ్మ , సునీతలను టార్గెట్ చేస్తూ కామెంట్స్,పోస్టులు చేసినా జగన్ ఎప్పుడూ స్పందించలేదు. కనీసం అసభ్యకరంగా పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు జగన్ డైరెక్షన్‌లోనేనే సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగిందని షర్మిల ఆరోపిస్తున్నారు..అవినాశ్ రెడ్డి, సజ్జల భార్గవ్‌పై కేసులు పెట్టాలని షర్మిల డిమాండ్ చేస్తున్నారు. 2019 కంటే ముందు జరిగిన పరిణామాలపై స్పందించే జగన్.. 2019 నుంచి 2024 మధ్య జరిగిన అంశాలపై ఎందుకు స్పందించడంలేదని అందరూ నిలదీస్తున్నారు.అక్రమాస్తుల కేసులు, గత ప్రభుత్వం హయాంలో జరిగిన అక్రమాల, దౌర్జన్యాలకు సంబంధించి వివాదాలు, తల్లిపై ఆస్తి కోసం కేసు పెట్టారన్ని అపఖ్యాతి ఇలా జగన్ చుట్టూ వివాదం కమ్ముకుంటున్నాయి. ఇలాంటి తరుణంలో తనకు, పార్టీకి జరుగుతున్న డ్యామేజీను కంట్రోల్ చేయడానికే తల్లి,చెల్లిపై ప్రేమ కనబరుస్తున్నారన్న టాక్ వినిపిస్తుంది. మరి ఈ డైవర్షన్ పాలిటిక్స్‌తో ఆయన ఏం సాధిస్తారో చూడాలి.

## ఫోన్ చేసింది...అంతలోనే బట్టలన్ని ఇప్పి...

## వామ్మో... కొత్త తరహా నేరం

హైదరాబాద్, నవంబర్ 23, ఇంజీనిరింగ్ చదువుతున్న ఓ విద్యార్థికి కిలాడీ లేడీ వీడియో కాల్ చేసి డబ్బులు కాజేసి డబ్బులు కాజేసింది. మొదట్లో కొన్ని డబ్బులు పంపించినా వేధింపులు ఆగకపోవడంతో కుర్రాడు పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయం బయటపడింది.వివరాల్లోకి వెళ్లే ఘట్‌కేసర్‌లోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుకుంటున్న 22 ఏళ్ల కుర్రాడు.. చౌదరిగూడ మల్లమ్మకాలనీలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఇదే సమయంలో గురువారం రాత్రి అతని వాట్సాప్‌కు దీక్షికా అగర్వాల్ అనే పేరుతో ఓ వీడియో కాల్ వచ్చింది. ఎవరో తెలియని వ్యక్తి కాల్ చేశారాన్న భావనతో ఆ కుర్రాడు కాల్ లిఫ్ట్ చేశాడు. మొదట్లో బాగున్నావా.? ఎలా చదువుకుంటున్నావు.? అని యోగక్షేమాలు అడుగుతున్నట్లు నటించిన సదరు మహిళా ఒక్కసారిగా నగ్నంగా మారింది.అయితే ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ కుర్రాడు కాసేపటికే కాల్ కట్ చేశాడు. అయితే కొన్ని నిమిషాల వ్యవధిలో నగ్నంగా మాట్లాడుతున్న సమయంలో స్క్రీన్ రికార్డును చేసిన వీడియోను విద్యార్థికి పంపించి డబ్బులు డిమాండ్ చేయడం ప్రారంభించింది. అడిగిన డబ్బులు ఇవ్వకపోతే కుటుంబ సభ్యులకు వీడియోను పంపిస్తానని బెదిరించింది. దీంతో చేసేది ఏం లే మూడు విడతల్లో మొత్తం రూ. 20 వేలు పంపించాడు. అంతకు ఆగని ఆ మహిళ మరింత మొత్తంలో డిమాండ్ చేసింది దీంతో ఏదో జరుగుతోందని భయపడ్డ విద్యార్థి పోచారంఐటీకారిడార్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే పలు జాగ్రత్తలు తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆన్‌నోన్ నెంబర్స్ నుంచి వీడియో కాల్స్ వచ్చినప్పుడు లిఫ్ట్ చేయకుండా ఉండడమే ఉత్తమనని సూచిస్తున్నారు. ఒకవేళ ఎవరని తెలుసుకోవాలనిపిస్తే.. ఫ్రంట్ కెమెరాకు వేలు అడ్డు పెట్టి లిఫ్ట్ చేయాలని చెబుతున్నారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత విషయాలను సేవ్ చేసుకోకూడదు. అలాగే ఆన్‌నోన్ నెంబర్స్ యాడ్ చేసే వాట్సాప్ గ్రూప్‌లలో చేరకూడదు. ఇందుకోసం ప్రైవసీలో ఉండే కొన్ని సెట్టింగ్స్ మార్చుకోవాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు.

# సజ్జల పదవీగండం...



ఒంగోలు, నవంబర్ 25, సజ్జల రామక?ష్ణారెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో లేరు. అసలెప్పుడూ చట్ట సభల మెట్లు ఎక్కలేదు. ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం అసలే లేదు. వైసీపీ ప్రధాన కార్యదర్శి అయిన ఆ మాజీ జర్నలిస్టుని తన ప్రభుత్వ సలహాదారుగా నామినేట్ చేసుకున్నారు సీఎం జగన్.. ఇక అప్పటి నుంచి వైసీపీ ప్రభుత్వంలో నెంబరు టూ ఆయనే అన్నట్లు వ్యవహారం నడిచింది. అటు ప్రభుత్వ వ్యవహారాలు, ఇటు పార్టీ వ్యవహారాలు అన్నీ ఆయనే చక్కబెట్టారనిని సొంత పార్టీ వారే అంటుంటారు. పేరుకి ప్రతిశాఖకి మంత్రులు ఉన్నా.. అన్ని విషయాలు ఆయనే డీల్ చేస్తూ.. ఏ సబ్జెక్ట్ అయినా ఆయనే మీడియా ముందుకు వచ్చేవారు. అటు పార్టీ , ఇటు పాలనా వ్యవహారాల్లో ఆయన చెప్పిందే జగన్‌కు వేదమన్నట్లు నడిచింది.అలా షాడో సీఎం అనిపించుకున్న సజ్జల రామకృష్ణారెడ్డి .. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల ఎంపికలో కూడా చక్రం తిప్పారు. వైసీపీ టికెట్ ఆశించి భంగపడ్డ సిట్టింగు ఎమ్మెల్యేలు, ఇతర ఆశావహులు ఆ విషయాన్ని మీడియా ముందు కొచ్చి చెప్పి మరీ.. సజ్జల పెత్తనంపై ధ్వజమెత్తారంటే ఆయన హవా ఎలా నడిచిందో అర్థం చేసుకోవచ్చు. ఇక వైసీపీ టైంలో జరిగిన వైసీపీ అరాచకాల వెనుక కూడా సజ్జల పాత్ర ఉందన్న ఆరోపణలున్నాయి.జగన్ తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక సజ్జల పాత్ర ఉండేదంటారు. నటి కాదంబరి జత్వానీ కేసులో జగన్ ఆదేశాలతో తెర వెనుక కథంతా నడిపించింది సజ్జలే అన్న ఆరోపణలున్నాయి . ఆ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ లు అడ్డంగా బుక్కైపోయారు. పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరించి మరీ వారి చుట్టూ ఉచ్చు బిగించారు. త్వానీని అరెస్టు చేసి, ముంబై నుంచీ తీసుకురావడం వరకూ ఐపీఎస్ అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, కాంతిరాణాతాతా, విశాల్ గున్నీలు.. పోలీసుల్లా కాకుండా ప్రొఫెషనల్ కిడ్నాపర్లుగా వ్యవహరించారని తేలింది. విశాల్ గున్నీ ఇచ్చిన వాంగ్మూలంతో.. ఆ కథంతా నడిపించింది సకల శాఖల మంత్రిగా చక్రం తిప్పిన సజ్జల రామకృష్ణారెడ్డి అన్నది స్పష్టమైందిదాంతో పాటు టీడీపీ సెంట్రల్ ఆఫీసుపై దాడి, చంద్రబాబు నివాసంపై దాడి కేసుల్లో సజ్జల పాత్రపై విచారణ కొనసాగుతుంది. ఆ క్రమంలో ఆయన విదేశాలకు పారిపోకుండా లుక్ అవుట్ నోటీసు జారీ అయింది. కోర్టు రక్షణతో అరెస్ట్ కాకుండా తప్పించుకుంటున్న అలాంటి సజ్జలకు వైసీపీలో ఇంకా ప్రాధాన్యత కొనసాగుతుండటం పార్టీ వర్గాలకు మింగుడుపడటంలేదంట . వైసీపీ ఇప్పుడు దారుణమైన పరిస్థితిలో ఉందన్నది అందరికీ తెలిసిందే.ఆ పార్టీ నాయకులు ఒప్పుకొన్నా.. ఒప్పుకోకపోయినా.. ప్రస్తుతం వైసీపీ దయనీయస్థితిలో ఉంది. కీలక అధికారంలో ఉన్నంత కాలం చెలరేగిపోయిన నాయకులు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోతున్నారు. నాయకుల వలసలతో పలు నియోజకవర్గాల్లో వైసీపీ ఇన్చార్జులను నియిమించుకోలేని స్థితిలో ఉంది. క్షేత్రస్థాయిలో ఒకప్పుడు పార్టీ జెండాలు జోరుగా ఎగిరినా.. ఇప్పుడు జెండా మోసేందుకు కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. కేసుల భయం ఒకటైతే.. పార్టీలో అధినేత తీసుకుంటున్న నిర్ణయాలు కూడా అందుకు కారణంగా కనిపిస్తోంది.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి పెత్తనాన్ని చాలా మంది వ్యతిరేకించారు. అయితే సజ్జలకు జగన్ ఇస్తున్న ప్రయార్టీలో ఎవరూ బహిరంగంగా నోరు విప్పే సాహసం చేయలేదు. ఓటమి తర్వాత జగన్ కోటరీనే పార్టీని ముంచిందని పలువురు మాజీ ఎమ్మెల్యేలు విమర్శించారు. ముఖ్యంగా సజ్జల సొంత పెత్తనం చేస్తుంటారని.. ఎవరి మాటను వినిపించు కునే రకం కూడా కాదని బహిరంగంగానే ధ్వజమెత్తారు. అప్పటి అధికారులను అడ్డుపెట్టుకుని సజ్జల ఇష్టానుసారం చెలరేగిపోయారని అక్కసు వెల్లగక్కారు.అలాంటి సజ్జల రామకృష్ణారెడ్డికి జగన్ ఇప్పుడు వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ పదవిని కట్టబెట్టారు. దాన్ని పార్టీలోని రెడ్డి సామాజిక వర్గమే జీర్ణించుకోలేక పోతుందంట. ఎవరైనా పార్టీపై ఆధారపడి ఉంటారని.. పార్టీ నియమాలు నిబంధనల మేరకు నడుచుకుంటరని నాయకులు చెబుతున్నారు. కానీ, ఏ మాత్రం రాజకీయ అనుభవం లేని సజ్జల మాత్రం తాను చెప్పినట్టు పార్టీ ఉండాలన్న ధోరణిని ప్రదర్శిస్తారని.. కర్నూలు జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు తాజాగా వ్యాఖ్యానించడం విశేషం.ఆయన ఒక్కరనే కాదు.. రెడ్డి సామాజిక వర్గంలో సజ్జలపై ఎలాంటి సానుభూతి కూడా లేదంటా?. ఆయనపై కేసులు నమోదైనప్పుడు కొందరు నాయకులు అంతర్గత సంభాషణల్లో మంచి పని జరిగిందని కామెంట్లు చేయడం గమనార్హం. అంటే వారికి ఎలాంటి అభిప్రాయం ఉందో తెలుస్తుంది. ఇప్పుడు సజ్జలకు కు రాష్ట్ర కోఆర్డినేటర్ పదవి కట్టబెట్టడంతో జగన్ నిర్ణయంపై నాయకులు మండిపడుతున్నారంట. మళ్లీ సజ్జల పెత్తనాన్ని భరించలేమంటూ పార్టీనాయకులు ఎక్కడికక్కడ కాడి పడేసేందుకు రెడీ అవుతున్నారంట. ఎప్పుడు జైలుకి వెళ్తారో తెలియని సజ్జలకు పార్టీలో అంత కీలక బాధ్యతలు అప్పజెప్పడం ఏంటని? పార్టీలో పెద్ద చర్చే జరుగుతుంది. మొత్తానికి జగన్‌కు సజ్జల రూపంలో పెద్ద స్ట్రోకే తగిలే పరిస్థితి కనిపిస్తుంది.

# యాక్టివ్ మోడ్ లోకి కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, నవంబర్ 24, : బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత ఢిల్లి లిక్కర్ కేసులో బెయిల్ విడుదల అయిన తరువాత పార్టీ కార్యక్రమంలో ఎక్కడా కనిపించడం లేదు. ఇటీవల గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో హెల్త్ చెక్ అప్ చేసుకున్న కవిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు ఆమె వర్గీయులు అంటున్నారు.

మరోవైపు ఆమె దీక్షలో ఉన్నారన్న ప్రచారం జరుగుతుంది. అయితే అసలు ఆమె ఎందుకు కనిపించడం లేదన్న దానిపై ఎలాంటి క్లారిటీ లేదు. దాంతో లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న ఆమె కేసు ఇంకా పూర్తికాక పోవడంతో .. భయపడుతున్నారేమో అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి.. ఆ క్రమంలో ఆమె డైరెక్ట్‌గా పీఎం మోడీని టార్గెట్ చేస్తూ పెట్టిన పోస్టు హాట్ టాపిక్‌గా మారిందిఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ పై విడుదల అయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. 10 రోజుల విశ్రాంతి తీసుకున్న తర్వాత అందరినీ కలుస్తానని అప్పట్లో ప్రకటించారు. ఆగస్టు చివరి వారంలో ఆమెకు బెయిల్ మంజూరైంది. అయితే ఏమైందో ఏమో గాని ఆమె జైలు నుంచి విడుదలై 3 నెలలు గడుస్తున్నా బయట కనిపించడం లేదు. ఎవరిని కలవడం లేదు. ఈ మధ్య కాలంలో గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో హెల్త్ చెక్ అప్ చేయించుకుంటే ఆమె కవిత గైనిక్ సమస్యలతో భాదపడుతున్నట్లు వెల్లడించారని ఆమె సన్నిహితులు చెప్పుకొచ్చారు.తీహార్ జైల్లో ఉన్నప్పుడు ఆమె మానసికంగా దెబ్బ తిన్నారని , కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని ఆమె వర్గీయులు ప్రచారం చేశారు. జైల్లో ఉన్నప్పుడు రుద్రాక్ష మాల కావాలని కోర్టును రిక్వెస్ట్ చేసిన కవితకు అనుమతి మంజూరైంది. అప్పటి నుంచి ఆమె ఆ రుద్రాక్ష మాల ధరించే ఉన్నారు. ఇటీవల ఏఐజీ ఆసుపత్రిలో హెల్త్ చెక్ అప్ కోసం వచ్చిన రోజు కూడా ఆమె మెడలో రుద్రాక్ష మాల కనపించారు. దాంతో ఆమె దీక్షలో ఉన్నారని కొందరు చెప్తున్నప్పటికి అది ఎంతవరకు వాస్తవం అనేది మాత్రం తెలియడటం లేదు. ఆమె కాని, ఆమె కుటుంబసభ్యులు కాని వెల్లడించడం లేదు. ప్రస్తుతానికి ఎక్కడ విశ్రాంతి తీసుకుంటున్నారో ఎవరికి తెలియదు.కేసీఆర్ తో పాటుగా ఎర్రవల్లి ఫాం హౌస్ లోనే కవిత ఉంటున్నారన్న ప్రచారం మాత్రం జరుగుతుంది.బతుకమ్మ రోజు కవిత బయటకు వస్తారని అందరూ భావించినప్పటికీ ఆమె మాత్రం పూర్తి స్థాయి విశ్రాంతిలోనే ఉన్నారు.

ఎక్కడ కనిపించలేదు. జాగృతి కమిటీలు రద్దు చేసిన కవిత కొత్త కమిటీల పైన దృష్టి పెట్టలేదని తెలుస్తుంది. ఆమె గతంలో ఉన్న మాదిరిగా ప్రభుత్వం పై దూకుడు కొనసాగిస్తారా? లేకపోతే సైలెంట్ అవుతారా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తుంది. ప్రస్తుతానికైతే కవిత ఎందుకు సైలెంట్ గా ఉంటున్నారనేది ఎవరికీ అంతుపట్టడం లేదు. ఆమెకు ఏమైందో చెపుతారనుకుంటే అటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు రావడం లేదు. అన్న కేటీఆర్ కూడా దానిపై ఎలాంటి క్లారిటీ ఇవ్వడం లేదు.ఢిల్లి లిక్కర్ కేసులో బెయిల్ పై మాత్రమే బయట ఉన్న కవిత కేసు పూర్తి కాలేదని భయపడుతున్నారా అన్న చర్చ కూడా జరిగింది .. జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు కవిత తనను జైల్లో పెట్టిన వారిని ఎవరినీ వదలను అని హెచ్చరించారు. తరువాత ఏమైంది ఏమో గాని ఆమె మాత్రం సైలెంట్ అయిపోయారు. అయితే పార్టీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఆమె వచ్చే ఏడాదిలో ఆమె బయటకు వస్తారని.. జాగృతి నూతన కమిటీల ఏర్పాటు చేస్తారని, బీసీ సబ్ ప్లాన్ పై జిల్లాల్లో పర్యటించి వరుస సమీక్షలు నిర్వహిస్తారని.. ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు కార్యక్రమాలు రూపొందిస్తారంట.దానికి తగ్గట్లే కవిత గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేసినట్లు కనిపిస్తున్నారు. తాజాగా ఆమె ఆమె ట్విట్టర్లో ప్రత్యక్షమయ్యారు. ఏకంగా ప్రధాని నరేంద్రమోదీ టార్గెట్‌గా సోషల్ మీడియాలో ఆమె పెట్టిన పోస్టు ఇప్పుడు వైరల్ అవుతుంది. అఖండ భారతంలో అదానికో న్యాయం. ఆడబిడ్డకో న్యాయమా? అని ఆమె ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్న అదానీనని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా? ఎన్నిసార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా? అని కవిత తన ట్వీట్లో ఎత్తి పొడిచారు.అదానీ గ్రీన్ సంస్థ డైరెక్టర్లకు అమెరికా న్యాయశాఖ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను దుమారం రేపింది. షేర్ మార్కెట్ ప్రారంభానికి ముందే ఈ నోటీసులు రావడంతో.. అదానీ గ్రూప్స్ భారీ నష్టాన్ని చవిచూశాయి. ఏకంగా రూ. 2 లక్షల కోట్లు నష్టం వాటిల్లింది. మరోవైపు పొలిటికల్ పరంగానూ రచ్చ రచ్చ అవుతోంది. ప్రతిపక్ష పార్టీలు అదానిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. జేపీసీ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆ క్రమంలో ఎమ్మెల్సీ కవిత ప్రధాని మోడీని ఎత్తిపొడుతస్తూ పెట్టిన పోస్టు వైరల్ అవుతుంది. ఏదేమైనా బెయిల్ తర్వాత కవిత సోషల్ మీడియాలోనైనా కనిపించడం గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతోందంట.

# స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య

## –నేడు ఆయన జయంతి




స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకుడిగా భోగరాజు పట్టాభి సీతారామయ్య సేవలందించారు. 24 నవంబర్ 1880 న మద్రాసు ప్రెసిడెన్సీ రాష్ట్రములోని కృష్ణా జిల్లా ( పశ్చిమ గోదావరి జిల్లా, గుండుగొలను ) గ్రామములో జన్మించాడు . భారత జాతీయోద్యమ సమయంలో గాంధీజీ చే ప్రభావితుడై ఉద్యమంలో చేరి అతడికి సన్నిహితుడై కాంగ్రెస్‌లో ప్రముఖ స్థానం ఆక్రమించాడు. 1939లో గాంధీజీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీపడి నేతాజీ చేతిలో ఓడిపోయిననూ 1948లో పురుషోత్తమ దాస్ టాండన్ పై విజయం సాధించాడు. ఆ తర్వాత పార్లమెంటు సభ్యుడిగా, మధ్యప్రదేశ్ గవర్నర్గా పనిచేశాడు. రాష్ట్రం బయట పనిచేసిననూ తెలుగు భాషపై మమకారం కోల్పోలేదు. తను స్థాపించిన ఆర్థిక సంస్థలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని సూచించాడు.పశ్చిమ గోదావరి జిల్లా గుండుకొలను గ్రామంలో 1880, నవంబర్ 24 న బ్రాహ్మణుల ఇంటిలో పట్టాభి జన్మించాడు. వారి ఇంట్లో ప్రతి సంవత్సరం రామపట్టాభిషేకం జరిపే ఆచారం ఉండేది. అందుకే తల్లిదండ్రులు పట్టాభి సీతారామయ్య అనే పేరు పెట్టినారు. ఇతని తండ్రి భోగరాజు వెంకట సుబ్రహ్మణ్యం పంతులు గుండుగొల్లు గ్రామ కరణంగా పనిచేసేవాడు. సీతారామయ్యకు ఒక అన్న ఆరుగురు అక్కచెల్లెళ్ళు ఉన్నారు. ఇతని నాలుగవయేటనే తండ్రి మరణించడంతో కుటుంబభారం తల్లి గంగమ్మ మీద పడింది. పిల్లల విద్యాభ్యాసం కొరకు ఆమె తన కుటుంబాన్ని ఏలూరుకు తరలించింది. ఇతడు తన ప్రాథమిక విద్యను ఏలూరు లోని మిషన్ హైస్కూలులో చదివాడు. అక్కడ మెట్రిక్యులేషను పూర్తి అయిన తరువాత బందరులోని నోబుల్ కాలేజీలో ఎఫ్.ఎ. పరీక్ష ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైనాడు. అక్కడ రఘుపతి వెంకటరత్నం నాయుడుకు ఇతడు ప్రియశిష్యుడు. ఉన్నత విద్యకై మద్రాసు (నేటి చెన్నై) వెళ్ళి మద్రాసు క్రైస్తవ కళాశాల నుండి బి.ఎ. డిగ్రీ 1900లో పొందాడు. ఆ తరువాత ఇతడు మద్రాసులోని ప్రభుత్వ వైద్యకళాశాలలో ఎం.బి.సి.ఎం. డిగ్రీ 1905లో సాధించి డాక్టరు కావాలనే తన ఆశయాన్ని నెరవేర్చుకున్నాడు.పిఠాపురం మహారాజావారి కోరికను కాదని బందరులో డాక్టరుగా జీవితాన్ని ఆరంభించాడు పట్టాభి. బందరు జీవితం పట్టాభిని బాగా తీర్చిదిద్దింది.చదువు పూర్తైన తర్వాత మచిలీపట్నంలో డాక్టరుగా ప్రాక్టీసు పెట్టాడు కానీ లాభదాయకమైన సంపాదనను వదులుకొని గాంధీజీచే ప్రభావితుడై బ్రిటిషు వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్నాడు. కాంగ్రెస్ పార్టీలో పట్టాభీ గాంధీజీకి అతి సన్నిహితంగా ఉండేవాడు. 1939లో భారత జాతీయ కాంగ్రేసు పార్టీ అధ్యక్ష పదవికి అతివాద అభ్యర్థి అయిన సుభాష్ చంద్రబోస్కు వ్యతిరేకముగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా పట్టాభిని పోటీలో నిలబెట్టారు. అయితే నేతాజీ పెరుగుతున్న ప్రాబల్యం, పట్టాభి స్వాతంత్ర్యానంతరం, తమిళ ఆధిపత్యమున్న కొన్ని జిల్లాలను భావి తెలుగు రాష్ట్రములో కలపటానికి మద్దతునిస్తున్నాడన్న భావన ఈయన ఓటమికి కారణమయ్యింది. పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డాడు. ఆ తరువాత మళ్ళీ 1948లో జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో పురుషోత్తమ దాస్ టాండన్ పై గెలిచి స్వతంత్ర భారత తొలి కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవతరించాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభములో కాంగ్రెసు పార్టీ కార్యాచరణ వర్గంలో పనిచేస్తూ ఉండగా మొత్తం కార్యాచరణ వర్గ సహితంగా పట్టాభిని అరెస్టు చేసి మూడేళ్లపాటు అహ్మద్ నగర్ కోటలో బయటి వ్యక్తులెవ్వరితో సంబంధాలు లేకుండా బంధించి చిత్రహింసల పాలు చేశారు. బందీగా ఉన్న ఈ సమయంలో పట్టాభి తన దినచర్యను గూర్చి విస్తారమైన డైరీ నిర్వహించాడు. దీనినే ఆ తదనంతరం ఫెదర్స్ అండ్ స్టోన్స్ (ఈకలు, రాళ్ళు) గా ప్రచురించారు.పట్టాభి 1907 బాంబే కాంగ్రెస్ సభలకు హాజరై స్వదేశీ నినాదం మీదప్రసంగించారు.అదే సంవత్సరం లాల్, బాల్, పాల్ త్రయంలోని బిపిన్ చంద్రపాల్ ఆంధ్రలోని పర్యటించారు. దాని ఫలితంగా కోస్తాఆంధ్రలో జాతీయోద్యమానికి నూతన ఉత్తేజం చేకూరింది.1908లో జరిగిన మొదటి మితవాద కాంగ్రెస్ కు పట్టాభి హాజరయ్యారు. బందరులో జాతీయ కళాశాల స్థాపన ఉద్దేశం ఏర్పడింది.1910లో బందరులో ఆంధ్రజాతీయ కళాశాల స్థాపించబడింది. ఆ కళాశాలలో 1914లో కుటీర పరిశ్రమలూ, 1916లో చేనేత ప్రవేశపెట్టారు. గాంధీజీ ఆకళాశాలను 1921,29లలో దర్శించి సంతోషపడ్డారు. 1916లో మొదటిసారిగా పట్టాభిగారు మద్రాసు కాంగ్రెస్ కమిటీ సహాయంలో సభ్యుడయ్యారు. రాజకీయాలకు, వృత్తి కుదరక 1916 సెప్టెంబరులో తన వృత్తికి స్వస్తి చెప్పారు.నాటికు ఆయన 26 సంవత్సరాలు.1927లో ప్రకాశం పంతులుగారు రెవెన్యూమంత్రి కావటంతోనే పట్టాభి ఏఐసిసి అధ్యక్షుడు అయ్యారు.ఆర్థికంగా కార్యక్రమాలన్నీ ఏఐసిసి చాలా సమర్థవంతంగా పనిచేసిందనుకుంటే పట్టాభి హయంలో మిగతా రంగాలలో అల్లకల్లోలం చెలరేగింది. పట్టాభి వ్యక్తిత్వము ముక్కుకు సూటిగాపోయే గుణము, మాటలలో పరుశ్వత్వము, అప్పుడప్పుడే చెలరేగుతున్న రెడి-కమ్మ భావాలు, చివరగా ఆయన చర్యలూ–ఈ అల్లకల్లోలానికి కారణాలు.1951లో సంజీవరెడ్డి చేతుల్లో 5కోట్ల తేడాలో ఆచార్య ఎన్.జి. రంగా ఓడిపోవడానికి పట్టాభి అదృశ్యహస్తం ముందంటారు కొందరు.1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడడంతో రాష్ట్ర రాజకీయాలలో పట్టాభి ప్రాబల్యం తగ్గింది. జాతీయ రాజకీయాలలో పట్టాభికి తుల్యమైన పాత్రను పోషించిన ఆంధ్రులు ఎక్కువమంది లేరనే చెప్పవచ్చును.ప్రథమంలో లాల్–బాల్–పాల్ ల అతివాద ధోరణిపట్ల మొగ్గుచూపినా రానురాను పట్టాభి గాంధీజీకి దగ్గర కాసాగారు.తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దాని కొరకు పట్టాభి ఎంతగానో కృషిచేశాడు. పట్టాభి చొరవతోనే ఆంధ్ర రాష్ట్రోద్యమానికి అంకురార్పణ 1908లో బందరులో జరిగింది. బందరు సమావేశంలో తెలుగు జిల్లాల ప్రముఖులందరూ సమావేశమై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గురించి చర్చించారు. ఆ తరువాతనే 1913లో బాపట్లలో తొలి ఆంధ్రమహాసభ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవశ్యకత గురించి పట్టాభి ఆంగ్లంలో ఒక గ్రంథమే రచించాడు. పట్టాభి కృషి వల్లనే 1920లో కాంగ్రెసు పార్టీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు సూచనప్రాయంగా ఆమోదించింది.పట్టాభి సీతారామయ్య ఎన్నో ఆర్థిక సంస్థలను స్థాపించాడు. ఆంధ్రా బ్యాంకు (1923లో స్థాపన), ఆంధ్రా ఇన్స్యూరెన్స్ కంపెనీ, భారత లక్ష్మీ బ్యాంకు, కృష్ణా కో–ఆపరేటివ్ బ్యాంకు మొదలగునవి స్థాపించాడు. ఆంధ్రాబ్యాంకు ద్వారా వ్యవసాయదారులకు రుణాలిచ్చి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడినాడు. చిన్న మొత్తంలో డిపాజిట్లు సేకరించి పొదుపును ప్రోత్సహించాడు.ఇతడు 1919లో మచిలీపట్నం నుండి జన్మభూమి అనే ఆంగ్ల వారపత్రికను స్థాపించాడు. ఆ కాలంలో ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో ఆంధ్రుల సంపాదకత్వంలో వెలువడే ఆంగ్ల పత్రికలు లేవు. ఆ కొరతను తీర్చడానికి ఇతడు జన్మభూమిని ప్రారంభించాడు. ఈ పత్రిక ఇతని సంపాదకత్వంలో 1930 వరకు వెలువడింది. ఈ పత్రికలోని సంపాదకీయ వ్యాసాలు ఇతని ఆంగ్లభాషా నైపుణ్యాన్ని దేశానికి చాటింది. నాటి త్రయం పట్టాభి రామయ్య, కొంపెల్ల హనుమంతరావు, ముట్నూరు కృష్ణారావు గారి త్రయం 1902లో కృష్ణాపత్రికను స్థాపించారు.స్వాతంత్ర్యం తరువాత 1948లో కాంగ్రెసు అధ్యక్ష పదవి పోటీలో నెగ్గి పీఠాన్ని అధిష్టించాడు. ఆ తరువాత 1952లో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంటులో ప్రవేశించాడు. 1952 నుండి 1957 వరకు మధ్యప్రదేశ్ గవర్నరుగా పనిచేశాడు. తెలుగు ప్రజలకు ఎంతగానో తోడ్పాటు అందించిన పట్టాభి 1959, డిసెంబర్ 17న స్వర్గస్థుడయ్యాడు.వీరి గౌరవార్ధం 17 –12–1997 న ఒక ప్రత్యేక తపాల బిళ్ళను విడుదల చేసారు.

# చైనా బోర్డర్ వరకు ట్రైన్

ఇటానగర్, నవంబర్ 23, భారతీయ రైల్వే దాదాపు చైనా సరిహద్దుకు చేరుకోనుంది. ప్రణాళిక దాదాపు ముగిసింది. భారతీయ రైల్వే త్వరలో ఉత్తరాఖండ్ మీదుగా చైనా సరిహద్దు వరకు రైళ్లను నడపనుంది. చంపావత్ జిల్లాలోని తనక్‌పూర్ ? బాగేశ్వర్ మధ్య ఈ రైలును నిర్మించనున్నారు. 169 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ సర్వే పనులు దాదాపు పూర్తయ్యాయి. ఈ రైలు మార్గం హిమాలయాలలోని పర్వత ప్రాంతం గుండా వెళుతుంది. ఈ రైలు చైనా సరిహద్దుకు సమీపంలోని పితోర్‌గఢ్ ? బాగేశ్వర్‌కు చేరుకుంటుంది.ఈ కొత్త రైల్వే లైన్ చాలా కీలకమని భారత రైల్వే అధికారులు చెబుతున్నారు. ఎందుకంటే పితోర్‌గఢ్ జిల్లా చైనాతో మాత్రమే కాకుండా నేపాల్ అంతర్జాతీయ సరిహద్దుతో కూడా అనుసంధానించబడి ఉంది. తోనక్పూర్ భారతదేశం–నేపాల్ సరిహద్దులో ఉన్న ప్రాంతం. ఇది ఉత్తరాఖండ్‌లోని నేపాల్ సరిహద్దులో భారతదేశంలోని చివరి రైల్వే స్టేషన్. ఈ మార్గంలో సర్వే తోపాటు పిల్లర్ల ఏర్పాటు పనులు కూడా ప్రారంభమయ్యాయి.రైల్వే వర్గాల సమాచారం ప్రకారం, పిథోరఘర్ జిల్లాలోని హిమాలయ డ్రైనేజీ ప్రాంతంలో మొత్తం ఐదు పాస్‌లు ఉన్నాయి. లంపియా ధుర, లేవిధుర, లిపులేఖ్, ఉంటా జయంతి, దర్మా పాస్ ఉన్నాయి. అవన్నీ ఐదు వేల మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్నాయి. దీంతో అక్కడికి త్వరగా చేరుకోవడం కష్టమే కాకుండా సైన్యం సరుకులు తీసుకెళ్లడం కూడా కష్టమే. రోడ్డు మార్గంలో తనక్‌పూర్ నుండి పితోర్‌ఘర్ మీదుగా చైనా సరిహద్దుకు చేరుకోవడానికి దాదాపు 16 గంటల సమయం పడుతోంది. కొత్త రైల్వే లైన్ వేసిన తర్వాత రెండు మూడు గంటల్లో చేరుకోవచ్చని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.1882లో బ్రిటీష్ వారు టోంక్‌పూర్–బాగేశ్వర్ రైలు మార్గాన్ని మొదటిసారిగా సర్వే చేశారు. ప్లాన్ మ్యాప్ ఆధారంగా కొత్త సర్వే జరిగింది. ప్రాథమిక సర్వే ప్రకారం, 169.99 కి.మీ పొడవు గల లైన్‌కు దాదాపు 44,140 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఇందుకోసం మొత్తం 452 హెక్టార్ల భూమిని సేకరించారు. ఈ రైలు మార్గం మొత్తం 65 సొరంగాల గుండా వెళుతుంది. పూర్ణగిరి సమీపంలోని పొడవైన సొరంగం దాదాపు 6 కి.మీ. లైన్ల మధ్య 135 వంతెనలు ఉంటాయి. ఈ ఏడాది ఏప్రిల్ 18 నుంచి టోంక్‌పూర్‌లో సర్వే పనులు ప్రారంభమయ్యాయి. త్వరలో ఈ ప్రాజెక్ట్ పూర్తి చేసుకోనున్నట్లు భారత రైల్వేస్ పేర్కొంది.

# ఆదానీని చుట్టుముడుతున్న కేసులు

భారత ఆర్థిక వ్యవస్థ, భారత రాజకీయ రంగంతో దాదాపుగా విడదీయలేని పేరు.. ఈ 'అదానీ'. ప్రస్తుతం అదానీ సంస్థల ఛైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు ఫైల్ అయింది. అలాంటి ఇలాంటి కేసు కాదు.

అదానీ కంపెనీ లంచం ఇచ్చిందా ఇవ్వలేదా? ఇస్తే ఏ రాష్ట్రంలో, ఎవరెవరికి, ఎంతెంత ఇచ్చారు? అమెరికా దగ్గర ఈ వివరాలన్నీ ఉన్నాయ్.. విత్ ప్రూఫ్స్. ఎవరెవరికి ఎన్ని కోట్ల రూపాయల లంచం ఇచ్చారనే లెక్కలు ఎక్సెల్ షీట్‌లో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో, ఫోన్లలో రికార్డ్ అయ్యాయి. అవన్నీ.. అమెరికా కోర్టు ముందు ఉన్నాయి.ఇండియాలో లంచం ఇస్తే అమెరికాలో కేసు ఎందుకు' అని. దానికి చాలా ఇంట్రస్టింగ్ ఆన్సర్ ఉంది.అమెరికాలో ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ అనే ఓ చట్టం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం నుంచే ఉందనుకోండి. కాని, ఆ చట్టంలో లూప్‌హోల్స్‌ను సరిచేస్తూ మరింత పకడబ్బందీగా తయారు చేశారు. ఆ చట్టం ప్రకారం.. 'ఏ కంపెనీ అయినా అమెరికాలో నిధులు సమీకరిద్దాం అని అనుకుంటే.. అప్పుల రూపంలో గానీ, బాండ్స్ ఇష్యూ చేసి ఫండ్స్ సేకరించడం గానీ చేయాలనుకుంటే.. సదరు కంపెనీకి క్లీన్ రికార్డ్ ఉండాలి. అఫ్‌కోర్స్ అది అమెరికా కంపెనీ కాకపోయినా సరే.. కచ్చితంగా ట్రాక్ రికార్డ్ క్లీన్‌గా ఉండాల్సిందే. ప్రపంచంలో చాలా దేశాల్లో వ్యాపారం చేస్తున్నాం.. అమెరికాలోనూ వ్యాపారం చేస్తాం అంటే కుదరదు. ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ ప్రకారం.. నిజాయితీగా వ్యాపారం చేసే కంపెనీ అయి ఉండాలి. ఒకవేళ.. లంచాలు ఇచ్చి బిజినెస్ చేస్తే.. 'ఆ లంచం ఇచ్చేది అమెరికాలోనే కాకపోవచ్చు, వేరే ఎక్కడైనా కావొచ్చు'.. ఒకవేళ లంచం ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్టు తేలితే.. అమెరికాలో ప్రాసిక్యూట్ చేయొచ్చు. అదానీ విషయంలో జరిగింది ఇదే.ఇంకాస్త డిటైల్డ్‌గా చెప్పుకోవాలంటే. సపోజ్ ఓ పాకిస్తాన్ కంపెనీ ఉందనుకోండి. ఆ కంపెనీ విపరీతంగా లంచాలు ఇచ్చి, అవినీతి చేసి, తన వ్యాపారాన్ని విస్తరించిందే అనుకుందాం. అలాంటి కంపెనీ గనక అమెరికాలో వ్యాపారం చేస్తే 'ఈ ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్'పై సంతకం చేయాలి. అంటే మీనింగ్.. 'మేం అవినీతి చేయలేదు, అక్రమాలకు పాల్పడలేదు, నిజాయితీగానే వ్యాపారం చేశాం' అని ఒప్పుకోవడం అన్నమాట. ఒకవేళ దానిపై సంతకం చేసి, ఎప్పుడైనా లంచాలు ఇచ్చి, అవినీతి చేశారనే ఆరోపణలు వస్తే మాత్రం అమెరికా వదిలిపెట్టదు. సీరియస్ యాక్షన్ తీసుకుంటుంది. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌కి వచ్చిన కియా కంపెనీ గురించి కూడా చెప్పుకోవాలి. కియా మోటార్స్ అమెరికా కంపెనీ కాదు. అది దక్షిణ కొరియా కంపెనీ. ఆంధ్రప్రదేశ్‌కు కియా కంపెనీ వస్తున్నప్పుడు 'కూడా ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్' మీద సంతకం చేయాల్సిన సందర్భం వచ్చింది. 'మీకు ఏమైనా లంచాలు ఇచ్చారా, బిడ్డింగ్‌లో గానీ, మరే ఇతర సందర్భంలో గానీ అవినీతి జరిగిందా' అని ఆ చట్టం ప్రశ్నిస్తుంది. అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం కియాతో ఒప్పందం చేసుకున్నప్పుడు ఈ యాక్ట్‌పై సంతకం చేసింది. ఎందుకంటే.. అక్కడ ఎలాంటి అవినీతి జరగలేదు కాబట్టి. సో, కియా అమెరికాలో వ్యాపారం చేస్తున్నందుకు, అవి ప్రొడ్యూస్ అయ్యేవి అనంతపురంలో కాబట్టి ఆ యాక్ట్‌పై సంతకం చేసింది. ఇప్పుడు అదానీపై వచ్చిన ఆరోపణలు చూద్దాం. అదానీ కంపెనీ ఇండియాలో వ్యాపారం చేస్తూ, కొందరు అధికారులకు లంచం ఇచ్చిందనేది అమెరికా కోర్ట్ ఆరోపణ. సో, ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ కింద అది చట్టవిరుద్ధం.

అందుకే, ఇండియాలో లంచం ఇచ్చిందనే ఆరోపణలకు అమెరికాలో కేసు ఫైల్ అయింది గౌతమ్ అదానీపై. అదానీ అంటే ఒక్క కంపెనీ కాదు. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ గ్రీన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ, అదానీ పవర్.. ఇన్ని కంపెనీలు ఉన్నాయి. ఆ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లోని 'అదానీ గ్రీన్ ఎనర్జీ'పైనే ఈ ఆరోపణలన్నీ. ఈ అదానీ గ్రీన్ ఎనర్జీ అనే కంపెనీ బాండ్ల రూపంలో అమెరికాలో 600 మిలియన్ డాలర్ల నిధులు సేకరించాలనుకుంది. అంటే, మన కరెన్సీ ప్రకారం అటుఇటుగా 5వేల 600 కోట్ల రూపాయలు. బాండ్లు, అప్పుల రూపేణా మొత్తం 25వేల కోట్ల రూపాయల వరకు సేకరించారు. ఇంత అప్పు తీసుకుంటున్నప్పుడు.. ఆదాయం కూడా చూపించాలిగా. తన వ్యాపారం, వచ్చే ఆదాయం, అందులోని లాభాల గురించి చెప్పి మరీ నిధుల సమీకరణకు వెళ్లింది అదానీ గ్రీన్ ఎనర్జీ. తమకు అన్ని ట్యాక్సులు పోనూ.. 20 ఏళ్లలో 16వేల 800 కోట్ల రూపాయల లాభం వచ్చే సోలార్ ఎనర్జీ బిజినెస్‌పై అగ్రిమెంట్లు చేసుకున్నామని చెప్పింది. ఏకంగా 17వేల కోట్ల లాభం వచ్చే అగ్రిమెంట్స్ చూపించింది కాబట్టి.. అప్పులు ఇచ్చేందుకు, కంపెనీ బాండ్లు కొనేందుకు చాలామంది ఆసక్తి చూపారు. అమెరికన్ ఇన్వెస్టర్లతో పాటు కెనడా, ఇతర దేశాల ఇన్వెస్టర్లు కూడా నిధులు సమకూర్చిన వాళ్లలో ఉన్నారు. అయితే.. ఇక్కడే అసలు కిటుకు దాగుంది. అమెరికాలో ఇలా ఫండ్స్ సేకరించాలన్నా సరే.. ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ ప్రకారం సంతకం చేయాలి. అదానీ కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు కూడా. కాని, ఆ తరువాత తేలిందేంటంటే.. తమకు 17వేల కోట్ల రూపాయల లాభం వస్తుందని చెప్పి.. ఏవైతే అగ్రిమెంట్లు కుదుర్చున్నారో.. ఆ అగ్రిమెంట్ల వెనక లంచం వ్యవహారం జరిగిందనేది ప్రధాన ఆరోపణ. లంచం అంటే పది కోట్లో, వంద కోట్లో అనుకునేరు..!

ఏకంగా 2100 కోట్ల రూపాయలను భారతదేశంలోని వివిధ రాష్ట్రాల అధికారులకు లంచంగా ఇచ్చారనేది అమెరికా కోర్టు చేసిన భారీ ఆరోపణ.. ఇండియాలో గ్రీన్ ఎనర్జీ వాడకాన్ని పెంచుదాం అనే థీమ్ ఎప్పటి నుంచో ఉంది. ఇందులో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్లను ఎంకరేజ్ చేస్తున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ 'సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' షార్ట్‌కట్‌లో 'సెకి' అనే సంస్థ ఉంది. ఈ కంపెనీ నుంచి రాష్ట్రాలు గ్రీన్ ఎనర్జీని కొంటాయి. అంటే.. సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ అన్నమాట. జనరల్‌గా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నుంచి విద్యుత్ కొంటే ఎలాంటి ఇష్యూ ఉండదు. ఎందుకంటే.. కేంద్రం సంస్థ నుంచి కొనే కరెంట్‌కు లంచాలు, అవినీతి చేయాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండదు కాబట్టి. కానీ, ఇందులోనే ఓ తిరకాసు ఉంది. ఈ 'సెకి' అనే సంస్థకు రాష్ట్రాల అవసరాలు తీర్చేంత సోలార్ పవర్ జనరేట్ చేసే సామర్థ్యం లేదు. సెకి అనేది కేంద్ర ప్రభుత్వరంగ సంస్థే అయినా.. అది కూడా ప్రైవేట్ కంపెనీల నుంచే కరెంట్ కొనేది. ఆ ప్రైవేట్ కంపెనీ మరేదో కాదు.. 'అదానీ గ్రీన్ ఎనర్జీ'. 'సెకి'కి సోలార్ విద్యుత్‌ను ఎక్కువగా అమ్ముతున్న కంపెనీ 'అదానీ గ్రీన్ ఎనర్జీనే'. సో, 'సెకి'కి వ్యాపారం జరిగితే అల్టిమేట్‌గా అది అదానీ గ్రీన్ ఎనర్జీకి జరిగినట్టే కదా. అందుకే, గౌతమ్ అదానీ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి.. ఈ 'సెకి' నుంచి కరెంట్ కొనేలా చేసేవారు, అందుకు కొందరు అధికారులకు లేదా ప్రభుత్వ పెద్దలకు లంచాలు ఇచ్చారు అనేది ప్రధాన ఆరోపణ. 'సెకి'తో ఒప్పందానికి లంచాలు ఇచ్చి మరీ వివిధ రాష్ట్రాలతో అగ్రిమెంట్లు కుదుర్చుకున్నారనేది గౌతమ్ అదానీపై ఫైల్ అయిన కేసు. కానీ, ఇలా లంచాలు ఇచ్చి అగ్రిమెంట్లు కుదుర్చుకున్న విషయాన్ని గౌతమ్ అదానీ దాచి పెట్టారని న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. అంటే.. అవినీతి చేయలేదనే విషయం దాచి, అందరినీ తప్పుదారి పట్టించి, తప్పుడు సమాచారం ఇచ్చి.. అమెరికాతో పాటు అంతర్జాతీయ ఇన్వెస్టర్ల నుంచి దాదాపు 25వేల కోట్ల రూపాయలు సమీకరించారంటూ పెద్ద కేసు వేశారిప్పుడు. అదీ జరిగింది.సో, అదానీ కంపెనీ లంచాలు ఇచ్చి.. 20 ఏళ్ల పాటు లాభాలు వస్తాయని అగ్రిమెంట్లు కుదుర్చుకుని.. వాటిని అమెరికాలో చూపించి.. డబ్బులు సమీకరించారనే దానికి ప్రూఫ్స్ ఉన్నాయంటున్నారు న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు. అలా అమెరికా నుంచి సమీకరించిన డబ్బులను ఇండియాలో లంచంగా ఇస్తామంటే ఎలా ఊరుకుంటామనేది యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ప్రధాన ఆరోపణ. అంటే.. అమెరికా ఇన్వెస్టర్ల దగ్గర నిధులు సేకరించుకుని, ఇండియాలో లంచాలు ఇచ్చి పెద్దవాళ్లం అయిపోతామంటే తామెందుకు చూస్తూ ఊరుకుంటామని యూఎస్ అటార్నీ బ్రియాన్ పీస్ కీలక కామెంట్ చేశారు. అమెరికా మార్కెట్ల విశ్వసనీయతను ఫణంగా పెట్టి.. తమకు తాము సంపన్నులం అయిపోవాలనుకునే వారిని వదిలిపెట్టేది లేదని అల్టిమేటం ఇచ్చారు.మరోవైపు.. అమెరికా డిస్ట్రిక్ట్ కోర్టు నుంచి కూడా సీరియస్ యాక్షన్ ఉండబోతోందంటున్నారు. ఆల్రెడీ.. గౌతమ్ అదానీ, సాగర్ అదానీలతో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ గ్రీన్ ఎనర్జీ అధికారులు, వినీత్ జైన్‌కు అరెస్ట్ వారెంట్లు జారీ చేసినట్టు కూడా కొన్ని మీడియాలో వార్తలు వచ్చాయి. మరోవైపు.. అమెరికా-భారత్ మధ్య ఓ ఒప్పందం ఉంది.

ఆ ఒప్పంద ప్రకారం.. నేరస్తులతో పాటు ఇలాంటి వ్యవహారాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని కూడా అప్పగించాల్సి ఉంటుంది. అలాంటప్పుడు.. ఒప్పందంలో భాగంగా గౌతమ్ అదానీని అమెరికా ప్రభుత్వానికి అప్పగించేంత ధైర్యం చేస్తారా అనేది పెద్ద క్వశ్చన్. సో, ఎవరైతే అదానీపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని చెప్పారో.. ఆ అటార్నీ జనరల్ బ్రియాన్ పీస్‌ను కూడా తప్పించే అవకాశాలు ఉన్నాయి. ఓవరాల్‌గా ఈ కేసుకు సీరియస్‌నెస్ ఉన్నా.. ఇప్పట్లో తేలేలా కనిపించడం లేదు. అంటే.. మరో హిండెన్‌బర్గ్ తుఫాన్‌లా విరుచుకుపడి, తీరం దాటేలాగే ఉందంటున్నారు మార్కెట్ విశ్లేషకులు.

# దివాళా స్థితిలో హిమాచల్

సిమ్లా, నవంబర్ 23,వాలాస్థితికి హిమాచల్.. మన తెలుగు రాష్ట్రాల సంగతి ఏంటి? ఎన్ని వాగ్దానాలు చేసైనా ఎన్నికల్లో గెలిచి తీరాల్సిందే అన్న కాంగ్రెస్ తీరు ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలను దివాళా తీయిస్తోంది. హామీల పేరుతో వాగ్దానాలు చేసే ముందు కాంగ్రెస్ ఆయా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నెరవేర్చే మార్గం లేకుండా కోతలు పెడుతోంది. దీనికి తాజా ఉదాహరణ హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం. 2022 ఆఖరులో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను ఆకట్టుకునేందుకు ఏకంగా 10 హామీలను ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ.. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500, కుటుంబానికి 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పాత పెన్షన్ విధానం అమలు లాంటి ఆచరణకు సాధ్యం కాని ఎన్నో హామీలు గుప్పించింది. అయితే, హిమాచల్ ప్రదేశ్ పరిస్థితి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే స్థితిలో లేదు. ఇవేమీ పట్టించుకోకుండా వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన సుఖ్వీందర్ సింగ్ సుఖూ ప్రభుత్వం ఇప్పుడు హామీలు, సబ్సిడీలపై కోత పెట్టింది.దేశంలో అత్యధిక తలసరి అప్పుల రాష్ట్రంగా హిమాచల్ ప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తికి రూ.1.17 లక్షల అప్పుల భారం ఉంది. ఈ చిన్న రాష్ట్రం అప్పు ఇప్పుడు రూ.86,589 కోట్లకు చేరుకుంది. మరోవైపు కొత్త పింఛను పథకం అమలు వల్లే రాష్ట్రం రుణాలపై కేంద్రం ఆంక్షలు విధించిందని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఒకవైపు ఉన్న అప్పుల భారం, మరోవైపు కొత్త అప్పులపై ఆంక్షలు, పెరిగిన పథకాల భారం ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టాయి. చివరకు పింఛను శాఖలోని పింఛనుదారుల సంక్షేమ నిధి సొమ్మును కూడా ప్రభుత్వం వినియోగించుకుంది. ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనాలను కూడా వాయిదా వేస్తూ మంత్రివర్గం నిర్ణయాలను తీసుకుంటుంది.ప్రధానంగా మహిళలకు నెలకు రూ.1500 ఇవ్వడం వల్ల ఆర్థికంగా భారం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు ఈ పథకాల భారం రాష్ట్రం మోయలేదని భావిస్తున్న ప్రభుత్వం ఇప్పుడు వాటికి కోత పెట్టడం ప్రారంభించింది. అన్ని కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటి వరకు ఈ పథకాన్ని అమలు చేయలేదు. అంతేకాదు, ఇప్పటికే 125 యూనిట్ల విద్యుత్ సబ్సిడీని తగ్గించింది. బీపీఎల్ పరిధిలోని వారికే సబ్సిడీ వర్తిస్తుందని ప్రకటించింది. మొత్తం 14 సబ్సిడీలను తగ్గించేందుకు సిద్ధమైంది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని తొలగించి టికెట్‌లో 50 శాతం వసూలు చేయాలని నిర్ణయించింది. ఉచిత నీటి సరఫరా పథకాన్ని నిలిపివేయాలని భావిస్తోంది.అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను అమలు చేయలేదని ఆరోపణలు కూడా వస్తున్నాయి. మరోవైపు ఉన్న పథకాలకు కూడా కోత పడుతుండటం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో వాగ్దానాలు చేసే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో కాంగ్రెస్ కు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, అలవెన్సులు చెల్లించేందుకు ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని, పెన్షన్ సంక్షేమ నిధి నుంచి కూడా డబ్బులు తీసుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడమే ఆర్థిక సంక్షోభానికి కారణమని దుయ్యబడుతున్నారు.హామీల పేరుతో గెలిచిన కర్ణాటక, తెలంగాణల్లో కూడా కాంగ్రెస్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. కర్ణాటకలో హామీల అమలు వల్ల రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం పడింది. దీంతో ధరలను పెంచి ఖజానా నింపుకునేందుకు సిద్ధరామయ్య ప్రభుత్వం యత్నిస్తోంది. మరోవైపు హామీల అమలుపై పునరాలోచన చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. హామీలు అమలు చేయలేని కారణంగానే ఈ డిమాండ్ ను తెరపైకి తెస్తున్నారనే వాదన వినిపిస్తోంది. పైగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా హామీల అమలును పట్టించుకోవడం లేదు. ఒకటి రెండు హామీలు అమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా లబ్ధిదారులందరికీ అందిన పరిస్థితులు కనిపించడం లేదు. ఈ మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ తీరు చూస్తోన్న విశ్లేషకులు కేవలం ఎన్నికల్లో గెలవడానికే ఇష్టారాజ్యంగా వాగ్దానాలు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శిస్తున్నారు.పథకాలు, సబ్సిడీల్లో కోత విధించేందుకు హిమాచల్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రేపు కర్నాటక, తెలంగాణ ప్రభుత్వాలు కూడా అదే వైఖరిని అవలంభించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పరిస్థితి కాస్త మెరుగ్గా ఉందని చెప్పుకోవచ్చు. 40ఏళ్ల చంద్రబాబు రాజకీయ అనుభవంతో అచరణకు సాధ్యమయ్యే పథకాలను మాత్రమే ప్రకటించి ప్రజల ఆదరణను చూరగొన్నారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన వాగ్ధాలను నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. చెప్పినట్లుగానే పెన్షన్లను పెంచి ప్రతి నెల ఒకటో తేదీన అందజేస్తున్నారు. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి కూడా శ్రీకారం చుట్టారు. నేడో రేపో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించే విషయం పై నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్రం తీవ్ర అప్పుల్లో ఉన్నా దానిని గాడిన పడేయాలంటే సీఎం చంద్రబాబు చేపడుతున్న కార్యచరణను చూసి మిగతా నాయకులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# స్పీకర్ చేతిలో గులాబీ నేతల భవితవ్యం

హైదరాబాద్, నవంబర్ 23,పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై హైకోర్టులో అందరూ ఊహించిన తీర్పే వచ్చింది. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోండి అంటూ స్పీకర్ కు సూచించింది హైకోర్టు. ఒకటి న్యాయవ్యవస్థ, ఇంకొకటి శాసన వ్యవస్థ. వేటికవే స్వతంత్రత ఉంది. ఎవరైనా సరే చట్టప్రకారం నడుచుకోవాలి. పదో షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. దానికి ఇంత సమయం అంటూ ఏదీ లేదు. అందరినీ విచారించి, వివరణ తీసుకుని చేయాల్సి ఉంటుంది. గులాబీ బాపు జాతకం అస్సలు బాగున్నట్లు కనిపించడం లేదు. ఒకప్పుడు పట్టిందల్లా బంగారం అన్నట్లు ఉండేది. గురు మహర్దశ నడిచింది. కానీ ఇప్పుడు కాదు. నాడు అధికారం ఉన్నప్పుడు ఎమ్మెల్యేల చేరికల గురించి సారు దంచిన డైలాగ్స్ చూశారు కదా. ఏరు దాటక ముందు ఒకటి, ఏరు దాటాక ఇంకొకటి. మీకే ఆకర్షణ ఉంటే ఎలా వస్తారండీ.. అన్నారు. మరిప్పుడు ఏమైంది మీ ఆకర్షణ? ఎమ్మెల్యేలు ఎందుకు చేజారుతున్నారు? కొంచమైనా అర్థమవుతోందా? మీకు మీరు కంట్రోల్ చేసుకోవాలన్నారు.. ఇతరులపై ఏడ్వడం కరెక్ట్ కాదన్నారు. మరిప్పుడు మీ ఎమ్మెల్యేలు పార్టీ మారితే.. తమరు చేస్తున్నదేంటి సారూ.. అన్న ప్రశ్నలు కాంగ్రెస్ వైపు నుంచి వస్తున్నాయి.అప్పుడు ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలు కారెక్కితే కరెక్టు.. ఇప్పుడు కారు దిగి అధికార కాంగ్రెస్ లోకి వెళ్తే మాత్రం రాంగ్. ఇదెక్కడి దిక్కుమాలిన లాజిక్ భయ్యా? అని కడిగిపారేసే వారు ఎక్కువయ్యారు. అంతే కాదు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన అదో భయంకరమైన తప్పు జరిగినట్లు, అన్యాయం జరిగినట్లు.. సీన్ క్రియేట్ చేసుడేందని అన్నది కూడా ఈ పెద్దాయనే. మరిప్పుడు అదే ప్రశ్నలు మీకే ఎదురవుతున్నాయి. గులాబీ పార్టీకి అన్యాయం జరిగితే తామేం చేస్తామన్నది కాంగ్రెస్ నేతల ప్రశ్నటైం ఎప్పుడూ ఒక లెక్కే ఉంటదనుకున్నారో ఏమో మరి. ఇప్పుడు మాత్రం తమ ఎమ్మెల్యేలు పార్టీ మారడం అదో భయంకరమైన తప్పు అన్నట్లుగా గులాబీ పార్టీలో హడావుడి పెరిగింది. అయ్యయ్యో చాలా అన్యాయం జరిగిపోయిందంటూ కోర్టులకెక్కారు. హైకోర్టు, సుప్రీందాకా వెళ్తామన్నారు. మీకే గనుక?, కాపాడుకునే శక్తే గనుక.. ఉండి ఉంటే.. ఇలా జరిగి ఉండేదా అని కాంగ్రెస్ నేతలు పాత డైలాగ్ లను జస్ట్ రిమైండ్ చేస్తున్నారు.మీకు ఆకర్షణ ఉంటే, నాయకత్వ పటిమ ఉంటే ఎందుకు కేసీఆర్ ను ఎమ్మెల్యేలు విడిచిపెడుతారని హస్తం నేతలు అడుగుతున్నారు. చెప్పాలంటే కేసీఆర్ డైలాగులన్నీ ఆయనకే రివర్స్ అయ్యాయి. నిజానికి గులాబీ పార్టీ నుంచి ఇప్పటికి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. అందులో బీఆర్ఎస్ నుంచి గెలిచిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు.. హస్తం పార్టీలో మొదట జాయిన్ అయ్యారు. వారిపై అనర్హత వేటు వేయాలంటూ ఃఖీూ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితో పాటు దానం నాగేందర్‌పై వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ వేశారుఅయితే ఈ అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ కార్యాలయంలో లేట్ అవుతుండడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబర్ 9న దీన్ని విచారించిన హైకోర్టు సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూల్ ఖరారు చేయాలని తీర్పు ఇచ్చారు. సో అప్పుడు గులాబీ నేతల సంబరం ఒక్కటికాదు. ఇక అయిపోయింది.. స్పీకర్ నిర్ణయం తీసుకోవడమే తరువాయి. బైపోల్స్ వచ్చేస్తాయ్.. ఇక గెలిచేస్తాం.. తడాఖా చూపుతాం.. ఆ ఊహలకు అడ్డే లేకుండా పోయింది. అయితే కలలన్నీ నిజం కావు కదా. తాజాగా హైకోర్ట్ డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో ఆ కలలన్నీ కరిగిపోయాయిసింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ కు వెళ్లారు. వాటిపై ఇటీవలే వాదనలు ముగియగా.. హైకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూల్ ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలన్నది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ రెండు వేర్వేరు స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న సంస్థలు. ఎవరి పరిధి వారిదే. అందుకే స్పీకర్ కు కోర్టులు ఆదేశాలు ఇవ్వవుచట్టప్రకారం, చట్టానికి లోబడి నిర్ణయాలు తీసుకోవాలని సూచనలు మాత్రమే చేస్తాయి. సో ఇక్కడ జరిగింది చాలా క్లియర్ కట్ మ్యాటర్. టెన్త్ షెడ్యూల్ ప్రకారం స్పీకర్ ఫలానా టైంలోపల నిర్ణయం తీసుకోవాలన్న రూల్ లేదు. ఎందుకంటే వారు పార్టీ ఎందుకు మారారు.. అసలు మారారా లేదా.. మారితే ఎందుకు మారారు. ఏం ఇబ్బంది వచ్చింది.. టెక్నికల్ గా, చట్టపరంగా అన్ని అంశాలను బేరీజు వేసుకుని స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.గులాబీ నేతలు అనుకున్నట్లు రాత్రికి రాత్రి తీసుకోవడానికి వీలు పడదు. సో ఇప్పుడు అసలు మ్యాటర్ ఏంటంటే.. గతంలో ఎమ్మెల్యేలను ఆకర్షించినప్పుడు, ఎల్పీలను విలీనం చేసుకున్నప్పుడు గుర్తుకు రాని అన్యాయం.. ఇప్పుడే గుర్తుకు రావడం అసలు పాయింట్. అప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా ఇప్పుడు వేగంగా నిర్ణయాలు తీసుకోవాలనడం మరో పాయింట్. ఇదంతా చూస్తున్న వారు నీవు నేర్పిన విద్యయే.. అన్న పాత పద్యాన్ని గుర్తుకు తెచ్చుకుంటున్నారు. సింపుల్ మ్యాటర్.

## జాతీయ కరాటే పోటీల్లో మంథని జపాన్ హిటోరియో కరాటే విద్యార్థుల ప్రతిభ

## -అభినందించిన సినీ హీరో సుమన్

మంథని , నవంబర్ 23: జాతీయ కరాటే పోటీల్లో మంథని జపాన్ హిటోరియో కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందగా సినీ హీరో సుమన్ వారిని అభినందించారు.

కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో సినీ నటుడు కృష్ణంరాజు స్మారకార్థం నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య కాయ్ రిఫరీ కమిషన్ ఆధ్వర్యంలో జపాన్ షీటర్ యు కరాటే అకాడమీ విద్యార్థులు సబ్ జూనియర్స్ కథ మరియు కుమితి విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు వెండి కాంస్య పథకాలు సాధించారు.

బంగారు పథకాలను తులసి గారి సాయి సహస్ర, వి అతిధి,అట్టెం రాఘవ లు

వెండి పతకాలను జడగాల మనస్విని,

కాంస్య పథకాలను సుంకరి లక్ష్మి ప్రియ, ఐలి సౌమ్యత్య, గంధం లక్ష్మి ప్రసన్న, అట్టెం రక్షిత్ రానా, బండారి మణికంఠ,బెజ్జంకి అక్షయ్ కీర్తన్, పోగుల శివసాకేత్, మారేడు కొండ రిషి, సుంకరి భరద్వాజ్ లు పథకాలు సాధించారు.

పథకాలు సాధించిన విద్యార్థులను సినీ హీరో సుమన్ తల్వార్, జపాన్ సితోరియో కరాటే జాతీయ ఉపాధ్యక్షులు పి పాపయ్య, కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, కాయ్ రాష్ట్ర అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి నరేందర్, కోశాధికారి సాయికుమార్,గౌరు రాజిరెడ్డి,ప్రసన్న సంపత్,ఇన్స్ట్రక్టర్స్ కావేటి శివ గణేష్, నాగలి రాకేష్,జడగాల శివాని, మెట్టు హాసిని లు అభినందించారు.

## రోడ్లపై సమగ్ర సర్వే ఫారాలు

మెదక్, నవంబర్ 23, తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. ఈ సర్వేలో భాగంగా.. అధికారులు ఇళ్లకు వచ్చి వివరాలు సేకరిస్తున్నారు. ఆధార్, ఫోన్ నంబర్లు నమోదు చేసుకుంటున్నారు. ఇంకా కీలకమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. అలాంటి సర్వే పేపర్లు ఇప్పుడు నడిరోడ్డుపై దర్శనమిస్తున్నాయి. ఖాళీ పేపర్లు కాకుండా వివరాలు సేకరించిన పేపర్లు రోడ్డుపై పడి ఉండటం ఇప్పుడు సంచలనంగా మారింది. దీనిపై మాజీమంత్రి హరీష్ రావు ఘాటుగా స్పందించారు.'నాడు నడిరోడ్డు ఎక్కిన ప్రజాపాలన దరఖాస్తులు.. నేడు మళ్ళీ నడి రోడ్డుపై ఇంటింటి కుటుంబ సర్వే పత్రాలు.. ప్రజల వివరాల సేకరణ పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదీ మరో నిదర్శనం. రోడ్లపై తెలంగాణ ప్రజల బతుకు వివరాలను బట్టబయలు చేయడమేనా మీ సర్వే లక్ష్యం?' అని హరీష్ రావు ప్రశ్నించారు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వచ్చిన వివరాల భద్రత డొల్ల అని స్పష్టమవుతున్నది. సైబర్ మోసగాళ్ల చేతికి ఈ వివరాలు చిక్కితే ప్రజల పరిస్థితి ఏమిటి? ప్రజల గోప్యతా హక్కుకు భంగం కలిగించేలా ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటన పట్ల సీరియస్ గా స్పందించాలని, ప్రజల వివరాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని హరీష్ ట్వీట్ చేశారు.నవంబర్ 6న సర్వే ప్రక్రియ మొదలైంది. 9వ తేదీ నుంచి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించారు. ఈ సర్వేలో భాగంగా ప్రభుత్వం కేటాయించిన ఎన్యూమరేటర్లు ఆయా ప్రాంతాల్లోని ఇంటింటికీ వెళ్తూ వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజలు సర్వేకు పూర్తిగా సహకరిస్తుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం అభ్యంతరాలు, ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు.పలుచోట్ల ఎన్యూమరేటర్లు అడిగిన వివరాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వంపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. తమ వ్యక్తిగత వివరాలను ప్రభుత్వానికి ఎందుకివ్వాలంటూ ఎన్యూమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ప్రజల నుంచి మిశ్రమ స్పందన వస్తుంటే.. ఈ కుటుంబ సర్వేపై సోషల్ మీడియాలో పలు ప్రచారాలు జరుగుతూ.. జనాలను అయోమయానికి గురి చేస్తున్నాయికుటుంబ సర్వేలో భాగంగా బ్యాంక్ ఖాతా వివరాలు అడగటంపై వస్తున్న విమర్శలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు.

## సినిమా



# నేను.. అసలు లేను



అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి' చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మిస్తున్నారు. డిసెంబర్ 20న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో శుక్రవారం సంగీత దర్శకుడు తమన్ ఈ సినిమాలోని 'అదే నేను.. అసలు లేను..' సాంగ్‌ని లాంచ్ చేశారు. ఈ పాటలో అల్లరి నరేష్, అమృత అయ్యర్ మధ్య బాండింగ్‌ని అందంగా ప్రజెంట్ చేసే మెలోడీగా మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ చంద్రశేఖర్ కంపోజ్ చేశారు. అమృత అయ్యర్‌తో చేసే సోల్‌ఫుల్ జర్నీతో రగ్గడ్‌గా ఉండే అల్లరి నరేష్ క్యారెక్టర్‌లో వచ్చే మార్పును సాంగ్‌లో చాలా బ్యూటీఫుల్‌గా ప్రజెంట్ చేశారు. కృష్ణకాంత్ లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషనల్ జర్నీని పొయిటిక్‌గా ప్రజెంట్ చేశాయి. ఎస్‌పి చరణ్, రమ్య బెహరా ప్లజెంట్ వాయిస్ మెలోడీని బ్యూటీఫుల్‌గా కంప్లీట్ చేసింది అని చిత్ర యూనిట్ పేర్కొంది. రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు, దర్శకత్వం %-% సుబ్బు మంగదేవి, నిర్మాతలు %-% రాజేష్ దండా, బాలాజీ గుత్తా, స్క్రీన్ ప్లే: విప్పర్తి మధు, అడిషినల్ స్క్రీన్ ప్లే: విశ్వనేత్ర, సంగీతం- విశాల్ చంద్రశేఖర్, డీవోపీ- రిచర్డ్ ఎం.నాథన్, ఎడిటింగ్- ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్- బ్రహ్మ కడలి.

# "హరికథ" ట్రైలర్ విడుదల




సరికొత్త కంటెంట్ ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్ కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ "హరికథ" అనే మరో సరికొత్త వెబ్ సిరీస్ ను తీసుకొస్తోంది. హాట్ స్టార్ స్పెషల్స్ గా ఈ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. మ్యాగీ "హరికథ" సిరీస్ కు దర్శకత్వం వహిస్తున్నారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డిసెంబర్ 13 నుంచి "హరికథ" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ రోజు "హరికథ" సిరీస్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ధర్మం నశించి, అధర్మం పెరిగినప్పుడు తాను మళ్లీ పుడతానని, ధర్మాన్ని స్థాపిస్తానని శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పినట్లు..పరశురాముడు, నరసింహుడు, వామనమూర్తి..ఇలా శ్రీవిష్ణు అవతారాల రూపంలో ఊరిలో నేరస్తులను శిక్షిస్తుంటాడో అపరిచిత వ్యక్తి. ఆ వ్యక్తి ఎవరు ?, ఈ హత్యలు ఎందుకు చేస్తున్నాడు? అనే కోణంలో పోలీసుల ఇన్వెస్టిగేషన్ మొదలవుతుంది. ఈ విచారణలో పోలీస్ ఆఫీసర్ కు ఎదురైన ఘటనలు ఏంటి? అనేది ఆసక్తికరంగా ట్రైలర్ లో చూపించారు. నాటకాల్లో దేవుడి పాత్రలు పోషించే నటుడిగా రాజేంద్రప్రసాద్ కనిపించగా..పోలీస్ ఆఫీసర్ గా శ్రీరామ్ నటించారు. మైథాలజీ టచ్ తో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ గా సాగిన "హరికథ" ట్రైలర్ ఆకట్టుకుంటోంది.

# బాయ్ ఫ్రెండ్‌తో కీర్తి సురేష్ పెళ్లి ఫిక్స్



కీర్తి సురేష్.. ఈ మలయాళ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకమైన పరిచయాలు అవసరం లేదు. చైల్ ఆర్టిస్ట్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన ఈ బ్యూటీ.. 'గీతాంజలి' అనే మలయాళ చిత్రంతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో వచ్చిన 'నేను శైలజ'తో టాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది కీర్తి సురేష్. తొలి చిత్రంతోనే తన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను ఆకర్షించిన ఆమె 'మహానటి' మూవీతో మంచి పాపులారిటీని సంపాదించుకుంది. ఈ చిత్రంలో అలనాటి నటి సావిత్రిగా అద్భుతమైన నటనను కనబరిచి భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. అయితే తాజాగా కీర్తి సురేష్ వచ్చే నెలలో తన బాయ్ ఫ్రెండ్ ఆంటోనిని గోవాలో వివాహం చేసుకోబోతున్నట్లు పలు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ వార్తలపై తాజాగా కీర్తి సురేష్ తండ్రి స్పందించారు. గోవాలోని ఓ పెద్ద రిసార్ట్ లో కీర్తి సురేష్, ఆంటోని ల వివాహం జరగబోతున్నట్లు ఆయన అనౌన్స్ మెంట్ ఇచ్చేశారు. డిసెంబర్ 11 లేదా 12 న కీర్తి సురేష్ పెళ్లి జరగనున్నట్లు సమాచారం.

# సింపుల్‌గా చేయమన్నారు



నాగచైతన్య, శోభితా ధూలిపాళ్ల వివాహం డిసెంబర్ 4న అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగ నుంది. ఇప్పటికే పెళ్లి పనులు వేగంగా సాగు తున్నాయి. ఈ వేడుక గురించి నాగార్జున ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చారు. పెళ్లి చాలా సింపుల్‌గా చేస్తున్నట్లు వెల్లడించారు. నాగచైతన్య- శోభిత పెళ్లికి అన్నపూర్ణ స్టూడియోస్ వేదిక కావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఇది కేవలం స్టూడియో మాత్రమే కాదని.. తమ కుటుంబ వారసత్వంలో ఒక భాగమన్నారు. ఈ స్టూడియోస్ తన నాన్న గారికి ఎంతో ఇష్టమైన ప్రదేశం అని చెప్పారు. పెళ్లిని చాలా సింపుల్‌గా చేయాలని చైతూ కోరినట్లు నాగార్జున పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సినీ ప్రముఖులు మొత్తం 300 మందిని మాత్రమే ఈ వివాహ వేడుకకు ఆహ్వా నించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. స్టూడియోలో ఏర్పాటు చేసిన అందమైన సెట్‌లో చై-శోభిత ఒక్కటి కాబోతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పెళ్లి పనులు కూడా వారిద్దరే దగ్గరుండి చూసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే సంప్రదాయ తెలుగు పద్ధతిలో పెళ్లి చేస్తున్నట్లు వివరించారు. పెళ్లి తర్వాత రిసెప్షన్‌కు సంబంధించిన వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని నాగార్జున స్పష్టం చేశారు.


# 'ఎర్రచీర' రిలీజ్‌కి రెడీ



బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాలయ ఎంటర్టైన్మెంట్స్, శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'ఎర్రచీర ది బిగినింగ్'. రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. డిసెంబర్ 20న తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో రిలీజ్‌కు రెడీ అవుతోంది. శుక్రవారం ఈ సినిమా నుంచి 'తొలి.. తొలి ముద్దు' సాంగ్ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్శక, నిర్మాత సుమన్ బాబు మాట్లాడుతూ, 'హర్రర్, మదర్ సెంటిమెంట్, యాక్షన్‌తో ఈ సినిమా ఉంటుంది. ఇలాంటి సీరియస్ సబ్జెక్ట్‌లో ఒక మంచి రొమాంటిక్ సాంగ్ రూపొందించాలని అనుకున్నాం. భార్యా భర్తల మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ ఇది. ముద్దు అనే పదంతో పాట ఉండాలని అనుకున్నాం. మా ఆలోచనకు తగినట్లే జయసూర్య మంచి లిరిక్స్ ఇచ్చారు. అలాగే ప్రమోద్ ఆకట్టుకునేలా కంపోజ్ చేశారు. ఈ పాటలో సెట్ వర్క్ ఆకర్షణగా నిలుస్తుంది. 3 రోజులు ఈ పాట చిత్రీకరించాం. మేము అనుకున్నట్లే బాగా వచ్చింది. డిసెంబ్ 15వ తేదీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తాం. ఈ సాంగ్‌పై రీల్స్, షార్ట్స్ చేసి మాకు పంపిస్తే ది బెస్ట్ అనిపించిన వాటికి ఫస్ట్‌ప్రైజ్‌గా లక్ష రూపాయలు, సెకండ్ ప్రైజ్ యాభై వేలు, థర్డ్ ప్రైజ్ పాతిక వేలు బహుమతిగా అందిస్తాం' అని అన్నారు.

# మహాదేవ శాస్త్రిగా మోహన్‌బాబు

విష్ణు మంచు భారీ స్థాయిలో నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కన్నప్ప' అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం మోహన్ బాబు 50 ఏళ్ల నట ప్రస్థానంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ఈ సినిమా నుంచి ఆయన లుక్‌ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో మహాదేవ శాస్త్రిగా గంభీరమైన లుక్‌తో ఉన్న మోహన్‌బాబు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన పోస్టర్స్, టీజర్ మూవీపై అంచనాలు పెంచగా, తాజాగా రిలీజైన మోహన్ బాబు పోస్టర్ మరింత బజ్ క్రియేట్ చేసింది. సినిమాలో ఈ క్యారెక్టర్ ఏ రేంజ్‌లో ఉండనుందా? అనే క్యూరియాసిటీ నెలకొల్పింది. కన్నప్ప ఏ తరానికి అయినా కొత్తగానే ఉంటుందని, భక్తి భావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించబోతున్నామని మేకర్స్ చెప్పారు. ఈ సినిమాతో మోహన్ బాబు మనవడు, మంచు విష్ణు తనయుడు అవ్రామ్ సినీ రంగ ప్రవేశం చేస్తుండటం విశేషం. ఓ వైపు షూటింగ్ చేస్తూనే, మరోవైపు ఈ సినిమాపై బజ్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయ్యారు మేకర్స్. మోహన్ బాబు నటిస్తూ, నిర్మిస్తున్న ఈ సినిమా టాలీవుడ్‌లో ఓ మైలురాయి అవుతుంది అని చిత్ర బృందం తెలిపింది. 'ఈ సినిమాలో 'కన్నప్ప'గా మంచు విష్ణు నటిస్తున్నాడు. ప్రభాస్, మోహన్‌లాల్, అక్షరుకుమార్, శరత్‌కుమార్, కాజల్ అగర్వాల్ భిన్న పాత్రలు పోషిస్తున్నారు. వీరి పాత్రలు, వాటి తీరు తెన్నులు ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేస్తాయి. మేం ఏ లక్ష్యంతో అయితే వీరిని ఈ సినిమా కోసం తీసుకున్నామో, అది ప్రేక్షకులకు బాగా రీచ్ అయ్యేందుకు వీరి పాత్రలు బాగా దోహదం చేస్తాయి. మహాభక్తుడు 'కన్నప్ప' గురించి నేటి తరానికి బాగా అర్థమయ్యేలా, అత్యంత రసవత్తరంగా ఆద్యంతం ఉండేలా దర్శకుడు ముకేష్ కుమార్‌సింగ్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో నేను మహాదేవ శాస్త్రిగా ఓ కీలక పాత్రలో ప్రేక్షకులకు కనిపించ నున్నాను. నా పాత్ర అందర్నీ అలరిస్తుంది'.



# యుద్ధ ప్రాతిపదికన భూగర్భ సంపుల నిర్మాణం పూర్తి చేయాలి : రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్



**సెక్రటేరియట్ ప్రజాబలం ప్రతినిధి: సెక్రటేరియట్ 23,** నవంబర్ 2024:గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్మాణంలో ఉన్న భూగర్భ సంపులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలనీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ గ్రేటర్ మహా నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు.

శనివారం ఖైరతాబాద్ జోన్ పరిధి రాజ్‌భవన్ రోడ్డులోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్ ప్రవేశ మార్గంలో భూగర్భ సంపు (రెయిన్ వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్) నిర్మాణ పనుల పురోగతిని ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ HMDA,జల మండలి, GHM అధికారులతో క్షేత్రస్థాయిలో కలిసి పరిశీలించారు.

అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా నిర్మిస్తున్న భూగర్భ సంపు నిర్మాణ పనులను పరిశీలించారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 10 నుంచి 40 లక్షల లీటర్ల సామర్థ్యంతో ప్రయోగాత్మకంగా 12 చోట్ల భూగర్భ సంపుల నిర్మాణ పనులను చేపట్టామని , వీటిలో 4 పూర్తి అయ్యాయని జీహెచ్?ఎంసీ అధికారులు ముఖ్య కార్యదర్శికి వివరించారు. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు.

వర్షపు నీటిని ఒడిసి పట్టడం తద్వారా రోడ్లపై నీరు నిల్వకుండా చూడడం, ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేసేందుకు నిర్మిస్తున్న భూగర్భ సంపులను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

నిర్మాణంలో ఉన్న భూగర్భ సంపులను త్వరితగతిన పూర్తి జీహెచ్?ఎంసీ అధికారులను ఆదేశించారు.

ట్యాంక్‌బండ్ పరిసరాలను అందంగా ముస్తాబు చేయాలి

"ప్రజాపాలన - ప్రజా విజయోత్సవం" పేరుతో రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ట్యాంక్‌బండ్, సెక్రటేరియట్, నెక్లెస్‌రోడ్ పరిసరాల్లో విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృష్ట్యా ఈ ప్రాంతాలను అనుసంధానం చేసే ప్రధాన మార్గాలను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలనీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ అధికారులను ఆదేశించారు.

శనివారం HMDA,జల మండలి, GHMC అధికారులతో కలిసి నెక్లెస్ రోడ్డు, ట్యాంక్ బండ్, అసెంబ్లీ, సచివాలయం, సంజీవయ్య పార్క్ రోడ్డు మార్గాలను ముఖ్య కార్యదర్శి పరిశీలించారు .

నగరంలో "ప్రజాపాలన – ప్రజా విజయోత్సవం" వేడుకల విజయవంతం కు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ వేడుకలను తిలకించేందుకు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు.

అవసరమైన చోట కొత్తగా తారు వేయడం, మరమ్మత్తులు చేపట్టడం, మార్కింగ్, సంకేత సూచిల బోర్డుల ను ఏర్పాటు చేయాలన్నారు. రహదారి వెంబడి ఉండే ఇనుప గ్రిల్ లకు కలర్ వేయించేయాలన్నారు.

ట్యాంక్‌బండ్, సెక్రటేరియట్, నెక్లెస్‌రోడ్ డివైడర్ లు, కూడళ్లను అందంగా ముస్తాబు చేయాలన్నారు. నెక్లెస్‌రోడ్, ట్యాంక్‌బండ్, సెక్రటేరియట్ ప్రధాన మార్గాలకు ఇరువైపులా మిరుమిట్లు గొలిపేలా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఏమైనా అభివృద్ధి పనులు ఈ ప్రాంతాల్లో పెండింగ్ ఉంటే వేగిరం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు.

ఐచీశీఅవగక్షేత్ర పరిశీలన లో ముఖ్య కార్యదర్శి వెంటHMDA కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, వాటర్ వర్క్స్ ఎం డి అశోక్ రెడ్డి, జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి ప్రియాంక, ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు ఉన్నారు.

# ఆర్.ఎం.సీ ప్లాంట్ మూసివేయాలని డిమాండ్




**రాజేంద్రనగర్ ప్రజా బలం ప్రతినిధి 23 నవంబర్ 2024** రాజేంద్రనగర్ అసెంబ్లీ అంతర్ భాగంగా ఉన్న గండిపేట మండలం లోని మణికొండ, నార్సింగి మునిసిపల్ కౌన్సిల్ పరిధి మై హోమ్ అవతార్, హాల్‌మార్క్ విసినియా అపార్ట్మెంట్ లలో నివసించే 15 వేల మంది నివాసితులు గత మూడు సంవత్సరాలుగా ఆర్.ఎం.సీ ప్లాంట్ కారణంగా విపరీతమైన దుమ్ము, శబ్ద కాలుష్యం సమస్యలతొ అష్ట కష్టాలు పడుతూ పొల్యూషన్ బోర్డు (పీ.సీ.బీ) అధికారులకు అనేక సార్లు వ్రాత పూర్వక ఫిర్యాదులు ఇచ్చినను, ప్లాంట్‌కు సంబంధించిన లారీలు రద్దీగా తిరగడం వల్ల మైహోమ్ జంక్షన్ నుంచి హనుమాన్ ఆలయం వరకు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని రహదారి పూర్తిగా ధ్వంసమైందని మున్సిపల్ అధికారులకు, రాత్రి సమయంలో భరించలేని బ్లాస్టింగ్ చప్పుళ్ల మోతకు నిద్రకు కరువు అవుతున్న నేపథ్యంలో మరియు ప్రమాదకర ప్రాంతంగా మారిందనీ పోలీసు అధికారులకు పిర్యాదులు ఇవ్వడమే కానీ సమస్యకు పరిష్కారం దొరకలేనందు వలన తదుపరి చర్యగా శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది, అందుకు గాను సంఘీభావంగా యువ నాయకుడు కార్తీక్ రెడ్డి, కోదండరామిరెడ్డి, తొకల శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి ఎన్నిక కాబడ్డ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఆర్.ఎం.సీ ప్లాంట్ ను తరలించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు, కార్యక్రమంలో అశేష జనవాహినిగా స్థానిక నివాసులు కుటుంబ సభ్యులతో సహా భవిష్యత్తు తరాల కోసం, కాలుష్య రహిత సమాజం కోసం నిరసన కార్య క్రమంలో పాల్గొన్న స్థానికులు గౌతం, శ్రీకాంత్, జైపాల్ రెడ్డి, గోపాల్ రావు, సుబ్బారెడ్డి, అశోక్, ప్రభాకర్ రెడ్డి, కవిత, రాధిక, మైత్రి, దీపికలతో పాటూ సంఘీభావం తెలుపుతూ కౌన్సిలర్లు పద్మారావు, నవీన్, ధనరాజ్, రూపరెడ్డి, ముత్త%శీ%గి లష్మయ, అందె లక్ష్మణ్ రావు, గుట్టమీధి నరేందర్, సంగం శ్రీకాంత్, ఎర్పుల శ్రీకాంత్, ఉపేంద్రనాథ్ రెడ్డి, యాళల కిరణ్, కీర్తీ లతా, రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి, షేక్ ఆరీఫ్, బబ్లూ, మాల్యాద్రి నాయుడు, బొడ్డు శ్రీధర్, భాను, భాస్కర్, శ్రీనివాస్ చారి, రవి సాగర్, సుమ, రేఖ, బిందు తది తరులు పాల్గొని కార్య క్రమాన్ని జయప్రదం గావించినారు.

# గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించిన. అధికారులు.......



**కొల్చారం మండలం నవంబర్ 23 ( ప్రజాబలం ):–** కొల్చారంగ్రామపంచాయతీలకు ఆదాయ వనరులను పెంపొందించే విధంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు .కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పర్యటనలో భాగంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందించే పోషక పదార్థాల వల్ల కలిగే లాభాలను గురించి పిల్లలతో ముచ్చటించారు గ్రామపంచాయతీ సంబంధించిన రికార్డులను పరిశీలించి, గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక ,వన నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, ఫీల్డ్ అసిస్టెంట్ పోచయ్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులను పెంపొందించే విధంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని గ్రామాలలో ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు .స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ వంశీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైకల్యం లక్ష్యసాధనలో అడ్డు కావద్దు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఏ అంశంలోనూ దివ్యాంగులు నిరుత్సాహ పడవద్దు

## దివ్యాంగుల క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శం

## దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 23 (ప్రజాబలం)** ఖమ్మం వైకల్యం లక్ష్యసాధనలో అడ్డుకావద్దని, ఆత్మస్థైర్యం, పట్టుదలతో ముందుకు వెళ్తూ

వైకల్యం శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు క్రీడా పార్టీలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రతి ఒక్క దివ్యాంగుడిని పలకరిస్తూ, వారికి కరచలనం చేస్తూ, సెల్ఫీ ఫోటోలు దిగుతూ వారి సంతోషంలో పాలు పంచుకున్నారు. దివ్యాంగులను ఉత్సాహపరిచేందుకు క్యారమ్స్ క్రీడా పోటీల్లో కలెక్టర్ సైతం పాల్గొన్నారు ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధ పడతారని కానీ ఆ వైకల్యం మన లక్ష్య సాధనలో అడ్డు కావద్దని తెలిపారు. దివ్యాంగులు ఇతరులకు ఏ విధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారని, వారు క్రీడల్లో చూపిస్తున్న ప్రతిభ, స్ఫూర్తి అందరికీ ఆదర్శమని అన్నారు క్రీడా పోటీలలో దివ్యాంగులు ట్రై సైకిల్, పరుగు, చెస్, క్యారమ్స్, షార్ట్ ఫుట్ ఆటలు ఆడారు. గెలుపొందిన క్రీడాకారులకు క్రీడల్లో పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3న జరిగే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం దివ్యాంగులకు కలెక్టర్ భోజనం వడ్డించారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి జిల్లా క్రీడలు యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు



# వెల్ఫేర్ హాస్టల్ తనిఖీ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 23:**శనివారం కీసర మండలంలోని బిసి ఎస్సి ఎస్టి రెసిడెన్షియల్ వెల్ఫేర్ హాస్టల్ లను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదరపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తనిఖీ చేశారు హాస్టల్లోని వంటశాల స్టోర్ రూమ్ భోజనశాలలను పరిశీలించారు విద్యార్థుల అవసరాలను తీర్చాలని వారి భద్రత పట్ల శ్రద్ధ చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ప్రజాపాలన కళాయాత్ర



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 23:**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన–ప్రజా విజయోత్సవాలు–2024" లో భాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా 'తెలంగాణ సాంస్కృతిక సారథి ' కళాకారుల 2 బృందాలు "ప్రజా పాలన కళాయాత్ర" శనివారం నిర్వహించినారు. ఇందులో భాగంగా శామీర్పేట్ మండలం తూముకుంట మున్సిపాలిటీ శామీర్పేట్, బాబాగూడ, బొమ్మరాసిపేట పరిసర ప్రాంతాలలో మరియు దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట్, బౌరంపేట్, శంబీర్పూర్ లలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై పాటలతో ప్రచారం చేసినారు. ఈ కార్యక్రమాలలో దుండిగల్ మున్సిపల్ కమీషనర్ కే.సత్యనారాయణ, మేనేజర్ సునంద, రాంచందర్, రవీందర్ రెడ్డి, పెంటేష్ తదితరులు పాల్గొన్నారు.


## నేటి యాదవ బంధుమిత్రుల వన సమారాధన కార్యక్రమంను జయప్రదం చేయండి

### అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 23 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరిగే యాదవ కురుమ బంధు మిత్రుల వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన యాదవ సభ్యుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ మనసు మారధన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమదిగా భావించి విజయవంతం చేయాలని, ప్రకృతిని ఆస్వాదించడమే ప్రధాన ఉద్దేశంగా అన్ని కులాల భోజనాల కార్యక్రమం కార్తీక మాసంలో జరుగుతుందని, పురాణాల ప్రకారం అనాదిగా శ్రీకృష్ణుని ఆదేశానుసారం యాదవులు మొట్టమొదట వనభోజన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, దానిలో భాగంగా ఖమ్మం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో ఈనెల 24న జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం వర్గాలు, పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున జరుగుతుందని తెలిపారు. , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ,అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలబోయిన రమేష్ యాదవ్,గొర్ల యశ్వంత్ యాదవ్, కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ కురుమ మరియు యాదవ సంఘం జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు మరియు జిల్లాలోని యాదవ కులానికి కురుమ కులానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు డాక్టర్లు న్యాయవాదులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జున యాదవ్, చింతల వెంకయ్య యాదవ్, అరిపిన్ని అశోక్ యాదవ్, అర్వలాల కృష్ణ, కేత బోయిన రాంబాబు అర్వసత్యం, అల్లిక బక్కయ్య, అరవ బాబు అరవ గంగయ్య,మరియు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 23 (ప్రజాబలం)** భద్రాచలం భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల



చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు

## సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 23 :** ప్రభుత్వం చేపట్టిన సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ,కుల సర్వే ప్రక్రియలో కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్లో సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్లైన్ పోర్టల్లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని తహశిల్దార్ శ్రీనివాస్రావు దేశ్ పాండే,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ కలిసి సర్వే వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రత్యేక అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించి జిల్లాలోని అన్ని కుటుంబాల వివరాలను నిర్ధిష్ట నమూనాలో పొందుపరిచిన అంశాల ప్రకారం పూర్తి స్థాయిలో సేకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో సేకరించిన సమాచారాన్ని నమోదు చేయడంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఆపరేటర్లు రోజులో వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో చేయాలని, ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా వివరాల నమోదులో శ్రద్ధ వహించాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు,వంటశాల, మూత్రశాలలు, పరిసరాలు,రిజిస్టర్లు, ఆహార సామాగ్రి నిల్వలు, భోజన నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సామాగ్రిని వినియోగించాలని తెలిపారు.వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా,ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,కార్యచరణ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు.తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యతపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి విషయాలలో వారి సామర్థ్యాన్ని పరీక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమానికి శ్రీకారం

- గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి.
- సమగ్ర కులగణన సర్వేను ప్రజలందరు ఉపయోగించుకోవాలి.
- గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అందజేస్త.
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు నేరుగా లబ్దిదారుల ఇంటికి పంపిణీ.

కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**వీణవంక ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 23** గ్రామ సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దాంట్లో భాగంగానే మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది లక్షల 20వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.పేద ప్రజలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు,ప్రజలకు భరోసానిస్తూ గ్రామంలోని ప్రధాన సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అలాగే సమగ్ర కులగనన ద్వారా రాబోయే కాలంలో ప్రజలకు మరిన్ని మంచి కార్యక్రమాలు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని,ఈ సర్వే పట్ల అవగాహన లేని వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దీనిపై ఎలాంటి ఆందోళన చెదవలసిన అవసరం లేదని అన్నారు.వీణవంక మండలానికి సంబందించి ఇప్పటికే 78 లక్షల అభివృద్ధి నిధులు మంజూరుచేశామని,దానికి సంబందించి ప్రొసీడింగ్స్ కూడా వచ్చాయని రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హనుమాన్ మందిరం షెడ్ నిర్మాణం కోసం 1 క్వింటాల్ రాడు అందించిన మాజీ ఎంపీటీసీ మోటపలుకుల గట్టయ్య






కొర్విచెల్మ గ్రామంలోని హనుమాన్ మందిరం షెడ్ నిర్మాణం కోసం 1 క్వింటాల్ రాడు అందించిన మాజీ ఎంపీటీసీ మోటపలుకుల గట్టయ్య శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొర్విచెల్మ గ్రామంలో హనుమాన్ మందిరం పక్కనున్న నూతన షెడ్ కొరకు హనుమాన్ భక్తులు నా దృష్టికి తీసుకోవడంతో నా వంతుగా హనుమాన్ మందిర షెడ్ కోసం 1 క్వింటాల్ రాడు అందించిన జరిగింది,ఇంకా ఎవరైనా ఉంటే ఆర్థిక సాయం అందించాలని తెలిపారు. అందించినందుకు గాను వారికి హనుమాన్ భక్త మండలి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అబాది జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు




**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి నవంబరు 23**మల్లారెడ్డి విశ్వవిద్యాలయం (వ్యవసాయ విద్యార్థులు) 3 నెలల రూరల్ అవేర్నెస్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రామ్ (ఆర్.ఎ.డబ్లు.ఈ.పి) లో భాగంగా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) అశోక్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అబాది జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్థిరమైన నీటి నిర్వహణ కోసం దాని ప్రాముఖ్యతను, వర్షపు నీటి సేకరణ వర్షపు నీటి సేకరణ యొక్క నిర్వచనం, పద్ధతులు, ప్రయోజనాల గురించి విద్యార్థులతో చర్చలు, వీడియో ప్రదర్శనతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. నీటిని సంరక్షించడం వర్షపు నీటిని నిల్వ చేసే ఆచరణాత్మకతను ప్రధాన అంశంగా అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించేలా విద్యార్థులను ప్రేరేపించడం నీటి కొరత గురించి ప్రస్తావించడం లక్ష్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో అవగాహన పెంచడానికి బాధ్యతాయుతమైన నీటి వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఇది ఉపయోగపడుతుందని, చార్ట్ ద్వారా ప్రాతినిధ్యం వహించడం ద్వారా పోషకాహార లక్షణాలతో పాటు విద్య, సంస్కృతి, విలువల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు ఏం.వాసవి, వై.ప్రవలిక,కె. మౌనిక,కె. నవ్య, ఎ.నిషిత,ఏం.పావని,ఎస్.ప్రగతి,కె.సాత్విక, ఆబాది జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

## ఏనుగు మృతి

తిరుపతి తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట పంచాయతీ పరిధిలోని మామిడి తోటలో ఓ ఏనుగు అనుమానాస్పదంగా మృతి చెందింది. మామిడి తోట యజమాని ఏనుగు మృతిపై భాకరాపేట అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు ఏనుగు మృతికి గల కారణాలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులు వచ్చి పరిశీలన జరిపారు. గత కొద్ది రోజులుగా చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం మండలాల్లో సుమారు 17 ఏనుగుల గుంపు సంచరిస్తున్నట్లు తెలిపారు. మృతి చెందింది మగ ఏనుగని వయసు సుమారు పది సంవత్సరాలు ఉంటుందన్నారు. ఏనుగు మృతికి కారణాలపై అన్వేషిస్తున్నట్లు తెలిపారు.

## పోలీస్ కమీషనరేట్ లో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ ప్రాక్టిస్

## శాంతిభద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం.



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 22 :** అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు,(144) 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి,అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో ఎఆర్ ఎసిపి సుందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని,పెద్దపల్లి సబ్ డివిజన్ సివిల్, ఎఆర్ పోలీసులకు పరేడ్ గ్రౌండ్ లో బెల్లంపల్లి ఆర్ఐ అడ్మిన్ వామన మూర్తి ఆధ్వర్యంలో బెల్లంపల్లి, మంచిర్యాల,జైపూర్ సబ్ డివిజన్ సివిల్, ఎఆర్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు.

ప్రజల,ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి ఏసీపీ వివరించారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం,ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ఐ దామోదర్, మల్లేశం,సంపత్ లు అర్మడ్ సిబ్బంది డెమో ప్రదర్శన చేపించి తరువాత గోదావరిఖని,పెద్దపల్లి సబ్ డివిజన్ సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు,గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు,గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం,సంపత్, గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్సై లు, పెద్దపల్లి సబ్ డివిజన్ ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు అనిల్, పోచలింగం,ఏ ఆర్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ కు రాష్ట్ర డిజిపి ప్రశంసలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 23 (ప్రజాబలం)** తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ చేతుల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ ప్రశంసా పత్రాన్ని, ప్రత్యేక రివార్డును శనివారం అందుకున్నారు. సమాజానికి సవాల్ గా మారుతున్న మాదకద్రవ్యాల రవాణా, వినియోగం వంటి మత్తుపదార్థాల నియంత్రణకు ఎస్సై రాణా ప్రతాప్ తన వంతు బాధ్యతగా కృషి చేశారు. ఇందులో భాగంగానే ఓ గంజాయి పట్టివేత కేసులో నేరస్తులకు 20 ఏళ్ల జైలు శిక్ష పడే విధంగా ఆయన కేసును సమర్థవంతంగా విచారణ చేపట్టారు. ఈ సమర్థతను గుర్తించిన రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు హైదరాబాద్ లక్డికాపూల్ లోని డీజీపీ కార్యాలయంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఎస్సై రాణా ప్రతాప్ ను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ ఐపీఎస్, స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో సందీప్ శాండిల్య ఐపీఎస్, ప్రాసిక్యూషన్ డైరెక్టర్ జయంతి పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల నుంచి విధి నిర్వహణలో సమర్థతను చాటుకుని ప్రశంసలు అందుకున్న ఎస్సై రాణా ప్రతాప్ ను పలువురు ప్రముఖులు అభినందించారు

## కేజీబీవి విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** నిర్మల్ జిల్లా మామడ మండల కేజీబీవి పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె సందర్శించారు. ముందుగా తరగతి గదులు,వంట గది, మరుగుదొడ్లు,స్నానపు గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కేజీబీవి ప్రత్యేక అధికారి, మండల ఎంపిడిఓ లకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వాడాలన్నారు. విద్యార్థులందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు మాత్రమే అందించాలని తెలిపారు.వసతి గృహాలలో త్రాగునీరు, వంటగది,స్నానపు గదులు, మరుగుదొడ్లు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తొలగించాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు,ఎంపీడీవో సుశీల్ రెడ్డి,కేజీబీవి కోఆర్డినేటర్ సలోని, ప్రత్యేకాధికారి జ్యోతి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ జిల్లాలో మత్తు పదార్థాల తనిఖీకి జాగిలాల వినియోగం:జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల



శనివారం సాయంత్రం నిర్మల్ పట్టణం లో గల వైఎస్ఆర్ కాలనీ లో పోలీస్ జగిలాలతో జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో డిఎస్పీ గంగా రెడ్డి నేతృత్వంలోని నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ టీం విస్తృత తనిఖీలు చేపట్టటం జరిగింది. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు చేపడుతూ,మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు.

గంజాయి మరియు డ్రగ్స్ సేవించే మరియు రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో ఈ కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ తో పాటు,అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించిన, సాగు చేసిన, సేవించిన,రవాణా చేసిన వారి సమాచారం తెలపాలని, ఈ తనిఖీల్లో ఇస్పెక్టర్లు ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్,రామ కృష్ణ, ఎస్ఐ లు లింబాద్రి, రవి కుమార్ మరియు జిల్లా డాగ్ స్క్వాడ్ టీం తదితరులు పాల్గొన్నారు

## నూజివీడు "శ్రీ అన్నపూర్ణ" తో రైతుకు అధిక లాభం ఆర్ ఎం శ్రీకాంత్ రెడ్డి.



ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ నవంబర్ 23: నూజివీడు "శ్రీ అన్నపూర్ణ-7373" వరి పంట వేయడంతో రైతులకు అధిక లాభం వస్తుందని ఆర్ ఎం శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో నూజివీడు అధ్వర్యంలో బొప్పు బాపన్న వరి పంట పై మేగా క్షేత్ర ప్రదర్శన కు ముఖ్య అతిథి గా బలగం ఫేమ్ దుగ్గంటి కొమరమ్మ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా నూజివీడు కంపెనీ ఆర్ ఎం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... రైతులందరూ నూజివీడు వారి "శ్రీ అన్నపూర్ణ-7373" వరి విత్తనాలు వాడడం వల్ల రైతులకు అధిక లాభం జరుగుతుందని అన్నారు.నూజివీడు వరి విత్తనాలు రైతులు కోసం తయారు చేయబట్టి 50 సంవత్సరాలు గడిచిందన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రతి విత్తనాలను తయారుచేయడం జరుగుతుందని అన్నారు.నూజివీడు విత్తనాలు గాలికి కింద పడకుండా గట్టిగా ఉంటాయన్నారు. ఈ విత్తనాలను వాడడంతో రైతుకు అధిక దిగుబడి వస్తుందని అన్నారు. అంతేకాకుండా "శ్రీ అన్నపూర్ణ" అనే వరి రకం పెద్ద గోలుసుతో 140 రోజుల కాలంలో పంట చేతికి వస్తుందని " శ్రీ అన్నపూర్ణ-7373" అనే సూపర్ ఫైన్ సన్న రకం వరి విత్తనాలు లో అందుబాటులో ఉంటుందన్నారు. నూజివీడు శ్రీ అన్నపూర్ణ తో సాగు ఖర్చు కూడా తగ్గుతుందని రైతులకు సవివరంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నూజివీడు ఏఎస్ఎమ్ రాజ బాబు, ఎండీఓ వేణుగోపాల్,ఎమ్ఓ రాజేశ్ రెడ్డి,ఎండీఓ శిరీష్ డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ నుండి తన గ్రామానికి తన వంతుగా గుడి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం జూజురి అశోక్ కుమార్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 23 :** కొర్విచెల్మ గ్రామంలో తన గ్రామ అభివృద్ధిలో భాగంగా నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ తల్లి,హనుమాన్ షెడ్ కొరకు తన వంతుగా జుజురి అశోక్ కుమార్ ఆర్థిక సహాయం అందించారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో ఈ మధ్యకాలంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం 10,016/-రూపాయలు మరియు స్థానిక హనుమాన్ మందిరం వద్ద నూతన షెడ్ కొరకు 5,016/- తన వంతుగా ఆర్థిక సాయం అందించిన జూజురి అశోక్ కుమార్ తండ్రి బాపు గ్రామం కొర్విచెల్మ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ సహాయం అందించినందుకు తను వంతుగా భగవంతుడు ఇచ్చిన దాంట్లో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో మాత్రమే చేస్తున్నాను అని తెలిపారు,నాతో పాటు మిగతావారు కూడా ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు.ఈ సహాయం అందించినందుకు గౌడ సంఘం సభ్యులు, హనుమాన్ మందిర్ భక్తులు,మిత్రులు గ్రామ ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు,

## కవ్వాల్ పరిధిలో గ్రామాల తరలింపు

అదిలాబాద్, నవంబర్ 23 కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని గ్రామాల తరలింపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ అంశంపై మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు.అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులపై మంత్రి కొండా సురేఖ సుదీర్ఘ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కీలక సూచనలు చేశారు. ప్రజలకు ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని కల్పిస్తూ.. పునరావాస చర్యలు విజయవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వులు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో ప్రత్యేకతను చేకూర్చాయని అభిప్రాయపడ్డారు.పెరుగుతున్న పులుల ఆహార లభ్యతకు అనుగుణంగా.. జింకల సంఖ్యను పెంచే దిశగా అటవీశాఖ చేపడుతున్న చర్యలపై మంత్రి సురేఖ హర్షం వ్యక్తం చేశారు. అక్కమహాదేవి గుహలకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా భూ, జలమార్గాల్లో యాత్రా సౌకర్యం కల్పించేందుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. నల్లమల అటవీప్రాంతంలో సలేశ్వరం జాతరను భవిష్యత్తులో అటవీశాఖ చేపట్టనున్న సర్క్యూట్‌లలో చేర్చే దిశగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని నాలుగు గ్రామాలను పునారావ కేంద్రాలకు తరలిస్తున్నట్లుగా అటవీ అధికారులు మంత్రి వివరించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయిస్తున్నట్లు చెప్పారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని మన్ననూర్, మద్దిమడుగు, సోమశిల – దోమలపెంట ఎకో టూరిజం సర్క్యూట్లలో.. ప్రస్తుతం పర్యాటక సేవలు అందిస్తున్నట్లు మంత్రి సురేఖకు వివరించారు.సోమశిల, అమరగిరి ఎకో టూరిజం సర్క్యూట్, దోమలపెంట– శ్రీశైలం ఎకో టూరిజం సర్క్యూట్‌లను రాబోయే రోజుల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. వన్యప్రాణుల దాడుల్లో మరణించే వారికి పరిహారం రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షలకు పెంపుపై చర్చ జరిగింది. వన్యప్రాణుల దాడుల ఘటనల్లో మరణించిన వారికి ఇచ్చే నష్టపరిహారాన్ని.. రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షలకు పెంచే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మొత్తాన్ని రూ. 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. 'స్టేట్ లెవల్ కమిటి ఫర్ మిటిగేటింగ్ హ్యూమన్ యానిమల్ కాంఫ్లిక్ట్'తో పూర్తిస్థాయి చర్చల తర్వాత పరిహారం పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# రైతు సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

**– ప్రతి రైతుకు ప్రభుత్వం ద్వారా అందే సహాయాన్ని వివరిస్తూ గ్రామాలలో బోర్డులు ఏర్పాటు**

**– రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు**



పెద్దపల్లి ప్రతినిధి:ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.

శుక్రవారం రాత్రి మంత్రి శ్రీధర్ బాబు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెద్దపల్లి రైతుల జిల్లా అని , ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయని, ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దని అన్నారు.

సన్న రకం వడ్లకు బోనస్ పడుతుంది అనే అంశం ధాన్యం కొనుగోలు అంశంలో ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్రస్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుం దని, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడు వివరాలతో గ్రామాలలో బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

రైతులకు తెలిసేలా చేయాలని, ప్రతి రోజు సన్న రకం వడ్ల బోనస్ ఎంత వస్తుందో ప్రచారం కల్పించాలని అన్నారు. మనం చేసే కష్టం క్షేత్రస్థాయిలో అందరికీ తెలియజేయాలని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లకు సంబంధం లేకుండా ట్రక్ షీట్ జనరేట్ అయ్యే విధంగా చూడాలని, రైతులకు ఎక్కడ కోతలు విధించడానికి వీలు లేదని మంత్రి తెలిపారు. రైతులను ఎట్టి పరిస్థితులలో దోపిడీకి గురి చేయడానికి ఆస్కారం ఇవ్వవద్దని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో దాదాపు ఇప్పటివరకు 80 శాతం మేరకు దాన్యం నగదు చెల్లించడాన్ని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. జిల్లాలో 51 వేల 827 రైతులకు 372 కోట్ల 59 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. ఫ్యామిలీ గ్రూపింగ్, రేషన్ కార్డ్ వంటి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులకు కూడా త్వరలో రుణమాఫీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం 82 శాతం మేర సన్న రకం వడ్ల పంట వస్తుందని అన్నారు. రైతులకు సన్న రకం వడ్ల బోనస్ వల్ల అధికంగా లబ్ది చేకూరుతుంద ని అన్నారు. జిల్లాలో తేమ శాతం వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి 24 గంటల వ్యవధిలో రైస్ మిల్లులకు తరలించి ఓపిఎంఎస్ వెబ్ సైట్ లలో నమోదు చేస్తున్నామని , ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు.

యూనియన్ బ్యాంకు లో 3 వేల రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ , జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పులుల సంచారం.. భయంతో జనం

అదిలాబాద్, నవంబర్ 23, ఇదిగో పులి అంటూ ఉంటే ప్రజల నోటికాడ కూడు పోతోంది. కొన్ని వారాల నుంచి ఉపాధి లేక చాలా మంది కూలీలు ఇబ్బంది పడుతున్నారు. ముమ్మరంగా పొలం పనులు సాగే టైంలో పులుల సంచారం కడుపు కొడుతోందని వాపోతున్నారు. వెంటనే అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెద్దపులుల సంచారం ప్రజలకు కునుకు లేకుండానే కాదు కడుపు మాడ్చేస్తోంది. రోజుకో ప్రాంతంలో పశువులపై దాడి చేయడంతో ప్రజలు బెదిరిపోతున్నారు. పనులు చేయించడానికి ఎవరూ సాహసించడం లేదు. రిస్క్ ఎందుకులే అని పనులు మానుకుంటున్నారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్, అడెల్లి తండా, కుంటాల మీదుగా మహబూబ్ ఘాట్ దాటి మామడ అటవీ ప్రాంతంలోకి ప్రవేశించింది. అక్కడ ఖుర్కరేగడి అటవి ప్రాంతంలో ఎద్దుపై దాడి చేసింది. అక్కడే విశ్రాంతి తీసుకొని పెంబి తాండలోకి ఎంట్రీ ఇచ్చింది. అక్క వంకతుమ్మ సరిహద్దు ప్రాంతంలో సంచరిస్తూ మరో ఎద్దును హత మార్చింది.ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని నాగపూర్, బీమనాయక్ తండ సరిహద్దు మీదుగా చాందోరి, రాజుగుడా ప్రాంతంలో ప్రజలకు కనిపించింది. అక్కడ ఎద్దుపై దాడి చేసి వెళ్లిపోతున్న పులిని స్థానిక ప్రజలు, రైతులు, కూలీలు చూశారు. వారంతా భయాందోళనకు గురై అటవీ శాఖాధికారులకు సమాచారం అందించారు. తర్వాత నార్నూర్ మండలంలోని చోర్ గావ్ సమీపంలోని పత్తి చేనులో పశువును హతమార్చింది. ట్రాక్ కెమెరాలకి కూడా చిక్కింది. తర్వాత రోజు పూనాగూడా సమీపంలో కనిపించింది. అక్కడి నుంచి మహారాష్ట్రకు చేరుకుంటుందని అధికారులు భావిస్తున్నారు. "జానీ" అనే మగ పులి ఆడ పులి కోసం వెతుకుతోందని అధికారులు చెబుతున్నారు. ఆ రెండు కలిసి పిల్లలు పుట్టి అవి వేట నేర్చుకునే వరకు పులులు ఆ ప్రాంతంలోనే ఉంటాయని అంటున్నారు. పులుల సంచారంతో గ్రామస్తులు బెంబేలెత్తిపోతున్నారు. ఏదో చోట పశువులపై దాడి చేస్తుందన్న సమాచారంతో భయపడి పోతున్నారు. ఎప్పుడు ఎటువైపు నుంచి వచ్చి దాడి చేస్తుందో అర్థం కావడం లేదంటూ వాపోతున్నారు. చాందోరి, రాజుగూడా, చోర్ గావ్ సమీపంలో పులి సంచారంచి పశువులపై దాడి చేయడంతో పత్తి చేలల్లో పని చేస్తున్న వారంతా ఇళ్లకు పరుగులు తీశారు. పంటచెలల్లో ఉన్న పశువులు, మేకలను ఇళ్ళ వద్దకు తీసుకువచ్చారు. అసలే పత్తి సీజన్.. పత్తి ఏరి అమ్ముకుంటే తప్ప పూట గడవదు. ఇలాంటి టైంలో పులి సంచారంతో నిరుపేద రైతులు ఉపాధి కోల్పోతున్నారు. పత్తి ఏరడానికి కూలీలు దొరకడం లేదని, రైతులు కూలీలకు చెల్లించాల్సిన కూలీ కూడా చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరికొందరు రైతులు. పులి భయంతో వణికిపోతూ.. కూలీలేవరూ పత్తి ఏరడానికి రావడం లేదని వాపోతున్నారు. పులిని వేరే ప్రాంతానికి పంపించగలిగితే తమ పత్తి తీసి అమ్ముకోవచ్చని అంటు?నారుపులి పశువులపై దాడి చేసి హతమార్చే సమయంలో ఉన్న ప్రత్యక్ష సాక్షులు మాట్లాడారు. పులి ఎటువైపు నుంచి ఎలా వచ్చింది? ఎలా దాడి చేసింది అప్పుడు ఆ సమయంలో వారంతా ఏం చేశారనే విషయాలను వివరించారు. తాము వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా హఠాత్తుగా ఎటువైపు నుంచి వచ్చిందో పులి పశువులపై దాడి చేసిందని అన్నారు. పశువుల అరుపులతో ఉలిక్కిపడి చూసేసరికి పులి ఉందని తెలిపారు. భయపడి తాము కేకలు వేశామన్నారు. పులి అక్కడి నుంచి వెళ్లిపోయినా పనులు ఆపేసి ఇళ్లకు వెళ్లిపోయామన్నారు. అటవీశాఖ అధికారులు కూడా పులి సంచరించే ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పులికి ఎలాంటి హాని చేయొద్దని చెబుతున్నారు. కొన్ని రోజుల పాటు వ్యవసాయ పనులు వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు. రైతులు, కూలీలు పత్తి ఏరడానికి వెళ్లొద్దని, చీకటి పడక ముందే ఇంటికి చేరుకోవాలని హితవు పలుకుతున్నారు. పులుల మధ్య ఇరుక్కుపోయిన జనాలు ఉపాధిని కోల్పోతున్నామని వాపోతున్నారు.

# పోలీసులకు చుక్కలు చూపిస్తున్న బ్యాంకు దోపిడీ

వరంగల్, నవంబర్ 23,వరంగల్ బ్యాంకు దోపిడీ కేసు పోలీసులకు చుక్కలు చూపిస్తోంది. లాకర్ సమీపంలో పోలీసులు రక్తపు మరకలు గుర్తించినట్లు తెలిసింది. దీంతో ఈ రెండు ఆధారాలతోనే విచారణ జరపడం పోలీసులకు సవాల్ గా మారింది. ఇప్పటికే ఈ తరహా చోరీలు జరిగిన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని వివిధ స్టేషన్ల పోలీస్ ఆఫీసర్లతో సంప్రదింపులు జరుపుతున్నారు. అయినా ఎలాంటి బలమైన ఆధారాలు లభ్యం కానట్లు తెలిసింది. దీంతో ఈ కేసును ఛేదించడానికి పోలీసులు తలలు పట్టుకోవాలసి వస్తోంది.వరంగల్ జిల్లా రాయపర్తిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో ఈ నెల 18న అర్ధ రాత్రి భారీ చోరీ జరిగిన విషయం తెలిసిందే. జులాయి సినిమా తరహాలో జరిగిన ఈ చోరీని పక్కా ప్రొఫెషనల్స్ చేసినట్లు తెలుస్తుండగా.. బ్యాంకులో 635 మంది ఖాతాదారుల్లో 497 మందికి సంబంధించిన దాదాపు 19.05 కిలోల బంగారాన్ని దోచుకెళ్లడం తీవ్ర కలకలం రేపింది. ఆ బంగారం విలువ దాదాపు 13.9 కోట్లు ఉంటుందని అంచనా వేస్తుండగా.. ఘటన వెలుగులోకి వచ్చిన తరువాత పోలీసులు రంగ ప్రవేశం చేసి వివరాలు సేకరించారు. ఘటనా స్థలంలో ఎలాంటి ఆధారాలు పోలీసులకు చిక్కకుండా దొంగలు జాగ్రత్త పడ్డారు. కానీ గ్యాస్ కట్టర్ ను వెలిగించేందుకు ఉపయోగించిన అగ్గిపెట్టెను మాత్రం అక్కడే వదిలేశారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు ఆ అగ్గిపెట్టెను స్వాధీనం చేసుకోగా.. దానిపై ఉన్న అక్షరాలను బట్టి అది తమిళనాడు రాష్ట్రంలో కొనుగోలు చేసిన అగ్గిపెట్టేగా ఖాకీలు గుర్తించారు. దీంతో ప్రొఫెషనల్ గా చోరీకి పాల్పడిన ముఠా తమిళనాడుకు చెందినదేనా లేదా ఆ మార్గం గుండా వస్తూ తమిళనాడులో కొనుగోలు చేసి ఉంటారా అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు. కానీ అగ్గిపెట్టె ఆధారంగా కేసును ఛేదించడం పోలీసులకు కఠిన సాధ్యంగా మారింది.గ్యాస్ కట్టర్ తో లాకర్ ను ఓపెన్ చేస్తున్న క్రమంలో ముఠాలో ఒకరికి గాయమైనట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఘటనా స్థలంలో రక్తపు మరకలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తుండగా.. లాకర్ తెరుస్తున్న క్రమంలోనే గాయపడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు ఆ రోజు రాత్రి చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఆసుపత్రులు, మెడికల్ షాపుల్లో ఆరా తీస్తున్నారు. ఏ ఆసుపత్రిలోనైనా వైద్యం చేయించుకుని ఉంటాడా.. లేదా మెడికల్ షాప్ లో మందులేమైనా కొనుగోలు చేసి ఉంటాడా అనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు.బ్యాంక్ చోరీ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టిస్తుండగా.. పోలీసులు నిందితులను గుర్తించే పనిలో పడ్డారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దీంతో ఆ నాలుగు టీమ్ల సభ్యులు దొంగల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇప్పటికే కర్నాటకలోని దేవనగరి ప్రాంతంలో కూడా ఇదే తరహా చోరీ జరగగా.. అక్కడి పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడి వివరాలు సేకరించారు. అయినా కూడా పోలీసులకు నిందితులకు సంబంధించిన బలమైన ఆధారాలు ఏమీ దొరకలేదని తెలిసింది. దీంతో పోలీస్ ఉన్నతాధికారులు వరంగల్ కమిషనరేట్ అధికారులపై ఒత్తిడి పెంచినట్లు సమాచారం. మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆఫీసర్లను ఎప్పటికప్పుడు ఆరా తీస్తుండగా.. బ్యాంక్ రాబరీ మూలాల దొంక ఎక్కడ దొరుకుతుందో అనే చర్చ జరుగుతోంది. కాగా రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ కు సంబంధించిన ప్రొఫెషనల్ దొంగలు కూడా ఇదే తరహా చోరీలకు పాల్పడతుంటారని, అలాంటి గ్యాంగుల గురించి కూడా వివరాలు సేకరిస్తున్నట్లు పోలీస్ అధికారులు చెబుతున్నారు. కాగా ఇప్పటికే పోలీసులకు చుక్కలు చూపిస్తున్న ఈ కేసు గుట్టు ఎప్పుడు వీడుతుందో చూడాలి.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక షురూ

నిజామాబాద్, నవంబర్ 24, తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. త్వరలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టనుంది. సంక్రాంతి పండగ నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలని ప్రాధమికంగా నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా తొలుత ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఎంపిక ప్రక్రియ పూర్తయితే సగం పనులు పూర్తయ్యేనట్లేనని భావిస్తున్నారు. పూర్తి చేసిన లబ్దిదారుల జాబితాను బహిరంగంగా ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. ఈ నెలాఖరు నుంచి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించగలిగితే సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణం చేపట్టవచ్చని భావిస్తుంది. వచ్చే నెల మొదటి వారం నుంచి... ప్రస్తుతం తెలంగాణలో కులగణన సర్వే జరుగుతుంది. ఈ సర్వే ఈ నెలాఖరుకు పూర్తయ్యే అవకాశముంది. ఈ సర్వే పూర్తయి వివరాలను కంప్యూటరీకరించిన తర్వాత పూర్తి వివరాలు ప్రభుత్వం వద్దకు అందుతాయి. ఈ నేపథ్యంలో వచ్చే నెల మొదటి వారం నుంచి లబ్ది దారుల ఎంపిక ప్రక్రియ మొదలు పెట్టినా సంక్రాంతి నాటికి పూర్తవుతుందని పాలకపక్షం అంచనా వేస్తుంది. నిజానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఇప్పటికే జాప్యం జరిగింది. ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకూ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల తొలి జాబితాను ప్రకటించాలని భావించింది. కానీ కులగణన జరుగుతుండటంతో అనివార్యంగా వాయిదా పడింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మంజూరుపై నిబంధనలు కూడా ఇంకా రూపొందించాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అమలు పర్చాలన్న ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా చేపట్టాలని భావిస్తుంది.తెలుపు రంగు రేషన్ కార్డులున్న వారితో పాటు ఇళ్లు లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం ప్రాధమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. గ్రామ స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను కూడా ప్రభుత్వం పూర్తి చేసింది. వాస్తవంగా ఇళ్లులేని నిరుపేద లబ్దిదారులను గుర్తించి వారికి శాశ్వత గృహాలను నిర్మించి ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులకు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం నిధులను జత చేసి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నది ప్రధాన ఉద్దేశ్యం. ఇంటి నిర్మాణానికి నాలుగు దశలో ప్రభుత్వం లబ్దిదారులకు ఐదు లక్షల రూపాయల వరకూ చెల్లిస్తామని చెప్పింది.

అయితే తొలి దశలో మాత్రం ఇంటి స్థలం ఉన్న వారికి మాత్రమే పక్కా ఇళు ్ల మంజూరు చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది. దీంతో తొలి విడత వారికే ఇళ్లు మంజూరు కానున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్థలం లేని లబ్దిదారులను కూడా ఈ పథకానికి ఎంపిక చేసే విధంగా నిబంధనలను రూపొందించనున్నారు. మొత్తం మీద సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు.

# ఉద్యోగాలకే ఫస్ట్ ఇయర్...

హైదరాబాద్, నవంబర్ 23,ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందా అంటే అవుననే అంటుంది తెలంగాణ ప్రభుత్వం. తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించామంటుంది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసింది తెలంగాణ సర్కార్. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీలేక విసిగివేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్‌లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వలో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్‌లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులందరికీ నియామక పత్రాలను అందించింది తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్‌ను సైతం ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7,857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే? కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10,006 మంది ఉద్యోగాల్లో చేరారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది.లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. షెడ్యూలు ప్రకారమే నవంబర్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్‌ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు.

పెండింగ్ లో పెట్టిన గ్రూప్ 4 తుది ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 8,143 మంది ఎంపికైన అభ్యర్థులకు ప్రజా ప్రభుత్వం తొలి విజయోత్సవాల సందర్భంగా నియామక పత్రాలు అందించనుంది. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు ఉన్న అడ్డంకులన్నింటీనీ ప్రభుత్వం అధిగమించింది. ఎంపికైన 16,067 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించింది. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు అధ్వర్యంలో 7094 మంది స్టాఫ్ నర్స్‌ల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. వీరిలో 6,956 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది. ఇటీవలే 1,284 ల్యాబ్ టెక్నిషియన్, 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టులు, 633 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టుల భర్తీ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. మొత్తం 5,378 పోస్టుల నియామకాలు వివిధ దశల్లో పూర్తి కావల్సి ఉంది.

# కాంగ్రెస్ తో టచ్ లోకి ఎమ్మెల్యేలు..?

హైదరాబాద్, నవంబర్ 23, కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలు ఇంకా ఉన్నాయా.. మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరేందుకు సుముఖంగా ఉన్నారా.. తాజాగా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ చేసిన కామెంట్స్ ఇందుకు ఊతమిస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోకి త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంచలన కామెంట్స్ చేశారు. ఆ చేరికలు కూడా అతి త్వరలోనే ఉంటాయని మహేష్ గౌడ్ ప్రకటించడం విశేషం. హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీని అరెస్ట్ చేస్తే, ప్రధాని మోడీ రాజీనామా చేయక తప్పదని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి వారిని పెంచి పోషిస్తుందని మహేష్ గౌడ్ విమర్శించారు. అలాగే రాహుల్ గాంధీ గతంలోనే చెప్పారని, అదానీకి లాభం చేకూర్చే స్థితిలో కేంద్రం ఉందని చెప్పారన్నారుఈ విషయంలో నిష్పక్షపాతంగా విచారణ చేస్తే ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాల్సి వస్తుందని, అదానీ గ్రూప్ విచ్చలవిడిగా సంపద పెంచుకునేందుకు ప్రధాని అండదండలు ఉన్నాయన్నారు. అదానీని తక్షణమే అరెస్టు చేయాలని, పార్లమెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ వేసి విచారణ జరపాలన్నారు.ఇక తెలంగాణ రాజకీయ అంశాలపై మహేష్ గౌడ్ సంచలన కామెంట్స్ చేశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని, అది కూడా కేటీఆర్ తో తిరుగుతున్న ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేల చేరికల అంశం వివాదాస్పదం అవుతుండగా, స్పీకర్ తన అధికారాన్ని ఉపయోగించి నిర్ణయం తీసుకుంటారన్నారు.తమ పార్టీ అధికారంలో ఉండి తెలంగాణ వ్యాప్తంగా చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులను చూసి ఎమ్మెల్యేలు తమవైపు వస్తున్నారని, త్వరలోనే ఎంతమంది టచ్ లో ఉన్నారన్నది మీడియాకే తెలుస్తుందని మహేష్ గౌడ్ అన్నారు. ఈ కామెంట్స్ ని బట్టి చూస్తే త్వరలో మరో మారు కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయని భావించవచ్చు. మరి మహేష్ గౌడ్ చేసిన కామెంట్స్ పై బీఆర్ఎస్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com